ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నిజామాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-12-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 313 పేజీలు : 10+4 వెల : 6.50



ఆరోసారి కూడా ఇడి ముందుకు రాని జార్ఖండ్ సిఎం సోరెన్ 3లో

పాక్ సైనిక స్థావరంపై ఆత్మాహుతి దాడి.. 23 మంది మృతి 5లో


# భారీగా ఐపిఎస్‌ల బదలీలు



## హైదరాబాద్ సిపిగా కొత్తకోట, సైబారాబాద్‌కు అవినాష్, రాచకొండకు సుధీర్‌బాబు

### సిఎం కార్యదర్శిగా షా నవాజ్ ఖాసీం, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా చక్రవర్తి




**హైదరాబాద్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కారు తొలిసారిగా పలువురు ఐపిఎస్‌లను బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లకు కొత్తబాస్‌లను సర్కారు నియమించింది. ఇదే సమయంలో సిఎం కార్యదర్శిగా మరో ఐపిఎస్‌ను, చీఫ్ సెక్యూరిటీ అధికారిగా ఎస్‌పి స్థాయి అధికారిని నియమించింది. హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా 1994 బ్యాచ్ ఐపిఎస్ అధికారి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి నియమితుల య్యారు. ఆయన ప్రస్తుతం ఆర్గనైజేషన్స్ విభాగం అదనను డిజిగా వున్నారు. సైబరాబాద్ పోలీసు కమిషనర్‌గా 2005 బ్యాచ్‌కు చెందిన అవినాష్ మొహంతి నియమితు లయ్యారు. ఆయన ప్రస్తుతం సైబరాబాద్ కమిషనరేట్‌లోనే అదనపు పోలీసు కమిషనర్‌గా వున్నారు. రాచకొండ పోలీసు కమిషనర్‌గా 2001 బ్యాచ్ అధికారి గొట్టె సుధీర్ బాబు నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం హైదరాబాద్ ట్రాఫిక్ చీఫ్‌గా పనిచేస్తున్నారు. కాగా హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా వున్న 1993 బ్యాచ్ అధికారి సందీప్ శాండిల్యాను తెలంగాణయాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) డైరక్టర్‌గా సర్కారు నియమించింది. వచ్చే ఏడాది మే నెలలో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. కాగా సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీపెన్ రవీంద్ర, రాచకొండ పోలీసు కమిషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్‌ను డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. సిఎం రేవంత్ రెడ్డి కార్యదర్శిగా మల్టీజోన్ ఐజిగా వున్న 2003 బ్యాచ్ అధికారి షానవాజ్ ఖాసీంను నియమించారు. సిఎం రేవంత్ రెడ్డి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా ≫2


మాజీ డిజిపి అంజనీ కుమార్‌పై సస్పెన్షన్ ఎత్తివేత 3లో


# టిఎస్‌పిఎస్సీ ప్రక్షాళన!



## ఇతర రాష్ట్రాల్లోని పిఎస్సీల పనితీరుపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వండి

### చైర్మన్, సభ్యుల రాజీనామాలను పెండింగ్‌లో ఉంచిన గవర్నర్

### లీకేజిలకు బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్న

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ)పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు, ఉద్యోగ ప్రవేశ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహిస్తున్న యూపీఎస్‌సీతోపాటు ఇతర రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పనితీరును అధ్యయనం చేసి సవివరమైన నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. టీఎస్‌పీఎస్‌సీ ద్వారా నియామకాలు, నోటిఫికేషన్లకు సంబంధించిన వివరాలను సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం కార్యదర్శి శేషాద్రి, డీజీపీ రవి గుప్తా, అడిషనల్ డీజీ సీవీ ఆనంద్, టీఎస్‌పీఎస్‌సీ కార్యదర్శి అనితా రామచంద్రన్, ఆర్థిక శాఖ కార్యదర్శి టీకే శ్రీదేవి, సిట్ స్పెషల్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ న్యూఢిల్లీలోని యూపీఎస్‌సీతోపాటు పలు రాష్ట్రాలకు ఉన్నతాధికారుల బృందాన్ని పంపి అక్కడి నియామకాల ప్రక్రియపై అధ్యయనం చేసి నివేదిక రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. టీఎస్‌పీఎస్‌సీ ద్వారా ఉద్యోగ నియామకాలు అత్యంత పారదర్శకతతో చేపట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్, సభ్యుల నియామకాలకు సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా ఉండే విధంగా మార్గదర్శకాలను సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. టీఎస్‌పీఎస్‌సీకి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని, ≫2



## రాజస్థాన్ కొత్త సిఎంగా భజన్‌లాల్‌శర్మ

### డిప్యూటీలుగా దియా కుమారి, ప్రేమ్‌చంద్ బైర్వా

**జైపూర్,డిసెంబరు 12:** హిందీ బెల్ట్‌లో భారతీయ జనతాపార్టీ కొత్తముఖాలను దించుతోంది. ఉన్నతస్థాయి పదవుల్లో బిజెపిలోని కొత్తముఖాలను దించడంద్వారా ప్రయోగాలు చేస్తోందనే చెప్పాలి. రాజస్థాన్‌లో కూడా అదే జరిగింది. కొత్తముఖ్యమంత్రిగా మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన భజన్‌లాల్ శర్మను ఎంపికచేసింది. సంగ్నేర్‌ణుంచి ఎన్నికయిన భజన్‌లాల్‌శర్మకు భరత్‌పూర్ నియోజకవర్గ టికెట్ ఇవ్వడానికి తొలుత నిరాకరించింది. ఉన్నతస్థాయి వర్గాలనేతలకు ఈ నియోజకవర్గంలో ఎన్నికవడం కష్టంగా భావించిన బిజెపి హైకమాండ్ ఈసారి సంగ్నేర్‌నుంచి నిలిపింది. ఛత్తీస్‌ఘర్ కొత్త ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయ్‌కూడా రాష్ట్ర బిజెపిచీఫ్‌గాను, కేంద్ర సహాయ మంత్రిగాను, బిజెపి జాతీయ కమిటీ సభ్యుడిగాను ఎన్నికయ్యారు. ఆయన్ను సీఎంగా ఎంపికచేసారు. అలాగే ≫2

# అప్పుల ఊబిలో పౌరసరఫరాలు

### రూ.56వేల కోట్ల రుణభారం

### రేషన్ బియ్యం పక్కదారి

### రూ.500 గ్యాస్ సిలిండర్ 100 రోజుల్లో అమలు

### సమీక్షలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి


మంగళవారం హైదరాబాద్‌లో పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్ష చేస్తున్న మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పౌరసరఫరాల శాఖ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, ఈ శాఖ రూ.56వేల కోట్ల అప్పుల్లో కొనసాగుతుందని ఆశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం పౌరసరఫరాలశాఖ కార్యాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వం ఇస్తున్న బియ్యం సరఫరా విషయంలో మనం మరింత పారదర్శకంగా ఉండాలన్నారు. 1.8 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రజలకు ఉచితంగా ఇస్తున్నామన్నారు. కానీ ప్రజలువాటిని ఉపయోగించుకుంటున్నారా? అన్నది మనం గమనించాలన్నారు. కిలో రూ.39రూపాయలు పెట్టి మనం సేకరిస్తున్న బియ్యం ప్రజలకు ఉచితంగా ఇస్తున్నామన్నారు. కానీ అవి పేదలు తినకపోతే ఇంత పెద్ద గొప్ప ఉచిత బియ్యం పతకం నిరుపయోగం అవుతుందన్నారు. మొక్కుబడిగా కాకుండా లోపాలు ఎక్కడ ఉన్నాయో వెతకాలన్నారు. బియ్యం పేదలకు ఎలా ఉపయోగకరమైన పథకంగా ఉంటుందో మనం అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలో బియ్యం లబ్దిదారుల నుంచి రాండంగా చెక్ చేయాలన్నారు. ర్పజల నుంచి సమాచారం సేకరిచంగలన్నారు. ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉండాలన్నారు. పేదలకు ఇస్తున్న బియ్యం వారు తినే విధంగా ఉండాలే తప్ప వేరేవిధంగా దుర్వినియోగం కావోద్దన్నారు. రైస్ మిల్లర్ల నుంచి బియ్యం సేకరణలో జాప్యం ఎందుకు జరుగుతుందో అన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. సివిల్ సప్లై రాష్ట్రంలో ముఖ్యశాఖ అని, రైతుల నుంచి ప్రొక్యూర్‌మెంట్ చేసే శాఖ అన్నారు. గ్యాస్ సిలిండర్ రూ.500లకు, ప్యాడి ప్రొక్యూర్‌మెంట్ రూ.500 పెంచేది వంద రోజుల్లో అమలు చేస్తామన్నారు. క్వాలిటీ రేషన్ సరఫరా, ఐదు కిలోల బియ్యం కేంద్రం ఇస్తుందని, రాష్ట్రం ఇచ్చే కిలో బియ్యం నాణ్యత పెరగాలన్నారు. ఇప్పటి వరకు ఒక కిలోనే ప్రతి మినిషికి బిఆర్ఎస్ ఉచితంగా ఇచ్చిందన్నారు. లబ్దిదారుల నుంచి పిడిఎస్ బియ్యం దారి ≫2


మంగళవారం హైదరాబాద్‌లో ప్రజలనుంచి వినతులు తీసుకుంటుంటున్న మంత్రి కొండా సురేఖ

# ప్రజావాణికి పోటెత్తిన జనం

### 'డబుల్ బెడ్', భూ సమస్యలే అధికం

### ఇక వారంలో రెండు రోజులు.. మంగళవారం, శుక్రవారం

### 5000కు పైగా ఫిర్యాదులు స్వీకరణ

**హైదరాబాద్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమానికి జనం పొటెత్తుతున్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి ఐదు వేలకుపైగా ఫిర్యాదులు వచ్చాయి. మంగళవారం ప్రజాభవన్‌లో జరిగిన ప్రజావాణికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రజలు పలు సమస్యలను అధికారులకు విన్నవించుకున్నారు. ప్రధానంగా డబుల్‌బెడ్ రూం ఇండ్లు, భూములకు సంబంధించిన సమస్యలపైనే అధికంగా ఫిర్యాదులు వచ్చాయి. మంగళవారం నిర్వహించిన ప్రజావాణిలో మంత్రి కొండా సురేఖ ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యను తెలుసుకుని, వారి అర్జీలను తీసుకున్నారు. ప్రతి అర్జీకి ఒక నెంబర్ కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రజావాణి నిర్వహణకు జలమండలి ఎండి దానకిషోర్, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ సమన్వయం చేశారు. సీనియర్ అధికారులు ముషారఫ్ అలీ, ఆయూష్ డైరక్టర్ హరిచందన, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖైతరాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్‌లు పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమం వారానికి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం రోజులలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు, అదేవిధంగా జిల్లాల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు జరుగుతుందని తెలిపారు.



## 3 క్రిమినల్ చట్టాల బిల్లులు వెనక్కి

### సభలోకి మళ్లీ కొత్త బిల్లులు: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** వివాదాస్పదంగా మారుతున్న మూడుక్రిమినల్ చట్టాల సవరణ బిల్లులను ప్రవేశపెట్టకుండా ఉపసంహారించినట్లు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెల్లడించారు. ఇందుకు బదులుగా మరో కొత్త ముసాయిగా బిల్లులను పార్లమెంటరీ స్థాయీసంఘం సిఫారసులతోకలిపి లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ప్రభుత్వంనుంచి, స్థాయీ సంఘంనుంచి అనేక సిఫారసులు వచ్చినందున పాతబిల్లులను ఉపసంహరించి కొత్తముసాయిదా బిల్లులను మార్పులు చేర్పులుచేసి లోక్‌సభలోప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. 14వ తేదీ ఈబిల్లులపై చర్చ జరుగుతుందని, 15వ తేదీ ఓటింగ్ జరుగుతుందనిఅన్నారు. విపక్ష సభ్యులు కూడా ఈ మూడు బిల్లులను అధ్యయనంచేయాలని అమిత్‌షా కోరారు. ≫2


మంగళవారం ఆసుపత్రిలో విడియో సందేశంలో మాట్లాడుతున్న కెసిఆర్

# ఆస్పత్రికి రావొద్దు

### కోలుకున్నాక అందరినీ కలుస్తా

### పార్టీ శ్రేణులకు, అభిమానులకు కెసిఆర్ సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్12:** ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావును పలువురు రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు పరామర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో కెసిఆర్ ఆరోగ్యం గురించి ఆయన అభిమానులు ఆందోళన చెందుతున్నారు. వారు సైతం యశోదఆసుపత్రికి వెల్లువలా తరలి వస్తున్నారు. తమ నేతను చూసేందుకు గంటల తరబడి అక్కడే నిరీక్షిస్తున్నారు. ఈ క్రమంలో తనను పరామర్శించేందుకు ఎవరూ యశోద ఆసుపత్రికి రావొద్దని ఆయన స్వయంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు ఆయన మంగళవారం వీడియో సందేశం విడుదల చేశారు. 10 రోజుల వరకు నన్ను కలిసేందుకు ఎవరూ రావొద్దు, ఆసుపత్రిలో వందలాది మంది రోగులకు ఇబ్బంది కలగకూడదు. ఇన్‌ఫెక్షన్ సోకే ప్రమాదం ఉన్నందున ఎవరూ రావొద్దని వైద్యులు చెప్పారు. నేను ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాను. త్వరలో సాధారణ స్థితికి చేరుకుని ఈ మధ్యకు వస్తా. కోలుకున్న తర్వాత తప్పకుండా ప్రతి ఒక్కరినీ కలుస్తా. నా పట్ల అభిమానం చూపుతున్న కోట్లాది ప్రజలకు కృతజ్ఞతలు. దయచేసి సహకరించండి' అని పార్టీ శ్రేణులు,అభిమానులకు కెసిఆర్ విజ్ఞప్తి చేశారు.

# యాదాద్రి థర్మల్‌పై మళ్లీ ప్రజాభిప్రాయం

### 'జెన్కో'కు కేంద్రం ఆదేశం

### గతంలో ఒకసారి జరిపిన సర్వే

### మళ్లీ బిగిసిన చిక్కుముడి

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ (టిఎస్ జెన్కో) ప్రతిష్టాత్మక యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి పర్యావరణ అనుమతిపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. అనుమతి జారీ చేయాలంటే యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణం వల్ల ఆ ప్రాంతంలో పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నయనేది తెలుసుకునేందుకు మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ చేయాల్సిందేనని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి పర్యావరణ అనుమతుల విషయంలో మరోసారి చిక్కుముడి పడినట్లయింది. కాగా తెలంగాణ జెన్‌కో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు 29,500 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మాణం చేపట్టింది. అయితే ఈ కేంద్రం నిర్మాణం అనుకున్న గడువు కన్నా రెండేళ్లు దాటడంతో అంచనా వ్యయం 34,500 కోట్ల రూపాయలకు పెరిగింది. వాస్తవానికి యాదాద్రి పవర్ పవర్ ప్లాంట్‌కు గతంలోనే కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు జారీ చేసింది. దాని ప్రకారం విద్యుత్ కేంద్రం నిర్మాణం కూడా చాలా మేర పూర్తయింది. అయితే ఈ కేంద్రం నుండి వెలువడే కాలుష్యం వల్ల అమ్రాబాద్ అభయారణ్యంలో వన్యప్రాణులపై తీవ్ర ప్రభావం పడుతుందని, కేంద్రం జారీ చేసిన అనుమతులను రద్దు చేయాలని ముంబాయికి చెందిన ఓ స్వచ్ఛంద సంస్థగా ఏడా జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్‌లో పిటీషన్ దాఖలు చేసింది. నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం బొగ్గును మండించి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే థర్మర్ కేంద్రం అభయారణ్యానికి కనీసం 10 కిలోమీటర్ల మేర దూరం ఉండాలనే నిబంధనలు ఉన్నాయి.అయితే అంతకన్నా తక్కువ దూరంలోనే నిర్మిస్తున్నట్లు పిటీషన్‌లో ఆరోపించింది. దీనిపై విచారణ జరిపిన ట్రైబ్యునల్ గతంలో జారీ చేసిన అనుమతులను రద్దు చేసి మరోసారి అధ్యయనం చేసి 9 నెలల్లోగా కొత్తగా జారీ చేయాలని గతఏడాది సెప్టెంబరులో ≫2



## స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ నేడు నామినేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్ 12:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం వినోద్‌కుమార్ ఎంపిక కానున్నారు. గడ్డం ప్రసాద్ కుమార్‌ను స్పీకర్‌గా నియమిస్తూ కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయన బుధవారం మధ్యాహ్నం అసెంబ్లీలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. గురువారం అసెంబ్లీలో ఆయన బాధ్యతల స్వీకరణ చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయనను అభినందిస్తూ సిఎం రేవంత్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రసంగాలు చేస్తారు. ప్రసాద్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించాల్సింది‌గా కోరూతు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటి,పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు కలిశారు. అందుకు ≫2




18న రాష్ట్రపతి ముర్ము హైదరాబాద్ రాక 3లో ఏర్పాట్లు సమీక్షించిన మేడ్చల్ కలెక్టర్



మంగళవారం ఆసుపత్రిలో కెసిఆర్‌ను పరామర్శిస్తున్న మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు

# భారీగా ఐపిఎస్‌ల బదలీలు

>> టి.నా బ్‌లో ఎస్‌పిగా వున్న గ్రూప్ వన్ అధికారి గుమ్మి చక్రవర్తి నియమితులయ్యారు. కాగా బదిలీ అయిన వారి స్థానాల్లో సిటీ ట్రాఫిక్, సైబరాబాద్ అదనపు పోలీసు కమిషన ర్, మల్టీ జోన్ ఐజి, టి.నాబ్ ఎస్‌పిగా ఇంకా ఎవరినీ నియమించలేదు. కొత్త పోస్టుల్లో నియమితులైన హైదరాబాద్ సిపి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి నిజాయితీ గల అధికా రిగా పేరొందారు. చాలాకాలం పాటు లూప్‌లైన్‌లో వున్న ఆయన రెండు దశాబ్దాల క్రితం హైదరాబాద్‌లో ట్రాఫిక్ డిసిపిగా కొంతకాలం పనిచేశారు. ఆయన హయాంలో నే అప్పట్లో గజిబిజిగా వున్న ఆటోవాలాల సమస్యను ఓ కొలిక్కి వచ్చింది. అప్పట్లో ఆటోలలో జరిగే నేరాలను ఆయన తనదైన శైలిలో నివారించడంతో పాటు హైదరా బాద్‌లో వివిఐపిల వల్ల తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలకు రూట్ మ్యాప్ ఖరారు చేశారు. అయితే దీనిని సర్కారు ఇంతవరకు అమలు చేయలేదు. సైబరాబాద్ కమిషనర్ గా నియమితులైన అవినాష్ మొహంతి ఉమ్మడి ఎపి డిజిపిగా పనిచేసిన ఎకె మొహంతి తనయుడు. మొదట ఛత్తీస్‌ఘడ్‌లో ఆరేళ్ల పాటు పనిచేసిన అవినాష్ మొహంతి ఆ తరువాత సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఎపి క్యాడర్ అందుకుని, ప్రస్తుతం తెలంగా ణ కేడర్‌లో వున్నారు. ఉమ్మడి మెదక్ ఎస్‌పిగానూ, హైదరాబాద్ సిసిఎస్ డిసి సి, జాయింట్ సిపిగా, వికారాబాద్ జిల్లా ఎస్‌పిగా కొంతకాలం పనిచేశారు. రాచకొండ కమిషనర్‌గా నియమితులైన గొట్టె సుధీర్ బాబు ఇంతకు ముందు రాచకొండలో నే జాయింట్ కమిషనర్‌గా, అదనపు పోలీసు కమిషనర్‌గా సేవలించారు. 1991 గ్రూప్ వన్ అధికారి అయిన సుధీర్ బాబు అంచలంచలుగా పదోన్నతులు అందుకున్నారు. ట్రై కమిషన రేట్లలో కీలకమైన రాచకొండకు గ్రూప్ వన్ స్థాయి నుంచి ఐజి వరకు ఎదిగిన అధికారిని బాస్‌గా నియమించడం ఇదే తొలిసారి. మరో రెండు రోజుల్లో మరి కొందరు ఐపిఎస్ అధికారుల బదిలీ జరిగే వీలుంది. మరోవైపు ఎన్నికల సమయంలో రెండు నెలల క్రితం ఎన్నికల సంఘం చేత బదిలీ అయిన అప్పటి హైదరాబాద్ పోలీసు కమిషనర్ సి.వి ఆనంద్‌కు ఇంకా ఎక్కడా పోస్టింగ్ లభించలేదు. 1991 బ్యాచ్ అధికారి అయిన ఆనంద్ డిజి హోదాలో వున్నారు. ఆయనను తిరిగి హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా నియమిస్తారనే వార్తలు వచ్చాయి. అయితే కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి నియామకంతో ఈ వార్తలకు ఫుల్‌స్టాప్ పడింది. ఆనంద్‌తో పాటు ఎన్నికల కమి షన్ సస్పెండ్ చేసిన అప్పటి డిజిపి అంజనీ కుమార్ సస్పెన్షన్ కూడా తొలగిపోవడంతో ఆయనకు కూడా సర్కారు పోస్టింగ్ ఇవ్వాల్సి వుంది. డిజి హోదాలో వున్న ఇద్ద రు అధికారులను ఎక్కడ నియమిస్తుందనేది చూడాల్సి వుంది. రాష్ట్రంలో డిజి హోదాలో వున్న ఇద్దరు అధికారులు పోస్టింగ్ కోసం ఎదురు చూస్తుండడం ఇదే తొలిసారి.

# స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ నేడు నామినేషన్

>> కెటిఆర్ సమ్మతి తెలిపారు. కాగా, శుక్రవారంనాడు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ప్రసంగం చేయనున్నారు. శనివారంనాడు శాసనమండలితో శాసనసభ సమావేశం కానుంది. ఈ రెండు సభలలోనూ గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానాలపై చర్చ జరగనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానాలు ఇవ్వనున్నారు. అసెంబ్లీలో ప్రసాద్ కుమార్ స్పీకర్ పదవికి నామినేషన్ దాఖలు సందర్భంగా సిఎం రేవంత్,మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరు కానున్నారు. తెలంగాణ అసెంబ్లీ మూడో స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ బాధ్యతలు నిర్వహించనున్నారు. వికారాబాద్ నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గడ్డం విజయం సాధించారు. 2008లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన...2012లో మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో టెక్స్‌టైల్స్ మంత్రిగా పని చేశారు.

# తెలంగాణపై పుస్తకం

## ఆవిష్కరించిన మంత్రి భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్12:** తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అన్ని అంశాల సమాహారంతో రాష్ట్ర ప్రణాళిక శాఖ ఓ పుస్తకాన్ని తీసుకొచ్చింది. తెలంగాణ స్టేట్ ఎట్ ఏ గ్లాన్స్-2023 పుస్తకాన్ని మంగళవారం డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సంస్థ ఈ పుస్తకాన్ని తీసుకొచ్చింది. రాష్ట్ర జనాభా, భౌగోళిక,ఆర్థిక పరమైన అంశాలు, వ్యవసాయం -అనుబంధ రంగాలు,నీటిపారుదల, అడవులు,పరిశ్రమలు, విద్యుత్, రవాణా,వైద్య ఆరోగ్యం,విద్య, సంక్షేమం, పౌర సరఫరాలు, ప్రజాప్రతినిధులు తదితర అన్ని అంశాలను పుస్తకంలో పొందుపర్చారు.

# ఎంఐఎం ఎమ్మెల్యేలతో సిఎం రేవంత్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్12:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంఐఎం ఎమ్మెల్యేలతో సమావేశం అయ్యారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన భేటీలో పాతబస్తీ అభివృద్ధితో పాటు అక్కడ చేపట్టే సంక్షేమ కార్యక్రమాలపై చర్చించినట్లు సమాచారం. అలాగే మూసీ అభివృద్ధి పనులపై కూడా సిఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. కాగా, సిఎంగా బాధ్యతలను చేపట్టిన తర్వాత ఆయన తొలిసారి గ్రేటర్ ఎమ్మెల్యేలతో సమావేశం అవ్వడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:12/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 354624
2nd Prize Rs.7000/- 12286
3rd Prize Rs.3500/-
17481 20066 28167 28893 34975
39590 45356 47334 55143 83615
4th Prize Rs.200/-
0600 0646 2725 3330 7176 7766 7769
8163 8657 9051
5th Prize Rs.100/-
0242 0408 1226 1317 4659 4706 5379
6137 7902 9840
6th Prize Rs.50/-
0003 1372 2915 4545 5876 7490 8530
0004 1444 2977 4640 6044 7663 8761
0005 1565 3231 4652 6143 7684 8823
0046 1569 3276 4654 6228 7930 8851
0279 1618 3484 4711 6269 8011 9002
0286 1672 3555 4783 6459 8062 9130
0492 1701 3753 4904 6772 8064 9133
0667 1964 4025 4937 6892 8156 9597
0811 2002 4073 5316 6902 8224 9891
0843 2073 4076 5317 7054 8335 9935
0874 2356 4251 5417 7104 8339
0937 2452 4275 5479 7120 8417
0956 2612 4327 5674 7142 8422
1116 2786 4411 5770 7275 8462
1155 2839 4445 5793 7365 8515

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 189769
2nd Prize Rs.7000/- 32798
3rd Prize Rs.3500/-
01983 12932 19341 33094 43758
50214 65158 83884 90180 97424
4th Prize Rs.200/-
1916 2163 2709 3459 4309 4688 4870
8318 8522 9632
5th Prize Rs.100/-
0265 1634 2827 3525 3596 4748 5567
7797 9529 9563
6th Prize Rs.50/-
0373 1959 3099 4756 6557 7713 9230
0443 1998 3168 4801 6645 7824 9279
0454 2125 3171 4814 6660 7954 9390
0558 2126 3252 4936 6717 8009 9449
0890 2177 3425 5219 6827 8018 9474
1011 2191 3458 5301 6928 8219 9475
1043 2222 3863 5579 7023 8222 9519
1394 2278 4026 5623 7094 8258 9646
1414 2433 4059 5754 7250 8287 9651
1505 2509 4087 5873 7321 8341 9874
1533 2697 4173 5996 7356 8470
1672 2726 4195 6106 7544 8682
1727 2775 4214 6252 7545 8941
1748 2995 4332 6452 7572 9076
1886 3043 4679 6523 7668 9092

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:12/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 735872
2nd Prize Rs.7000/- 24588
3rd Prize Rs.3500/-
05219 14067 15591 19666 20398
23579 33113 38446 46157 89573
4th Prize Rs.200/-
0674 3295 3915 4979 5381 6831 7281
7327 8145 9410
5th Prize Rs.100/-
0447 2155 2222 2581 2952 4318 5744
6971 9369 9697
6th Prize Rs.50/-
0068 1386 3030 4440 5866 6999 9027
0154 1411 3068 4481 5901 7073 9067
0427 2008 3090 4518 6066 7357 9219
0518 2072 3336 4797 6089 7812 9235
0521 2139 3389 4812 6145 7829 9382
0524 2175 3514 4848 6514 7892 9392
0540 2270 3942 4907 6519 8266 9646
0636 2319 3943 5148 6564 8344 9790
0709 2479 4042 5165 6678 8346 9819
0862 2531 4093 5168 6682 8502 9841
0932 2644 4102 5346 6741 8506
1090 2832 4246 5517 6810 8664
1231 2846 4294 5522 6921 8833
1311 2981 4319 5576 6965 8969
1375 2994 4413 5659 6982 9005

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 487449
2nd Prize Rs.7000/- 40634
3rd Prize Rs.3500/-
05505 32740 36395 42066 45288
45565 58465 71187 80175 98279
4th Prize Rs.200/-
2214 2449 3026 3573 4655 6244 7048
9688 9693 9962
5th Prize Rs.100/-
0194 2207 4153 4701 5631 6357 7804
7825 8350 9352
6th Prize Rs.50/-
0206 1659 3241 4611 6157 7840 9119
0224 1702 3273 4727 6295 7960 9172
0231 1848 3282 4750 6394 8150 9394
0498 1904 3319 4768 6591 8208 9395
0564 2035 3327 4853 6922 8299 9440
0649 2175 3371 4951 6929 8343 9516
0714 2345 3415 5098 7037 8471 9647
0889 2360 3763 5121 7218 8545 9764
0954 2363 3948 5293 7253 8674 9853
0994 2571 3985 5446 7447 8790 9884
1009 2631 4141 5457 7508 8989
1363 2781 4298 5460 7659 9026
1388 2912 4380 5491 7724 9099
1391 2996 4435 5538 7766 9104
1618 3076 4509 5722 7787 9109

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:12/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 836382
2nd Prize Rs.7000/- 17875
3rd Prize Rs.3500/-
07574 14119 18467 33401 44742
50909 66496 67041 69975 87558
4th Prize Rs.200/-
0255 0990 1239 2563 2876 2961 4457
5984 7550 9367
5th Prize Rs.100/-
1212 1800 2638 3636 7154 8434 8463
9012 9911 9943
6th Prize Rs.50/-
0034 2084 2750 4528 5742 6922 8433
0164 2087 2772 4588 5766 7004 8543
0224 2130 2831 4751 5772 7181 8689
0725 2155 2914 4752 5851 7366 8724
0861 2218 2969 4774 5901 7392 9044
0875 2361 3245 4832 6139 7415 9450
1100 2430 3533 4916 6177 7424 9495
1218 2439 3662 4996 6256 7432 9595
1242 2532 3666 5139 6272 7459 9657
1385 2551 3870 5187 6401 7477 9757
1517 2609 4124 5261 6479 7888
1639 2618 4195 5326 6556 7963
1683 2699 4394 5594 6680 8284
1910 2701 4420 5693 6767 8330
1962 2737 4485 5737 6896 8415

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 638380
2nd Prize Rs.7000/- 39617
3rd Prize Rs.3500/-
19944 46327 47400 49885 79609
85419 85913 89703 89964 91625
4th Prize Rs.200/-
2826 4828 5568 5579 5784 5786 6579
9227 9457 9631
5th Prize Rs.100/-
1608 1991 3799 3912 4025 4296 4981
5022 7791 9985
6th Prize Rs.50/-
0061 1273 2368 4424 6134 7466 9019
0281 1320 2485 4494 6154 7596 9197
0412 1370 2586 4558 6231 7628 9225
0482 1497 2595 4921 6283 7667 9291
0564 1710 2883 4945 6479 7697 9307
0665 1749 3087 5073 6523 7726 9456
0780 1875 3132 5210 6568 7776 9835
0864 1922 3135 5283 6719 7932 9858
1149 1977 3225 5298 6775 8059 9883
1155 2008 3409 5438 6876 8251 9957
1201 2150 3450 5543 6900 8263
1220 2151 3721 5662 6962 8354
1239 2212 3766 5898 7192 8421
1257 2327 4024 6051 7368 8746
1261 2349 4259 6129 7401 8818

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:12/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 225322
2nd Prize Rs.7000/- 84352
3rd Prize Rs.3500/-
12458 13272 21572 64773 65249
70400 72885 75632 81386 86492
4th Prize Rs.200/-
3712 5031 6062 7236 7586 7801 8480
8676 8836 9759
5th Prize Rs.100/-
0027 0154 4039 4144 4329 4981 7245
7544 7665 9224
6th Prize Rs.50/-
0065 1567 3188 4240 6044 7422 8785
0073 1807 3245 4587 6114 7435 8810
0084 1892 3313 4789 6141 7451 8833
0086 1925 3434 4837 6363 7556 9013
0221 2068 3632 4952 6400 7752 9364
0276 2095 3753 5080 6606 7910 9386
0421 2128 3777 5265 6676 7938 9444
0425 2138 3921 5268 6763 8081 9571
0599 2281 4007 5526 6815 8279 9582
0676 2848 4018 5671 6816 8403 9963
0916 2920 4023 5784 6828 8409
0994 3002 4050 5842 6917 8426
1207 3020 4071 5864 7161 8457
1450 3062 4138 5884 7255 8476
1458 3108 4196 5919 7342 8546

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 527623
2nd Prize Rs.7000/- 36454
3rd Prize Rs.3500/-
17194 47045 54462 63231 71427
74818 77555 84853 87290 92917
4th Prize Rs.200/-
0927 1816 2422 2837 3069 3227 5757
7541 9662 9826
5th Prize Rs.100/-
0213 0351 1151 2037 3763 4482 5022
5866 7116 9847
6th Prize Rs.50/-
0049 1263 2224 4152 5255 7301 9344
0092 1412 2322 4237 5478 7409 9364
0116 1631 2520 4290 5532 7429 9441
0146 1648 2804 4433 5998 7864 9573
0170 1695 2807 4498 6480 8062 9577
0396 1746 2842 4579 6532 8136 9774
0471 1867 2895 4647 6624 8232 9795
0505 1898 3013 4676 6830 8272 9838
0749 1921 3328 4686 6934 8478 9896
0912 1943 3470 4752 7028 8841 9952
0924 1946 3490 4790 7075 8966
0985 1978 3557 4813 7101 9015
1028 2097 3948 5027 7243 9160
1101 2108 3952 5029 7244 9314
1234 2175 4098 5050 7273 9330

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:12/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 963528
2nd Prize Rs.7000/- 42117
3rd Prize Rs.3500/-
11565 11872 28227 41771 56946
57875 61647 73679 80937 88517
4th Prize Rs.200/-
1456 1556 5814 8042 8068 8447 9140
9442 9609 9724
5th Prize Rs.100/-
0628 2235 3014 4391 4514 6562 7500
7587 8485 9373
6th Prize Rs.50/-
0132 1154 2382 3615 5540 7014 8703
0146 1171 2406 3636 5646 7152 8770
0218 1314 2416 3912 5990 7183 8785
0225 1324 2677 3928 6236 7208 9136
0234 1343 2787 4186 6336 7248 9317
0319 1552 2918 4276 6340 7380 9600
0370 1608 2935 4369 6481 7596 9644
0664 1627 3034 4510 6487 7737 9668
0753 1746 3071 4542 6504 7856 9721
0761 1869 3245 4594 6512 7865 9967
0771 1891 3252 4595 6576 7915
0984 1904 3305 4818 6875 8280
1015 2199 3369 5253 6953 8477
1048 2238 3401 5281 6994 8519
1073 2289 3476 5368 6999 8678

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 548260
2nd Prize Rs.7000/- 36659
3rd Prize Rs.3500/-
06960 15913 17446 19182 36400
69344 79374 79962 82018 90363
4th Prize Rs.200/-
1584 1668 2882 3556 4636 5370 5414
5715 5736 7255
5th Prize Rs.100/-
0956 1862 2578 2846 3382 4820 6110
6131 6288 9022
6th Prize Rs.50/-
0004 1850 3440 4618 5844 7886 9008
0166 1867 3526 4624 5883 8033 9103
0187 1911 3587 4648 6098 8087 9178
0335 1916 3738 4688 6117 8099 9327
0395 1968 3803 4695 6362 8121 9463
0502 1973 3863 4699 6492 8158 9479
0871 2244 4033 4700 6618 8161 9727
0882 2361 4091 4966 6665 8178 9791
0889 2511 4209 5061 6838 8292 9987
0927 2586 4342 5092 6850 8341 9995
0951 2598 4418 5134 7031 8379
1283 2899 4466 5323 7223 8473
1404 3064 4470 5503 7315 8578
1757 3117 4511 5598 7405 8612
1781 3175 4590 5651 7489 8927

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:12/12/23

SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 728940
2nd Prize Rs.7000/- 41726
3rd Prize Rs.3500/-
17776 28474 39648 41200 52330
52767 63590 74374 85903 96704
4th Prize Rs.200/-
1208 3628 4736 5373 5630 6183 7951
9040 9699 9966
5th Prize Rs.100/-
0444 1391 1634 2054 2609 2780 4511
6203 7211 9790
6th Prize Rs.50/-
0141 0996 2492 3908 4948 7079 8423
0291 1030 2664 3961 5095 7149 8728
0293 1219 2721 4008 5179 7195 9035
0359 1221 2917 4132 5542 7203 9043
0540 1305 2927 4143 5566 7656 9171
0617 1306 2931 4160 5621 7731 9341
0694 1402 3292 4297 5629 7817 9584
0719 1439 3498 4307 5740 7861 9656
0722 1448 3513 4333 6008 7952 9799
0803 1653 3573 4379 6133 7976 9863
0837 1750 3649 4463 6638 8050
0906 1752 3689 4499 6697 8070
0926 1867 3820 4514 6904 8136
0933 2182 3837 4537 6969 8145
0982 2286 3895 4837 7002 8421

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 527349
2nd Prize Rs.7000/- 84218
3rd Prize Rs.3500/-
16473 27942 38546 49156 51128
62120 73204 84766 95181 95876
4th Prize Rs.200/-
2918 3016 3297 5183 5998 7253 7664
8651 8686 9885
5th Prize Rs.100/-
0810 1015 4271 4742 5054 6405 7226
7665 8387 8928
6th Prize Rs.50/-
0067 1552 3438 4788 6302 7746 9340
0103 1723 3694 4861 6344 7771 9376
0142 1736 3885 4991 6415 8078 9472
0154 1762 3895 5044 6468 8129 9532
0278 1992 3977 5378 6675 8187 9653
0373 2127 4187 5413 6707 8308 9837
0695 2183 4234 5522 6773 8337 9857
0740 2403 4332 5528 6954 8504 9874
0807 2474 4358 5637 7077 8529 9973
0912 2746 4373 5666 7095 8535 9994
0946 2911 4585 5701 7312 8631
1114 2928 4593 5851 7357 8767
1138 3032 4628 5928 7377 8774
1210 3352 4668 6076 7390 9055
1348 3364 4764 6212 7687 9304

# సిఎం రేవంత్‌రెడ్డి సిపిఆర్‌ఓగా సీనియర్ జర్నలిస్ట్ అయోధ్యరెడ్డి

## -ఉత్తర్వులు జారీ



అయోధ్యరెడ్డి (ఫైల్)

**హైదరాబాద్, డిసెంబర్ 12 , ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ప్రధాన పౌరసంబంధాల అధికారి (సిపిఆర్‌ఓ) గా సీనియర్ జర్నలిస్టు బోరెడ్డి అయోధ్యరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సిపిఆర్‌ఓగా నియమితులైన అయోధ్యరెడ్డి యాదాద్రి జిల్లా ఆలేరు నియోజకవర్గం పరిధిలోని తుర్కపల్లి మండల కేంద్రం ఆయన స్వగ్రామం. గడచిన 25 ఏళ్లుగా జర్నలిజం వృత్తిలో ఉన్నారు. ప్రజాశక్తి, సాక్షి తదితర దినపత్రికల్లో సీనియర్ కరస్పాండెంట్‌గా పని చేశారు. గత సంవత్సరం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం పార్టీ ముఖ్య అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. సిఎంకు అత్యంత సన్నిహితుడైన అయోధ్యరెడ్డి శాసనసభ ఎన్నికల ప్రచారంలో పలు నియోజకవర్గాల్లో సిఎంతో పాటే ఉన్నారు. పార్టీలో చేరిన నాటి నుంచి రేవంత్‌కు వెన్నంటి ఉన్నారు. ఎన్నికల సందర్భంగా గాంధీభవన్‌లో మీడియా సమన్వయకర్తగా వ్యవహరించారు.

**సిఎంకు కృతజ్ఞతలు....** తనను సిపిఆర్‌ఓగా నియమించినందుకు సిఎం ఎ రేవంత్ రెడ్డికి అయోధ్యరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. సిఎం తనపై పెట్టిన బాధ్యతను చిత్తశుద్ధితో నెరవేరుస్తానని, ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు చేర్చేందుకు కృషి చేస్తానని చెప్పారు.

# టిఎస్ జెన్కో రాత పరీక్ష వాయిదా

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ టిఎస్ జెన్కో ఉద్యోగాల భర్తీకై నిర్వహించే రాత పరీక్ష వాయిదా పడింది. టిఎస్ జెన్కోలో అసిస్టెంట్ ఇంజనీర్, కెమిస్ట్రీ పోస్టుల భర్తీ కోసం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ అక్టోబరులో నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ప్రకారం ఈ నెల 17వ తేదీన జెన్కో రాత పరీక్ష నిర్వహించాల్సి ఉంది.

అయితే అదే రోజు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన ఇతర పోటీ పరీక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో జెన్కో పోస్టులకు నిర్వహించ తలపెట్టిన పరీక్షను వాయిదా వేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నిరుద్యోగ యువత విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల కోరిక మేరకు పరీక్షను వాయిదా వేసేందుకు అనుమతినిచ్చింది. కొత్త తేదీని త్వరలో ప్రకటిస్తామని, పరీక్ష తేదీ కోసం అధికారిక వెబ్ సెట్‌లో అభ్యర్థులు చూసుకోవచ్చని జెన్కో అధికారులు ప్రకటించారు.

# రాజస్థాన్ కొత్త సిఎంగా భజన్‌లాల్‌శర్మ

>> మధ్యప్రదేశ్‌లో సీఎంగా ఎంపికచేసిన వ్యక్తి శివరాజ్‌సింగ్ చౌహాన్ కేబినెట్‌లో మంత్రిగాపనిచేసినవారే. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న మోహన్ యాదవ్‌ను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా నియమించారు. ఇక రాజస్థాన్‌పరంగాచూస్తే కొత్తగా సీఎం పోస్టుకు ఎంపికచేసి భజన్‌లాల్‌శర్మతోపాటు ఇద్దరు డిప్యూటి సిఎంలు కూడా ఉంటారు. ప్రజలరాకుమారి దియాకుమారి, సీనియర్ నాయకుడు ప్రేమ్‌చంద్ బైర్వాలు డిప్యూటిసిఎంలుగా అధిష్టానం ఎంపికచేసింది. రాజస్థాన్‌లో సుదీర్ఘకాలం సీఎంగాపనిచేసిన నాయకురాలిగా ఇప్పటివరకూ వసుంధరరాజే సింధియా ఉన్నారు. ఆమె వరుసగా 3సార్లు సిఎంగా కొనసాగారు. అలాగేభజన్‌లాల్ శర్మకూడాపార్టీనే అంటిపెట్టుకుని సుదీర్ఘకాలంపనిచేసారు. 56 ఏళ్ల శర్మ ముందు ఎబివిపితో ఉన్నారు. ఆర్ఎస్ఎస్‌తో ఎక్కువ అనుబంధం ఉంది. నిరాడంబరంగా అంతగా బయటికి ప్రచారం లేని వ్యక్తిగా భజన్‌లాల్‌శర్మకు పేరుంది. రాష్ట్రప్రధాన కార్యదర్శినుంచి వచ్చిన ఆయనకు సంస్థాగత నిర్మాణంలో మంచి పట్టు ఉంది. వసుంధరలా కాకుండా టాప్ నాయకత్వంతో నిత్యం టచ్‌లో ఉంటారు. రాజస్థాన్‌కు బ్రాహ్మణ సామాజికవర్గంనుంచి ఎంపికచేయడమే మంచిదని భావించిన హైకమాండ్ అటు రాజ్‌పుత్‌లను, జాట్‌లను కూడా గౌరవించినట్లవుతుందని భావించింది. ఈ రెండు వర్గాలనుంచి ఎవరిని ఎంపికచేసినా రానున్న ఎన్నికల్లో ప్రభావం పడుతుందనే తటస్థంగా ఉన్న బ్రాహ్మణ వర్గాన్ని ఎంపికచేసింది. అయితే వసుంధరరాజే ఈ రెండు వర్గాలకు ఆమోదనీయమే ఎందుకంటే ఆమె పాతరాజావారి సామ్రాజ్యంనుంచి వచినచంది. ఒక రాజ్‌పుత్ జాట్ కుటుంబంలో వివాహంచేసుకోవడంతో ఆమెపట్ల రెండు వర్గాలుకూడా సుముఖంగానే ఉంటాయి. హిందీ హార్ట్‌ల్యాండ్ రాష్ట్రాల్లో బిజెపి ఇపుడు కులాల సమీకరణాలను బిజెపి పరిగణనలోనికి తీసుకుంటున్నది. వసుంధరరాజే స్వయంగా రాజస్థాన్ సీఎం అభనయర్థిపేరునుప్రతిపాదించారు. ఆయనపేరును కిరోరిలాల్‌మీనా, మదన్ దిలావర్, జావర్‌సింగ్‌లు సమర్థించారు.



మంగళవారం పార్లమెంటు వద్ద సహచర ఎంపీలతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# టిఎస్‌పిఎస్సీ ప్రక్షాళన!

>> కావల్సి న సిబ్బందిని ఇతర సదుపాయాలను వెంటనే కల్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

**గవర్నర్‌కు రాజీనామా సమర్పించిన 5 మంది కమిషన్ సభ్యులు**

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ఛైర్మన్ రాజీనామాతోపాటు సభ్యుల రాజీనామాలను గవర్నర్ తమిళ సై సౌందర రాజన్ పెండింగ్‌లో పెట్టారు. నిరుద్యోగులకు న్యాయం జరగకుండా.. లీకేజీలకు ఎవరు బాధ్యత వహించాలని గవర్నర్ సందేహం వ్యక్తం చేశారు. సోమవారం రాజీనామా చేసిన టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్ జనార్ధన్‌రెడ్డి రాజీనామాతోపాటు మంగళవారం రాజీనామా చేసిన 5 మంది సభ్యుల రాజీనామాలను కూడా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోదించలేదు. రాజీనామాలను ఆమోదించకపోవడానికి కోర్టులో కేసులు ఉండటం కారణంగా తెలుస్తోంది. అలాగే పేపర్ లీకేజ్‌తో నిరుద్యోగుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ గవర్నర్ గతంలోనే రాష్ట్రపతికి లేఖ రాశారు. ఆ లేఖను రాష్ట్రపతి డీవోపీటీకి ఫార్వర్డ్ చేసినట్టు తెలిసింది. డీవోపీటీ ద్వారా అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి వారి నిర్ణయం ఏమిటీని కోరుతూ లేఖ రాసింది. అయితే అప్పటి ప్రభుత్వం డీవోపీటీకి తిరిగి సమాధానం పంపించలేదు. ఈ నేపథ్యంలోనే కోర్టు కేసులు, గతంలో తాను చేసిన సూచన పెండింగ్‌లో ఉన్నందునే టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్ రాజీనామాతోపాటు, సభ్యుల రాజీనామాలను ఆమోదించలేదని తెలుస్తోంది. రాజీనామాల ఆమోదంపై గవర్నర్ న్యాయ సలహా తీసుకోనున్నట్టు తెలుస్తోంది.

**రాజీనామా చేసిన 5 మంది సభ్యులు**

కమిషన్ సభ్యులైన ప్రొఫెసర్ బండి లింగారెడ్డి, ఆర్.సత్యనారాయణ, కోట్ల అరుణ కుమారి, కారెం రవీందర్‌రెడ్డి, సుమిత్ర ఆనంద్ తనోబా తమ రాజీనామాలను గవర్నర్‌కు సమర్పించారు. మొత్తం 10 మంది సభ్యుల్లో 5 మంది పదవీ కాలం ముగియగా.. మిగిలిన 5 మంది, ఛైర్మన్ జనార్ధన్‌రెడ్డి రాజీనామాతో మొత్తం కమిషన్ రాజీనామా చేసినట్టు అయింది.

**నిరుద్యోగుల కోసం రాజీనామా.. సత్యనారాయణ కమిషన్ సభ్యులు**

రాజీనామా చేసిన సభ్యులు కొత్తకమిషన్ అధ్వర్యంలోనే నియామకాలు జరగాలన్నఉద్యోగార్థుల ఆకాంక్షలను గౌరవించి తాము రాజీనామా సమర్పిస్తున్నట్టు ప్రకటించారు. నిరుద్యోగుల ఆకాంక్షలు వీలైనంత త్వరగా నెరవేరాలని కోరుకుంటున్నట్టు పేర్కొన్నారు. నిరుద్యోగుల ఆకాంక్షల కంటే తమకు కమిషన్ సభ్యత్వం ముఖ్యం కాదని.. అందుకే మా తప్పు లేకున్నప్పటికీ రాజీనామా చేస్తున్నట్టు సభ్యులు ప్రకటించారు.

# యాదాద్రి థర్మల్‌పై మళ్లీ ప్రజాభిప్రాయం

>> తీర్పునిచ్చింది. ఈ గడువు జూన్ నెలతో ముగిసినా కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు ఇవ్వలేదంటూ అక్టోబరులో జెన్‌కో మళ్లీ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. దీంతో నెల రోజుల్లో నిర్ణయం తీసుకోవాలంటూ గత నెలలో ట్రిబ్యునల్ కేంద్ర పర్యావరణ శాఖను ఆదేశించింది. ఈ నేపథ్యంలో తాజాగా అనుమతుల జారీకి టిఒఆర్‌ను నిర్దేశిసూత నివేదిక పంపాలని జెన్‌కోను కేంద్ర పర్యావరణ శాఖ ఆదేశించింది.

దీతో రాష్ట్ర అటవీ శాఖ నిపుణులు జరిపిన తాజా సర్వేలో యాదాద్రి విద్యుత్ ప్లాంట్‌కు 14.3 కిలోమీటర్ల వాయు దూరంల ఉందని తేల్చడంతో ఈ నివేదికను పంపాలని జెన్కో నిర్ణయించింది. గతంలో అనుమతులు జారీ చేసిన సందర్భంలో ప్రజాభిప్రాయ సేకరణ చేసినందున, మరోసారి ప్రజల వద్దకు వెళ్లి చేయలేమని, ఇందుకు ఆన్‌లైన్‌కు అనుమతించాలని జెన్కో ట్రిబ్యునల్‌ను కోరింది. క్షేత్ర స్థాయికి వెళ్లి గ్రామ సభలు పెట్టాలంటే అనేక ఇబ్బందులు ఎదురవుతాయని, ఆన్‌లైన్‌లో ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి అనుమతించాలంటూ తెలంగాణ జెన్‌కో జాతీయ హరిత ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. ఆన్‌లైన్‌లో ప్రజాభిప్రాయ సేకరణకు గతంలో కేంద్ర పర్యావరణ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలు ఉన్నందున జాతీయ హరిత ట్రిబ్యునల్ కూడా సానుకూలంగా స్పందించవచ్చని ఆశాభావంతో జెన్‌కో ఎదురు చూస్తోంది,

## వారం - వర్జ్యం

తేది : 13-12-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
మార్గశిర శు॥ పాడ్యమి రా.3.09,
జ్యేష్ఠ ఉ.11.05, వర్జ్యం లేదు.
దు.ఉ.11.39-12.23
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు. రాయబారాలనుసాగిస్తారు.

**వృషభం :** వివాదాస్పదమైన అంశాలను సామరస్యంగా పరిష్కరించుకుంటారు.

**మిథునం :** సౌందర్య సాధక చిట్కాలను పాటిస్తారు. రహస్య వ్యూహాలను అమలు పరుస్తారు.

**కర్కాటకం :** మనో ప్రశాంతతను కలిగి ఉంటారు. మీ పైనున్న గుడ్‌విల్‌ను బుజువు చేసుకోగలుగుతారు.

**సింహం :** ఉన్నత విద్యా అవకాశాలు కలిసి వస్తాయి. పంచాయితీలు లాభించవు.

**కన్య :** సంతానాన్ని క్రమశిక్షణా యుతమైన బాటలో నడిపించడానికి ప్రయత్నాలు సాగిస్తారు.

**తుల :** ప్రయోజనం ఆశించి మీరు చేసే అన్ని పనులలోను లబ్ధి కులుగుతుంది. వాహన యోగం.

**వృశ్చికం :** కుటుంబంలో ఇతరుల మితిమీరిన జోక్యానికి అడ్డుకట్ట వేస్తారు. వస్తులాభం.

**ధనుస్సు :** కఠినమైన పనులను కూడా నిర్వహించగలుగుతారు. సేవా కార్యక్రమాలలోపాల్గొంటారు.

**మకరం :** వాహనాలు నడిపేటప్పుడు మెలకువలు అవసరం. ఆరోగ్యం సాధారణం.

**కుంభం :** ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. చిన్నపాటి విందు కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మీనం :** గృహం కొనుగోలు యత్నాలు ముమ్మరం చేయాలని భావిస్తారు. ఋణాలను చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అప్పుల ఊబిలో పౌరసరఫరాలు

>> మళ్లిందని, లబ్ధిదారులు తినగలిగే బియ్యం ఇవ్వాలన్నారు. కమిషనరన మళ్లీ సమీక్ష చేయాలన్నారు. 2.80కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు. ప్రొక్యూర్‌మెంట్‌కు సివిల్ సప్లై సిద్ధంగా ఉందన్నారు. రైతులకు డబ్బులు వెంటనే అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వం ఈ శాఖకు ఆర్థిక సహాయం చేయకపోవడంతో రూ.56 వేల కోట్ల అప్పు చేసిందన్నారు. సివిల్ సప్లై కార్పోరేషన్ 90లోల మెట్రిక్ టన్నులు, 18వేల కోట్ల విలువైన ప్యాడీ రైస్ మిల్లర్ల వద్ద ఉన్నారు. దీన్ని ఏం చేయాలన్నది కేబినెట్‌లో చర్చిస్తామన్నారు. 1.17లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సివిల్ సప్లై వద్ద ఉందన్నారు. 11వేల కోట్ల నష్టాల్లో సివిల్ సప్లై కార్పోరేషన్ ఉంద న్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో లోపాలు ఉన్నాయన్నారు. ఉన్న రేషన్ కార్డులతో బియ్యం తీసుకున్న వారు 89శాతం దాటిపోలేదన్నారు. కొత్త రేషన్ కార్డు లు ఇవ్వాలన్న డిమాండ్ ఉందన్నారు. సిఎం దృష్టి ఈ విషయాన్ని తీసుకుని వెళ్తామన్నారు. రాష్ట్రంలోఅన్ని శాఖల్లో ఆర్థిక పరిస్థితి బాగాలేదన్నారు.

# 3 క్రిమినల్ చట్టాల బిల్లులు వెనక్కి

>> బిల్లులు ప్రవేశపెట్టాక చర్చలకు తగినంత సమయం కావాలని విపక్షాలు ముందుగా డిమాండ్‌చేసిన సంగతి తెలతిసిందే. 12వ తేదీ బిల్లులను ప్రవేపెట్టామని, అందువల్ల ఈ ముసాయిదా బిల్లులు అధ్యయనం చేసేందుకు ఇపుడు విపక్షాలకు తగినంత వ్యవధి ఉందని అమిత్‌షా చెప్పారు.

మార్పులన్నీ కూడా ఎక్కువగా వ్యాకరణం, భాషకు సంబంధించే ఉన్నాయని, ప్రధానంగా ఐదు సెక్షన్లలో మార్పులుచేసినట్లు తెలిపారు. భారతీయ న్యాయసంహిత బిల్లు, భారతీయ నాగరిక్‌సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ బిల్లులను ఇపుడున్న పాత చట్టాల స్థానంలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. స్థాయీ సంఘం ఇప్పటికే ఈ బిల్లులపై అనేకన సిఫారసులు చేసిందని అన్నారు. మొత్తంగా ఈ బిల్లులపై చర్చకు 12 గంటలు కేటాయించామని స్పీకర్ ఒంబిర్లా తెలిపారు.



రాష్ట్రపతి రాక కోసం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాట్ల నిమిత్తం అధికారులతో సమీక్షించిన కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న డిసిపి శబరీశ్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులు

శీతాకాల విడిది కోసం

# 18న రాష్ట్రపతి ముర్ము హైదరాబాద్ రాక

## ఏర్పాట్లపై మేడ్చల్ కలెక్టర్ సమీక్ష

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ఈ నెల 18వ తేదీన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు విచ్చేస్తున్నం దున, ముందుగా హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటున్నందున జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగ ఉండి అన్ని ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్రపతి రాక సందర్భంగ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 18వ తేదీన హైదరాబాద్‌లో శీతాకాల విడిది కోసం విచ్చేస్తున్నారని, మేడ్చల్ జిల్లా పరిధిలోని హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు ఆమె చేరుకుంటున్నం దున జిల్లా అధికార యంత్రాంగంకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగ నిర్వహించాలన్నారు. ఆ తరువాత రాష్ట్రపతి హకీంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి బొల్లారంకు రోడ్డు మార్గం ద్వారా రాష్ట్రపతి నిలయంకు వెళుతారని అన్నారు. హకీంపేట్ ఎయిర్‌పోర్టులో రాష్ట్రపతి రాక నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశిం చారు. రాష్ట్రపతి శీతాకాల విడిది కోసం విచ్చేస్తున్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ జిల్లా అధికార యంత్రాంగం అన్ని జాగ్రత్తలు, చర్యలు తీసుకో వాలన్నారు. రాష్ట్రపతి తిరిగి వెళ్లె వరకు అధికారులు అంత అప్రమత్తంగ ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో డిసిపి శబరీష్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, ఆర్డీఓలు రాజేశ్‌కుమార్, శ్యామ్‌ప్రకాశ్, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మూడు కమిషనరేట్లకు కొత్త సిపిలు

## హైదరాబాద్ నగర కొత్వాల్‌గా కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి నేడు బాధ్యతలు

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** హైదరాబాద్, సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ల నూతన పోలీసు కమిషనర్లు కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, అవినాష్ మొహంతి బుధవారం ఉద యం బాధ్యతలు స్వీకరించ నున్నారు. హైదరాబాద్ కమిషనర్‌గా నియమితులైన శ్రీనివాస్‌రెడ్డి ఉమ్మడి మహ బూబ్ నగర్ జిల్లా రాజోలు మండలం గార్లపాడు గ్రామానికి చెందిన వారు. హైదరాబాద్‌లో ఉన్న త విద్యనభ్యసించిన శ్రీనివాస్‌రెడ్డి 1994లో ఐపి ఎస్‌కు ఎంపికయ్యారు. నెల్లూరు, వరంగల్ మహబూబ్‌నగర్ జిల్లాలతో పాటు హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపిగా పనిచేసి సమర్థుడైన అధికారిగా పేరొందారు. దీని తరువాత ఉమ్మడి హైదరాబాద్ రేంజి డిఐజిగానూ, ఎసిబి జాయింట్ డైరక్టర్‌గానూ, అదనపు డైరక్టర్‌గానూ, గ్రే హౌండ్స్ అధిపతిగానూ పనిచేసి విశేష అనుభవం గడించారు. నక్సలైట్ల ఆపరేషన్లలో ఆయనకు ప్రత్యేక అనుభవం వుంది. ప్ర స్తుతం రాష్ట్ర పోలీసు విభాగంలోని ఆర్గనైజేషన్స్ అదనపు డిజిగా పనిచేస్తూ పోలీసు శిక్షణ విభాగానికి ఇంఛార్జిగా వున్నారు. బుధవారం ఉదయం 11 గంటల సమయంలో హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా శ్రీనివాస్ రెడ్డి ప్రస్తుత కొత్వాల్ సందీప్ శాండిల్యా నుంచి బాధ్యతలు చేబడతారు. ఇందుకోసం బంజారాహిల్స్‌లోని కమాండ్ కం ట్రోల్ గల పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఏర్పాట్లు చేయసాగారు. విధి నిర్వహణలో చేసిన సేవలకుగానూ ఆయనకు కేంద్రంతో పాటు రాష్ట్రం నుంచి అనేక అవార్డులు, రివార్డులు అందాయి.



## సైబరాబాద్ కొత్వాల్‌గా అవినాష్ మొహంతి

కాగా సైబరాబాద్ పోలీసు కమిషనర్‌గా నియమితులైన అవినాష్ మొహంతి కూడా బుధవారం ఉదయం బాధ్యతలు చేబడుతున్నారు. ఉమ్మడి ఎపి డిజిపిగా పనిచేసిన ఎకె మొహంతి తనయుడైన అవినాష్ మొహంతి 2005 బ్యాచ్ అధికారి. హైదరా బాద్‌లో పుట్టి పెరిగిన అవినాష్ మొహంతి వాస్తవానికి ఐఎఎస్‌కు ఎంపికయ్యారు. అ యితే అప్పట్లో ఆయన తండ్రి ఎకె మొహంతి తరహాలో పోలీసు అధికారిగా వుండాలనే కోరికతో ఐపిఎస్‌ను ఎంచుకున్నారు. అయితే ఆయనకు ఉమ్మడి ఎపి క్యాడర్ కాకుండా ఛత్తీస్‌ఘడ్ క్యాడర్ వచ్చింది. దీనిపై ఎ.కె మొహంతి సుప్రీం కోర్టులో పోరాడి తన కుమారుడు అవినాష్ మొహంతికి ఆరేళ్ల తరువాత 2011లో ఉమ్మడి ఎపి కేడర్ వచ్చేలా చూశారు. దీని తరువాత అవినాష్ మొహంతి ఉమ్మడి మెదక్, వికారాబాద్ ఎస్‌పిగానూ, సిసిఎస్ డిసిపిగానూ, జాయింట్ సిపిగానూ, సైబరాబాద్ జా యింట్ సిపిగానూ పనిచేసి ఇటీవల ఐజిగా పదోన్నతి పొంది ప్రస్తుతం అక్కడే అదనపు సిపిగా వున్నారు. అవినాష్ మొహంతి విద్యాభ్యాసం అంతా హైదరాబాద్‌లోనే సాగింది. విధి నిర్వహణలో చేసిన సేవలకుగానూ ఆయనకు కేంద్రంతో పాటు రాష్ట్రం నుంచి అనేక అవార్డులు, రివార్డులు అందాయి.



## రాచకొండ కొత్వాల్‌గా సుధీర్‌బాబు

రాచకొండ పోలీసు కమిషనర్‌గా నియమితులైన గొట్టె సుధీర్ బాబు 2001 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. వాస్తవానికి ఆయన 1991 గ్రూప్ వన్ అధికారిగా పోలీసు శాఖ లో ఉమ్మడి ఎపి హయాంలో నేరుగా డిఎస్ పిగా ఎంపికయ్యారు. డి ఎస్‌పిగా ఉమ్మడి ఎపిలో పలుచోట్ల ఆయన పనిచేశారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డిసిపిగానూ మహబూబ్‌నగర్ ఎస్‌పిగానూ సైబరాబాద్‌లోని శంషాబాద్, నగరంలోని పశ్చిమ మండలం, ట్రాఫిక్ విభాగం డిసిపిగానూ పనిచేశారు. వరంగల్ మొదటి పోలీసు కమిషనర్‌గా పనిచేశాక హైదరాబాద్‌కు బదిలీపై వచ్చి రాచకొండ జాయింట్ పోలీసు కమిషనర్‌గానూ అదనపు పోలీసు కమిషనర్‌గానూ పనిచేసి ప్రస్తుతం హైదరాబాద్ ట్రాఫిక్ విభాగానికి అదనపు పోలీసు కమిషనర్‌గా వున్నారు. విధి నిర్వ హణలో చేసిన సేవలకుగానూ ఆయనకు కేంద్రంతో పాటు రాష్ట్రం నుంచి అనేక అవార్డులు, రివార్డులు అందాయి. సుధీర్ బాబు బుధవారం బాధ్యతలు చేబట్టే వీలుందని సమాచారం.



# ఐఎఎస్‌ల బదలీలు షురూ

**ఆరు గ్యారంటీ పథకాల అమలే లక్ష్యం**

**కీలక శాఖలకు సమర్థుల నియామకం**

**దీర్ఘకాలంగా పాతుకుపోయిన వారికి స్థానచలనం**

**నేడో రేపు మరిన్ని ఉత్తర్వులు విడుదల**

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణలో భారీగా ఐఎఎస్ అధికారుల బదిలీకి కసరత్తు జరుగుతోంది. చురుకుగా నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, సమర్థవంతంగా, పారదర్శకంగా పనిచేసే శక్తి సామర్థ్యాలు కలిగిన అధికారులకు కీలక పదవులు కట్టబెట్టేందుకు రేవంతరెడ్డి సర్కార్ సిద్ధమైంది. ఈ నేపథ్యంలో నేడో రేపో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఐఎఎస్ అధికారుల బదిలీలకు సంబంధించిన ఉత్తర్వులు విడదల కానున్నాయి. అయితే ప్రస్తుతం కొంత మందిని బదిలీ చేసి, అసెంబ్లీ సమావేశాలు అనంతరం మరికొందరు బదిలీల ప్రక్రియ చేపట్టవచ్చని, ఈ విధంగా ఈ నెల చివరికల్లా మొత్తం ఐఎఎస్‌ల బదిలీలను పూర్తి చేసి కొత్త ఏడాది నుండి పరిపాలనను పరుగులు పెట్టించాలనే దిశగా ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి ఆరు గ్యారంటీ పథకాలే కాకుండా, ఎన్నికల హామీలను పటిష్టంగా అమలు చేసేందుకు వీలుగా ఈ బదిలీలు, నియామకాలు ఉండనున్నాయి. ఇదే సమయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ విధేయులను దూరంగా ఉంచి అప్రదానమైన పోస్టుల్లో నియమించే దిశగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సీఎంగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్న అనతికాలంలోనే ఇంటిలిజెన్స్ చీఫ్‌గా శివధర్‌రెడ్డి, సీఎంఓ కార్యదర్శిగా శేషాద్రిని లాంఛనంగా నియమించారు. మిగిలిన పోస్టుల జోలికి వెళ్లలేదు. తాజాగా దీనికి సంబంధించి వివిధ కీలక శాఖల్లో ముఖ్యంగా ఆర్థిక, ప్రణాళిక, సాధారణ పరిపాలన, నీటిపారుదల, వ్యవసాయ, రెవెన్యూ, మున్సిపల్, పట్టణాభివృద్ధి వంటి వాటిల్లో సమరులైన వారిని నియమించేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి కార్యాలయ స్థాయిలో చర్చలు కూడా జరిగినట్లు తెలియవచ్చింది. మరోపక్క పరిపాలనా సామర్థ్యం ఉన్న ఐఎఎస్ అధికారిణి అమ్రపాలి రేవంత్ టీమ్‌లో చేరుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇటీవల కేంద్ర సర్వీసులో డిప్యూటేషన్ పూర్తి చేసుకున్న ఆమె రాష్ట్ర సర్వీసులో చేరనున్నారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తాజాగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్ట్ చేశారు. ఈమెకు రేవంత్ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. కాగా ఐఏఎస్‌ల బదిలీలకు సంబంధించి వివిధ శాఖల్లో సెక్రటరీలు, కమిషనర్లు, డైరక్టర్ల నియామకంపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి విచ్చనట్లు సమాచారం. ఏ శాఖ బాధ్యతలు ఏ అధికారికి అప్పజెప్పాలన్నదానిపై సమాలోచనలు సైతం పూర్తి అయ్యాయి. మరోపక్క ఇంత కాలం బిఆర్ఎస్ నేతలకు సన్నిహితంగా వ్యవహరించిన అధికారులపైనా కూడా సమాచారాన్ని సేకరించింది. అదేవిధంగా దీర్ఘకాలంగా ఒకే శాఖలో కంటిన్యూ అవుతున్న అధికారుల ప్రవర్తననూ పరిగణలోకి తీసుకుంటోంది. కాగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టినా ఇప్పటి వరకూ కొందరు ఐఎఎస్‌లు సీఎం, డిప్యూటీ సీఎం తదితరులను కలవలేదనే విమర్శలు ఉన్నాయి. వీరిలో ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితాసబర్వాల్, పురపాలక శాఖ స్పెషల్ సీఎస్‌గా ఉన్న అరవింద్‌కుమార్, పరిశ్రమలు, ఐటీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్ తదతరులు ఉండగా, ఇంత వరకూ కొత్త సీఎం రేవంత్‌రెడ్డిని కలవకపోవడం అధికారవర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కనీసం తమ శాఖకు సంబంధించిన కొత్త మంత్రును సైతం మర్యాదపూర్వకంగా కలవకుండా మిన్నకుండిపోవడం విశేషం. ఇప్పటికే వీరిలో కొందరు కేంద్ర సర్వీసుల్లోకి వెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారు.

## హెచ్‌ఎండిఎ ఆస్తులు, భూముల వివరాలు ఇవ్వండి

### అధికారులకు ప్రభుత్వం ఆదేశం?

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌ఎండిఏపై దృష్టిసారించింది. గతంలో జరిపిన అమ్మకాలు, ఖజనాకు వచ్చిన మొత్తం తదితర అంశాలపై ఆరా తీస్తుంది. కోకాపేట భూములు, బుద్వేల్ భూములు తదితర వాటిని హెచ్‌ఎండిఎ గతంలో వేలం వేసింది. చాలా మంది వేలంలో పాల్గొని దక్కించుకున్నారు. అయితే వీటికి సంబంధించి అంశాలపై ప్రభుత్వం లోతుగా ఆరా తీస్తున్నట్లు సమాచారం. గతంలో హెచ్‌ఎండిఎ తన పరిధిలో ఉన్న భూములను భారీగా వేలం వేసింది. అయితే ఆ వేలంలో తీసుకున్న వారు డబ్బులు చెల్లించారా? లేదా? ఒక వేల సదరు సంస్థ అక్కడ నిర్మాణాలు చేపట్టిందా? అన్న అంశాలను కూడా ఆరా తీస్తున్నారు. వీటన్నింటిపై పూర్తి వరాలను సిద్ధం చేసుకోవాలని సూచించినట్లు తెలిసింది. అదేవిధంగా ఓఆర్‌ఎస్ లీజు విషయంలో కూడా పూర్తి వివరాలు సిద్ధం చేయాలని ఆదేశాలు వెళ్లినట్లు సమాచారం. గతంలో ఓఆర్‌ఆర్ లీజును టిపిసిసి అధ్యక్ష హోదాలో రేవంత్‌రెడ్డి తప్పుపట్టారు. ఈ క్రమంలో ఓఆర్ ఎస్‌కు సంబంధి చిన పూర్తి అంశాలతో ఒక నివేదిక తయారు చేస్తున్నారు. ఈ నివేదికలన్నింటిపై సిఎం సమీక్ష చేయనున్నట్లు సమాచారం. త్వర లో హెచ్‌ఎండిఎ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అధికారులు సిద్దంగా ఉండాలంటూ అధికా రులకు సమాచారం వెళ్లినట్లు తెలిసింది.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**బహిరంగ ఇ-టెండరు ప్రకటన**
**నం.DRM/వర్క్స్/BZA/31/2023**
**తేది: 07.12.2023** PUB/1336

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం దారులు క్రింది పనులకు, ప్రతీ దాని ఎదుట పేర్కొన్న తేదీ మరియు మ॥ **15.00**గం॥ వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.**01** టెండరు నం.: E-23-నార్త్-BZA 2023. పనిపేరు: SW-I:BZA-VSKP సెక్షన్: Sr.DEN/ నార్త్- BZA పరిధి (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్ట్ ID: 11.06.53.22.3.55.053 యొక్క 2022- 23) క్రింద ADEN/SLO సబ్ డివిజన్‌లో KYM స్టేషన్ వద్ద హైలెవెల్ ప్లాట్‌ఫాం యొక్క ఏర్పాటు. SW-II :BZA-VSKP సెక్షన్: Sr.DEN/నార్త్/BZA పరిధి (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్ట్ ID: 11.06. 53.22.3.55.039 యొక్క 2022-23) క్రింద ADEN/SLO సబ్ డివిజన్‌లో MPU స్టేషన్ వద్ద హైలెవెల్ ప్లాట్‌ఫాం యొక్క ఏర్పాటు. SW-III :BZA-VSKP సెక్షన్: Sr.DEN/N/BZA పరిధి (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్ట్ ID: 11.06. 53.22.3.55.047 యొక్క 2022-23) క్రింద ADEN/తుని సబ్ డివిజన్‌లో BVM స్టేషన్ వద్ద హైలెవెల్ ప్లాట్‌ఫాం యొక్క ఏర్పాటు. **పూర్తిచేయు కాలం:** 09 (తొమ్మిది) నెలలు. **టెండరు విలువ:** రూ.54070017/-. బయానా: రూ.420400/-.ముగింపు తేదీ: 22/12/2023.

క్ర.సం.**02** టెండరు నం.: E-24-నార్త్-BZA-2023. పనిపేరు: SW-I:BZA-VSKP సెక్షన్: ADEN/SLO సబ్ డివిజన్ క్రింద SSE/ వర్క్స్/SLO సెక్షన్‌లో COA వద్ద IOH మరియు ఫ్లైట్ షెడ్‌కు మరమ్మతులు. SW-II:ADEN/RJY సబ్ డివిజన్ క్రింద SSE/వర్క్స్/RJY సెక్షన్‌లో రాజమండ్రి, MEMU కార్‌షెడ్ వద్ద MEMU కోచ్‌కు మరమ్మతులు, నిర్వహణ సదుపాయాలు మరియు మౌలిక సదుపాయాలకు మరమ్మతులు. SW-III:BZA-VSKP సెక్షన్-NDD: ADEN/ RJY/ సబ్ డివిజన్ క్రింద SSE/వర్క్స్/NDD సెక్షన్‌లో NDD వద్ద యార్డ్ డ్రైన్‌కు మరమ్మతులు. **పూర్తిచేయు కాలం:** 09 (తొమ్మిది) నెలలు. **టెండరు విలువ:** రూ.15086235/-. బయానా: రూ. 225400/-. **ముగింపు తేదీ:** 22/12/2023.

క్ర.సం.**03** టెండరు నం.: E-52-ఈస్ట్-BZA-2023. **పనిపేరు:** SW-I:RH/BZA లో పాథోలాజికల్ ల్యాబ్ మార్పుకు బదులుగా క్లినికల్ సమావేశపు మరియు కాన్ఫరెన్స్ హాల్ యొక్క ఏర్పాటు. SW-II:RH/BZA SSE/వర్క్స్/ఈస్ట్/ BZA సెక్షన్‌లో గైనిక్‌వార్డు మరియు ప్రత్యేక గదులు, పిల్లల వార్డ్‌కు ప్యాసేజ్ మరియు టాయిలెట్స్‌పై శ్రద్ధ పనులు. **పూర్తిచేయు కాలం:** 12 (పన్నెండు) నెలలు. **టెండరు విలువ:** రూ.7452386/-. బయానా: రూ.149100/-. ముగింపు తేదీ: 27/12/2023.

క్ర.సం.**04** టెండరు నం.: E-53-ఈస్ట్-BZA -2023. పనిపేరు: విజయవాడ డివిజన్ : SW-I: ADEN లైన్స్/BZA సబ్ డివిజన్ యొక్క SSE/P-Way/South BZA, నార్త్ /BZA మరియు SSE/P-Way/GDV సెక్షన్లలో ఇన్-సర్వీస్ రైల్స్ పెయింటింగ్. SE-II: ADEN/BVRM సబ్ డివిజన్ యొక్క SSE/P-Way/BVRM, TNKU మరియు MTM సెక్షన్లలో ఇన్-సర్వీస్ రైల్స్ యొక్క పెయింటింగ్. పూర్తిచేయు కాలం: 12 (పన్నెండు) నెలలు. టెండరు విలువ: రూ.28304955/-. బయానా: రూ.291500/-. ముగింపు తేదీ: 27/12/2023.

క్ర.సం.**05** టెండరు నం.: E-18-సెంట్రల్-BZA-2023. పనిపేరు: ADEN/EE సబ్ డివిజన్ క్రింద SSE/ వర్క్స్/EE లో బ్రిడ్జిలకు మరమ్మతులు, [illegible] పనులు. పూర్తిచేయు కాలం: 08 (ఎనిమిది) నెలలు. టెండరు విలువ: రూ. 11965959/-. బయానా: రూ.209800/-. ముగింపు తేదీ: 29/12/2023.

క్ర.సం.**06** టెండరు నం.: E-19-సెంట్రల్-BZA-2023. పనిపేరు: BZA డివిజన్ EE సబ్ [illegible] ఏర్పాటు. పూర్తిచేయు కాలం: 09 (తొమ్మిది) నెలలు. టెండరు విలువ: రూ.19246685/-. బయానా: రూ.246200/-. ముగింపు తేదీ: 29/12/2023.

క్ర.సం.**07** టెండరు నం.: E-20-సెంట్రల్-BZA-2023. పనిపేరు: APPCB మరియు CPCB, CLXEE NGT [illegible]. పూర్తిచేయు కాలం: 09 (తొమ్మిది) నెలలు. టెండరు విలువ: రూ. 12581115/-. బయానా: రూ. 212900/-. ముగింపు తేదీ: 29/12/2023.

[illegible] www.ireps.gov.in [illegible]

డివిజనల్ రైల్వే మేనేజర్, వర్క్స్, విజయవాడ



**ఇ-టెండరు ప్రకటన నం.29–Dy. CE-GS-GNT తేది: 06.12.2023** PUB/1337

దిగువ సంతకందారులు, క్రింద పేర్కొన్న పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు. ఎ) క్ర.సం.1కు **28.12.2023**న మ॥**15.30** గం॥ వద్ద తెరువబడును.
బి) క్ర.సం.2 & 3లకు **02.01.2024**న మ॥**15.30**గం. వద్ద తెరువబడును.

క్ర.సం.1 టెండరు Id:62 సెక్షన్:Dy.CE/GS/ GNT పని వివరణ: గుంటూరు యార్డ్ వద్ద 8.20 కిమీ-ట్రాక్ పోర్షన్‌కు మల్టీట్రాకింగ్ మరియు కనక్టివిటీ. సుమారు విలువ: రూ.లలో 65375034.51. బయానా: రూ. 476900.00.

క్ర.సం.2 టెండరు Id:63 సెక్షన్:Dy.CE/GS/ GNT పని వివరణ: 1. ABSS క్రింద MRGA, NLDA, PGRL మరియు NDL స్టేషన్ల వద్ద 12.00 మీటర్ల వెడల్పు గ్యాంగ్‌వేతో కొత్త FOB యొక్క నిర్మాణ ప్రతిపాదన. 2. ABSS క్రింద GNT, NRT మరియు MRK స్టేషన్ల వద్ద 12.00 మీటర్ల వెడల్పు గ్యాంగ్‌వేతో కొత్త FOB యొక్క నిర్మాణ ప్రతిపాదన. సుమారు విలువ: రూ.లలో 776296699.33. బయానా: రూ.4031500.00.

క్ర.సం.3 టెండరు Id:64 సెక్షన్:Dy.CE/GS/ GNT పని వివరణ: GNT-NDKD సెక్షన్‌లో 45/8-9 కిమీ @No. 41 LC (M) బదులుగా సబ్‌వేల యొక్క ఏర్పాటు. సుమారు విలువ: రూ.లలో 36578970.17. బయానా: రూ.332900.00.

1. ఇ-బిడ్స్ ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేదీ: ఎ) క్ర.సం.1కు 28.12.2023న మ.15.30 గం.వద్ద తెరువబడును.
బి) క్ర.సం.2 మరియు 3లకు 02.01. 2024న మ.15.30గం.వద్ద తెరువబడును.
2. సవివరమైన సమాచారానికి వెబ్‌సైట్: www.ireps.gov.in కు లాగాన్ అవ్వండి.
3. తదుపరి ఏ కమ్యూనికేషన్/సవరణ ఏవైనా ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలియచేయబడును.

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, గతిశక్తి, గుంటూరు.

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన** PUB/1338

ireps పోర్టల్ ద్వారా ఈ దిగువ టెండర్ జారీ చేయబడుతోంది. టెండరుదారులు వెబ్‌సైట్ www.ireps.gov.in దర్శించి వారి ఆఫర్లను దాఖలు చేయవలసినదిగా కోరుతున్నాము. స్వయంగా చేతితో గానీ, లేదా కాగితం మీద కానీ దాఖలు చేసే ఆఫర్లు అంగీకరించబడవని గుర్తుంచు కొనవలెను. పోస్టుద్వారా పంపిన ఆఫర్లు పరిగణించబడవు.

టెండరు నం. TM-SCR-TRT-2023-1 పనిపేరు: SC రైల్వే యొక్క అన్ని BG రూట్స్ పైన మెయిన్‌లైన్ ట్రాక్ యొక్క అన్ని రకాల ట్రాక్ కొత్త సర్వీస్ రిన్యూయల్, సర్వీస్ యొక్క స్కోప్‌ను బట్టి ఏర్పాటు చేయబడును. సర్వీస్ ప్రొవైడర్ల యొక్క వారి స్వంత స్పేర్లు, వినియోగాలు, స్టాఫ్ వగైరాలకు ఆపరేషన్ మరియు నిర్వహణ, బేస్ డిపో యొక్క ఏర్పాటు, దాని ఆపరేషన్ మరియు నిర్వహణ మరియు అన్ని ఇన్సిడెంటల్ సైట్ పనితో సహా సర్వీస్ ప్రొవైడర్ల స్వంత మెషీన్లు ఉపయోగించబడవలెను. సర్వీస్ ప్రొవైడర్‌కు మరియు రైల్వేలకు మధ్య గూడ్స్‌కు సంబంధించిన ఎటువంటి ఆస్తి బదలాయింపు స్కోప్ ఆఫ్ సర్వీస్‌లో భాగం కాదు. ప్రకటించబడిన విలువ: రూ.183,81,85, 051.56. పూర్తిచేయుకాలం: 180 నెలలు. టెండర్ ముగింపు తేదీ, సమయం: 17.01.2024 మ.15.00గం.వద్ద.

పూర్తి వివరాలకు దయచేసి www.ireps.gov.in సంప్రదించండి.

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్/TM/HQ/ సికింద్రాబాద్

A1839

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ http://www.scr.indianrailways.gov.in లేదా www.ireps.gov.in వద్ద దర్శించండి.


## ఆరోసారి కూడా ఇడి ముందుకు రాని జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్

**రాంచి, డిసెంబరు 12:** జార్ఖండ్‌ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ ఆరోసారి కూడా ఇడి ఎదుట హాజరయ్యేందుకువెళ్లలేదు. భూకుంభకోణం కేసులో జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌కు ఈడీ అధికారులు ఇప్పటికి ఆరుసార్లు సమన్లు జారీ చేసారు. రాంచీ ఈడి కార్యాలయంలో హా జరు కాకుండా ప్రభుత్వ పథకం ఆపక్కీ యోజనా, ఆప్‌కీ సర్కార్, ఆపకేద్వార్ అని దుంకాలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈడీ కార్యాలయం వదనద సెక్యూరిటీని కూడా పెంచారు. సోరెన్ రాకకోసం ఈ ప్రాంతం మొత్తం రాకపోకలు నిలిపివేసారు. ఈడీ జోనల్ కార్యాలయం వద్ద సర్వత్రా ఉత్కంఠగా మారింది. పైగా ఆయన కాన్వాయ్‌కూడా ఈడీ కార్యాలయం మీదుగానే హెలికాప్టర్‌ను ఎక్కేందుకు వెళ్లింది. హెలికాప్టర్‌లో సీఎం దుంకాకు వెళ్లారు.



## శ్రీరంగం ఆలయంలో భద్రతా సిబ్బంది దౌర్జన్యం

### ఎపి భక్తులపై దాడి.. ఇరువురికి తీవ్రగాయాలు

**చెన్నై, డిసెంబరు 12 :** తమిళనాడులోని శ్రీరంగం ఆలయంలో మంగళవారం ఉద్రిక్తతలు చోటుచేసుకు న్నాయి. స్వామిదర్శనంకోసం క్యూలైన్‌లో ఉన్న భక్తులకు ఆలయ భద్రత సిబ్బందికి మధ్య గొడవ జరిగింది. వాగ్వాదం తీవ్రం కావడంతో భక్తులపై భద్రతా సిబ్బంది దాడిచేసారు. చేతికి అందిన వస్తువులతో కొట్టడంతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భక్తులు పలువురికి గాయాలయ్యాయి. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలయిన ఇదనదరు ఎపి భక్తులను స్థానిక ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. భద్రతా సిబ్బంది దాడిపై భక్తులు తీవ్రంగా మండిపడుతున్నారు. దీనితో ఆలయంలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఎపి భక్తులు క్యూలైన్‌లోనే కూర్చునినిరసన తెలుపుతున్నారు. ఆలయ భద్రతా సిబ్బందికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. దీనితో స్వామివారి దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేసారు. స్థానిక పోలీసులు ఆలయంలోకి చేరుకోవడంతో భద్రతాసిబ్బందిపై ఎపి భక్తులు ఫిర్యాదు చేసారు.

## ఏప్రిల్ నాటికి ఢిల్లీలో తెలంగాణభవన్ నిర్మాణ పనులు

**ఎపికి ప్రత్యేకహోదా ఇవ్వాల్సిందే**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**ఢిల్లీలో ఎపి భవన్‌ను పరిశీలించిన మంత్రి**

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** వచ్చే యేడాది ఏప్రిల్ నాటికి ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణ పనులు చేపట్టాల నుకుంటున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణ స్థలాన్ని మంత్రి పరిశీలించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ఏపి భవన్‌కు వెళ్లారు. అక్కడ పలు బ్లాక్‌ను పరిశీలించారు. ఉమ్మడి ఏపి భవన ఆస్తుల వివరాలు, రాష్ట్ర వాటాను అధికారులు మ్యాప్ ద్వారా ఆయనకు వివరించారు. 58:42 శాతంలో పంపకాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఎపి భవన్‌కు చెందిన ఆస్తులను పరిశీలించామన్నారు. ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణ వివరాలను సిఎంకు వివరిస్తామన్నారు. డిజైన్లు ఖరారు చేసి టెండర్లు పిలుస్తామన్నారు. ఉమ్మడి ఏపి భవన్ విషయంలో తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం లేదని స్పష్టం చేశారు. ఏపికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, దీనికి తన వంతు కృషి చేస్తాన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హోదాపై ప్రధాని హోదా మన్మోహన్‌సింగ్ ఇచ్చిన హామిని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విభజన వేళ ఇచ్చిన హామిని అమలు చేయకపోవడం బాధకరం అని, ఏపికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే అంటూ డిమాండ్ చేశారు.



మంగళవారం ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణ స్థలాన్ని మంత్రి పరిశీలించిన తర్వాత మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## మాజీ డిజిపి అంజనీకుమార్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్ర మాజీ డిజిపి అంజనీ కుమార్‌పై ఎన్నికల సంఘం విధించిన సస్పెన్షన్‌ను తొలగించారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల స ంఘం మండళవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల మూడవ తేదీన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న తరుణంలో డిజిపిగా వున్న అంజనీ కుమార్ అప్పట్లో పిసిసి చీఫ్‌గా వున్న రేవంత్ రెడ్డిని ఆయన ఇంటికి వెళ్లి కలవడం తెలిసిందే. అంజనీ కుమార్ వెంట సిఐడి చీఫ్ మహేష్ భగవత్, శాంతి భద్రతల అదనపు డి జి సంజయ్ కుమార్ జైన్ కూడా వెళ్లి రేవంత్ రెడ్డిని కలిశారు. ఎన్నికల కోడ్ అమల్లో వుండగా రేవంత్ రెడ్డిని డిజిపి హోదాలో వున్న అంజనీ కుమార్ కలవడంపై ఎ న్నికల సంఘం ఆగ్రహం చెందడంతో పాటు ఆయనను సస్పెండ్ చేసింది. ఈ నెల మూడవ తేదీన సాయంత్రం వెలువడ్డ ఈ ఆదేశాలు పోలీసు శాఖలో కలకలం రేపా యి. అంజనీ కుమార్‌ను సస్పెండ్ చేసిన ఎన్నికల సంఘం ఆదే సమయంలో మహేష్ భగవత్, సంజయ్ కుమార్ జైన్‌లకు తాఖీదులు జారీ చేసింది. కాగా తన సస్పెన్ష న్‌పై అంజనీ కుమార్ ఎన్నికల సంఘానికి వివరణ ఇచ్చుకున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడున్న సమయంలో తాను కావాలని రేవంత్ రెడ్డిని కలవలేదని, ఆయన స్వయంగా పిలిస్తేనే మర్యాద పూర్వకంగా వెళ్లానని చెప్పారు. మరోసారి ఇటువంటివి పునరావృత్తం కాకుండా జాగ్రత్త పడతానని అంజనీ కుమార్ ఎన్నికల సంఘానికి సంజాయిషీ ఇచ్చుకున్నారు. ఈ సంజాయిషీతో సంతృప్తి చెందిన ఎన్నికల సంఘం అంజనీ కుమార్‌పై విధించిన సస్పెన్షన్‌ను తొలగించింది. దీని తరువాత అంజనీ కు మార్ మంగళవారం రిపోర్ట్ చేశారు. ఆయనకు సర్కారు ఎక్కడ పోస్టింగ్ ఇస్తుందో చూడాల్సి వుంది.




తెలంగాణ ప్రభుత్వం
**రోడ్లు మరియు భవనముల శాఖ**
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

**నిట్ నం.06/AEE2/DB/EBD/2023-24/e-Proc/1213,** **తేది: 06.12.2023**

పనుల సంఖ్య (03), మొత్తం ECV: రూ.51,45,929/-, బిడ్ దాఖలు ముగింపు తేదీ, సమయం: 27.12.2023 మ.2.30 గం. వరకు, బిడ్ మూల్యాంకన తెరుచు తేదీ, సమయం: 27.12.2023 మ.3.00 గం. తర్వాత. తదుపరి వివరాలు www.tender.telangana.gov.in వద్ద. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), ఈస్ట్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్

**DIPR.No.2225-DP/CL/Advt/1/2023-24, తేది: 12.12.2023**

తెలంగాణ ప్రభుత్వం
**ప్రిన్సిపాల్, గాంధీ మెడికల్ వారి కార్యాలయం: సికింద్రాబాద్**
టెండరు ప్రకటన

**RC No. /CDS/TENDERS/GMC/SEC/2023,** **తేది: 12.12.2023**

గాంధీ మెడికల్ కాలేజీ సికింద్రాబాద్ వద్ద 1) విద్యార్థులకు/సిబ్బంది కొరకు క్యాంటీన్ సర్వీస్‌లు 2) అదే వైద్య కళాశాల వద్ద అల్పాహార పార్లర్ సౌకర్యాలను 2 సంవత్సరాల కాలం నిర్వహణ నిమిత్తం ఆసక్తి గల సంస్థలు/వ్యక్తుల నుండి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. టెండర్‌కు సంబంధించిన నియమాలు మరియు నిబంధనలతోసహా టెండర్ దరఖాస్తును 14.12.2023 నుండి 27.12.2023 ఏ పని రోజు అయినా ఉ.11.00 గం. నుండి సా.4.00 గం. కార్యాలయం నుండి పొందవచ్చును. చివరి తేదీ: 31.12.2023.

**DIPR.No.2230-DP/CL/Advt/1/2023-24, తేది: 12.12.2023** సం/- ప్రిన్సిపాల్

**భారత్ డైనమిక్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ సంస్థ)
రక్షణ మంత్రిత్వ శాఖ)
గచ్చిబౌలి, హైదరాబాద్-500032

రిఫ : BDL/CC/OT/GT/005/2023-24 తేది: 13.12.2023

ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన
పోటీగా బిడ్డింగ్‌ను ఆహ్వానిస్తూ

| క్ర.సం. | టెండర్ ID | వివరణ | అంచనా రూ.లలో. |
|---|---|---|---|
| 1. | 65590 | EPC పద్ధతి ద్వారా నాలుగు యూజర్ స్థానాలలో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయుట | 647.39 కోట్లు |

తదుపరి వివరాల కొరకు https://bdltenders.abcprocure.com, వెబ్‌సైట్ దయచేసి దర్శించండి, డ్యాష్ బోర్డ్‌పై ఆఫ్ లైన్ టెండర్లు ఎంపిక చేసుకోండి, బిడ్స్‌ను ఆఫ్‌లైన్‌లో మాత్రమే దాఖలు చేయాలి. "ఏ సవరణ అయినా మా ఇ-పోర్టల్ ద్వారా మాత్రమే జారీ చేయబడుతుంది మరియు వార్తా పత్రికలలో కాదు."
* బిడ్డర్లు BDL వెబ్‌సైట్ http://172.25.1.64/bdldesign/login.php లో ఆన్‌లైన్ విక్రేత రిజిస్ట్రేషన్ కొరకు వ్యాపారాభివృద్ధికి దరఖాస్తు చేసుకోవలసినదిగా అర్థించడమైనది.

అడిషనల్ జనరల్ మేనేజర్ (Corp Comml)

వార్త

తాను చెప్పిన మాటలపై రాజకీయవేత్తకు నమ్మకం ఉండదు. కాబట్టి ఇతరులు వాటిని నమ్మితే అతను ఆశ్చర్యపోతాడు.

-చార్లెస్ డిగాల్

# సుప్రీం తీర్పుతో కేంద్రానికి ఊరట

దేశచరిత్రలో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్నవివాదానికి రాజ్యాంగ ధర్మాసనం తెరదించింది. ఎన్నోఏళ్లుగా కొనసాగుతున్న జమ్ముకాశ్మీర్ రాజకీయ అనిశ్చితికి కూడా తెరదించింది. 2019 ఆగస్టు ఐదవ తేదీన పార్లమెంటులో ప్రవేశపెట్టిన 370వ అధికరణం రద్దు రాజ్యాంగ సమ్మతమేనని తీర్పు చెప్పింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ అధ్యక్షతన ఉన్న రాజ్యాంగ ధర్మాసనం రాష్ట్రపతికి ఉన్న విశేషాధికారాలను ఎవ్వరూ కాదనలేనివని, అప్పటి పరిస్థితులకు అనుగుణంగా అధికరణం రద్దుచేసే అధికారాలు రాష్ట్రపతికి ఉంటాయని ధర్మాసనం స్పష్టంచేసింది. సహజంగానే ఈ తీర్పుపై జమ్ముకశ్మీర్ రాజకీయ పార్టీల్లో అసంతృప్తి వ్యక్తం అయింది. నేతలు నిరాశపడ్డారు. అయినా కూడా భవిష్యత్తు కాశ్మీర్‌కోసం కేవలం తమ అసంతృప్తిని వ్యక్తంచేయడంతోనే సరిపెట్టుకున్నారు. ప్రభుత్వ విధానాలపై విభిన్న అభిప్రాయాలు వెలువడటం సహజమేనని, కశ్మీర్అంశంలో భావోద్వేగాలతో ముడిపడి ఉందని, వీటి తీవ్రత ఎక్కువగానే ఉంటుందని, అందువల్లనే సుప్రీంకోర్టు నిర్ణయం ఎలా ఉంటుందన్న ఆసక్తి అందరికీ ఉత్కంఠగానే కొనసాగింది. ఉగ్రవాదం వేళ్లూనుకోవడం, భద్రతా బలగాలపై దాడులకు మూలం 370వ అధికరణంలో ఉందన్నది జనసంఘ్‌గా ఉన్నప్పటి నుంచి బిజెపి దృఢంగా విశ్వసిస్తోంది. దీనికితోడు పాకిస్థాన్ చైనా సరిహద్దుల సమీపంలో ఉండటంవల్ల కశ్మీర్‌లో జరిగే సంఘటనలన్నీ దేశ పౌరులకు ఆందోళన కలిగిస్తున్నాయి. జమ్ముకశ్మీర్ పాలకుడు హరిసింగ్ ఆప్రాంతాన్ని 1947లో భారత్‌లో విలీనంచేసినప్పుడు ఇచ్చిన హామీకి అనుగుణంగా 1949 రాజ్యాంగ నిర్ణాయకసభ 370వ అధికరణాన్ని రాజ్యాంగంలో చేర్చింది. ఈ అధికరణం ప్రకారం విదేశీ వ్యవహారాలు, ఆర్థికం, కమ్యూనికేషన్లు, రక్షణ మినహా ఇతర అంశాలు జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఆమోదిస్తే తప్ప ఆరాష్ట్రంలో అమలు అయ్యే వీలులేదు. అయితే దేశభద్రతకు సంబంధించిన అంశం రక్షణరంగంతో ముడిపడి ఉంది. అందువల్లనే రాష్ట్రపతికి అసెంబ్లీ ఆమోదంతో నిమిత్తంలేకుండానే ఆనాడు అంటే ఆగస్టు ఐదున అధికరణం రద్దుకు ఆమోదముద్రవేసారు. ఇక అప్పటినుంచి జమ్ముకాశ్మీర్ రెండు కేంద్రపాలితప్రాంతాలుగా ఏర్పడింది. అసెంబ్లీతోకూడిన జమ్ముకాశ్మీర్‌తోపాటు, లడక్‌ను ప్రత్యేక కేంద్రపాలితప్రాంతంగా కేంద్రం ఆమోదించి అమలులోకి తెచ్చింది. దీనితో అక్కడ సహజసిద్ధంగానే ఉన్న ప్రాంతీయ పార్టీలు ఈ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈచర్య రాజ్యాంగబద్ధం కాదని వాదించాయి. అయినప్పటికీ జమ్ముకాశ్మీర్‌లో అభివృద్ధి, వలస జీవులపై దాడులను అరికట్టాలంటే అసెంబ్లీతోకూడిన కేంద్రపాలితప్రాంతం అవసరమని కేంద్రం భావించింది.

కశ్మీర్‌లో పరిస్థితులు చక్కబడితే ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పిన కేంద్రానికి ఇపుడు సుప్రీంకోర్టు తీర్పు కొండంత అండగా నిలిచింది. వచ్చే ఏడాది సెప్టెంబరు నెలాఖరులోపు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. అంతేకాకుండా కశ్మీర్‌లో 2014నుంచి జరిగిన మానవహక్కుల ఉల్లంఘనకు ప్రత్యేక కమిటీని నియమించాలని, ఆ కమిటీ ఆధ్వర్యంలోనే ప్రత్యేక విచారణ జరిపించాలని కూడా ఐదుగురు న్యాయమూర్తుల్లో ఒకరు తీర్పును వెల్లడించారు. జమ్ముకశ్మీర్ అధికరణం రద్దుపై ఏకాభిప్రాయంతోనే ఉన్నప్పటికీ హక్కుల ఉల్లంఘనపై మాత్రం న్యాయమూర్తి భిన్నమైన తీర్పును వెలువరించారు. అందరికీ సమన్యాయం సూత్రాన్ని పాటించారు. మొత్తంగా తీర్పుపై అధికరణాల రద్దుపై మాత్రం ఏకాభిప్రాయంతో న్యాయమూర్తులు ఉండటంవల్ల ఇపుడు జమ్ముకాశ్మీర్ రిజర్వేషన్ల సవరణబిల్లు, జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికల నిర్వహణకు కసరత్తులుప్రారంభించేందుకు వెసులుబాటు కలిగింది. ఈ అధికరణం రద్దును సవాల్‌చేస్తూ దాఖలైన మొత్తం 23 పిటిషన్లను సుదీర్ఘకాలం విచారించిన సుప్రీం తీర్పును రిజర్వుచేసి సోమవారం వెలువరించింది. అలాగే తీర్పులో రాష్ట్రాలవారీగా సార్వభౌమత్వం ఉంటుందని భావించలేమని, జమ్ముకాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని అభిప్రాయపడ్డారు. ఈకోణంలో చూస్తే జమ్ముకాశ్మీర్‌కు అంతర్గత సార్వభౌమత్వం ఉందనడాన్ని ధర్మాసనం తోసిపుచ్చింది. ఇదే సాకుగా తీసుకుని ఇతర రాష్ట్రాలుసైతం తమకూ అంతర్గత సార్వభౌమత్వం ఉందని వాదించేప్రమాదం ఉందని సిజెఐ అన్నారు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా మాత్రమే జమ్ముకశ్మీర్‌కు కొన్ని ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించారని, అప్పటి పరిస్థితులు వేరని, ఇపుడు పరిస్థితులు వేగంగా మారుతున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. కశ్మీర్ విలీన ఒప్పందాన్ని అప్పటి యువరాజు కరణ్ సింగ్ బేషరతుగా ఆమోదించడంతోనే దేశంలో విలీనం అయిందని, ఇక ఇతరరాష్ట్రాలకు భిన్నంగా జమ్ముకశ్మీర్‌కు సార్వభౌమత్వం అనిప్రత్యేకించి ఉండదని ఇతరరాష్ట్రాల చట్టాలే వర్తిస్తాయని అన్నారు. అధికారణం 370 కేవలం తాత్కాలికమేనని, రద్దుచేసే అధికారం రాష్ట్రపతికి ఉంటుందన్నారు. కేంద్రం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని సవాలు చేయకూడదని, అదిప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడకు ముప్పుతెస్తుందని న్యాయమూర్తులు అన్నారు. 370 అధికరణం రద్దు సబబేనని చెప్పినప్పటికీ వీలైనంత సత్వరమే జమ్ముకశ్మీర్‌కు రాష్ట్రహోదా పునరుద్ధరించాలని, వచ్చే ఏడాది సెప్టెంబరు 30వ తేదీలోపు ఆక్కడ ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీచేయడం చూస్తే ఇటు కేంద్రం, అటు ఎన్నికల సంఘాల గురుతర బాధ్యతలను గుర్తుచేస్తూ హెచ్చరించిందనే చెప్పుకోవచ్చు.



కవి బాధ్యత జాతి గురించి పరిశీలించడమే కాని, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు.

శామ్యూల్ జాన్సన్



కవిత్వాన్ని సృష్టించేటప్పుడు ఉద్భవించే బాధలో ఆనందం ఉంటుంది. ఆ ఆనందం కవికి మాత్రమే తెలుసు.

విలియం కూపర్

# తెలంగాణ ఎన్నికలు గుణపాఠం కావాలి

*డబ్బు ప్రభావం గురించి తెలంగాణ ఎన్నికలు గుణపాఠం నేర్పాయి. రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎవరి స్థాయిని బట్టి వారు డబ్బు ఖర్చు చేశారు. అధికారంలో ఉన్నవారు 1000 నుంచి 3000 రూపాయల వరకు ఇస్తే ప్రధాన ప్రతిపక్షం 500 నుంచి 2000వరకు ఇస్తూ కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఓటర్లు ఎవరు ఎంత ఇచ్చినా తీసుకున్నారు. ఓటు మాత్రం తమకు నచ్చిన పార్టీ, తనకు నచ్చిన నాయకునికి మాత్రమే వేశారు. ఇదే సమయంలో సంక్షేమ పథకాలు కాపాడలేవని కూడా తెలంగాణ ఎన్నికల ఫలితాలు తెలియచెప్పాయి.*



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

అహంకారం,పెత్తందారితనం, అతిశయం ఓడిపోయింది. తెలుగు రాష్ట్రమైన తెలంగాణ ఎన్నికల ఫలితాలు ఈ విషయాన్ని స్పష్టం చేసింది. ప్రజాస్వామ్యం అంటే ప్రజలకొరకు ప్రజలే తమ నేతలనుఎన్నుకొంటారనే విషయాన్ని పాలకులు మరచిపోతే ఫలితాలు ఈవిధంగానే ఉంటాయి. ప్రజాప్రతినిధులను ప్రజలు ఎన్నుకొంటే, ప్రజాప్రతినిధులు తమలో ఒకరిని ముఖ్యమంత్రిగా ఎన్నుకొంటారు. ఎన్నికైన ముఖ్యమంత్రి తనను ఎన్నుకొన్న ప్రజాప్రతినిధులకు, వారిని ఎన్నుకొన్న ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలన్న సోయలేకుండా నియంతలా వ్యవహరిస్తే పర్యావసానాలు ఏవిధంగా ఉంటాయో ఎన్నికల ఫలితాలు తెలియచెప్పాయి. ప్రగతి భవన్ లేదా ముఖ్యమంత్రి ప్యాలెస్ ఏదైనా సరే అది ప్రజాస్వామ్యానికి ప్రతీక. కానీ ఇటీవల కాలంలో ముఖ్యమంత్రులు చాలా మంది ముఖ్యమంత్రి భవనాన్ని తమ సొంత కోటగా, తమ రాజప్రసాదంగా భావిస్తూ ప్రజలనే కాదు చివరకు ప్రజాప్రతినిధులను కూడా దరిదాపునకు రానివ్వడం లేదు. ఏసమస్య అయినా తమ ప్రతినిధులను కలిసే పరిష్కరించుకోవాలనే కొత్త ఒరవడికి నాంది పలికారు. గతంలో అంటే 1983 సంవత్సరానికి ముందు వరకు ప్రజలకు సంబంధించిన చాలా సమస్యలు శాసనసభ్యుల స్థాయిలో లేదా మంత్రుల స్థాయిలోనే పరిష్కారం అయ్యేవి. అందువల్ల ప్రజలకు ముఖ్యమంత్రులను కలిసి విన్నవించుకోవాల్సిన అవసరం ఉండేది కాదు. ఒక నూతన ఒరవడితో ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన ఎన్.టి.రామారావు తాను ముఖ్యమంత్రి అయినప్పటికీ నిత్యం అటు ప్రజలకు, ఇటు ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉండేవారు. ఒకమాటలో చెప్పాలంటే ప్రజాస్వామ్యం అంటే ఏమిటో సామాన్యులకు తెలిసే విధంగా పరిపాలన ప్రజల ముంగిటకు తీసుకువచ్చారు. ఆయన తర్వాత ముఖ్యమంత్రులుగా పనిచేసిన నేదురుమల్లిజనార్థన రెడ్డి, చంద్రబాబు నాయుడు, వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి, కె.రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి ఇంచుమించు అందే బాటలో ముఖ్యమంత్రిగా పయనించారు. ప్రధానంగా వై.ఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రతిరోజూ లేదా అవకాశం ఉన్న రోజులలో ఉదయం 8 గంటల నుంచి ప్రజాప్రతినిధులు, సామాన్య ప్రజలను తన నివాస గృహం వద్ద కలిసి, వారి సమస్యలను తెలుసుకొనేవారు. ఎన్.చంద్రబాబునాయుడు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, రాష్ట్రం విడిపోయిన తర్వాత నవ్యాంధ్రకు తొలి ముఖ్యమంత్రి అయిన సమయంలో సచివాలయంలో ఇంచుమించు ప్రతిరోజూ సామాన్య ప్రజలను కలిసేవారు. అమరావతిలో నూతనంగా నిర్మించిన సచివాలయంలో ప్రజలతో ములాఖత్ కోసం ప్రత్యేక ఛాంబర్‌ను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రిని కలిసి తమ ఇబ్బందులను చెప్పుకోవాలనుకొనే సామాన్యులు ఉదయాన్నే వచ్చి ఆ ఛాంబర్‌లో ఎదురుచూసేవారు. సచివాలయానికి సమయానికి వచ్చినా లేదా కొంచెం ఆలస్యంగా వచ్చినా చంద్రబాబు




తప్పనిసరిగా ప్రజలు ఎదురు చూస్తున్న ఛాంబర్‌కు వెళ్లి వారి సమస్యలు విన్న తర్వాత మాత్రమే తనకార్యాలయానికి వెళ్లేవారు. ప్రస్తుతం ముఖ్యమంత్రులను కలవడం సామాన్యులకే కాదు, ప్రజాప్రతినిధులకు,కొన్ని సమయాలలో మంత్రులకు కూడా బ్రహ్మపళయంగా మారింది. ఆత్మగౌరవం అనేది మనిషి అనే ప్రతివ్యక్తికి ఉంటుంది. చేస్తున్న వృత్తి, ఉద్యోగం వ్యాపారం నిర్వహించే వారికే కాకుండా చివరకు ముష్టి ఎత్తుకు జీవించేవారికి కూడా ఆత్మాభిమానం ఉంటుంది. ఎవరి స్థాయికి తగినట్టు వారు గౌరవంగా జీవించడానికి ఇష్టపడతారు. ఒకసారి మనం ముష్టి వేయడానికి చిరాకు ప్రదర్శిస్తే ఆ ముష్టివాడు మరల మనవైపు కూడా రాడు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నించి విఫలమైన, అవమానానికి గురైన మంత్రులు, శాసనసభ్యులు, పారిశ్రామికవేత్తలు, వాణిజ్య వేత్తలే కాదూ సామాన్య ప్రజలకు మనసు అవమానం గూడుకట్టుకొని ఉంటుంది. పాలకుల పట్ల అసంతృప్తి ఉన్నప్పటికీ వారి అధికారం,పోలీసుబలం గుర్తుకు వచ్చిమౌనంగా ఉండిపోతారు. గతంలో ముఖ్యమంత్రులు ఎప్పుడు అవకాశం ఉంటే అప్పుడు విలేకరుల సమావేశం నిర్వహించేవారు. అవకాశం మేరకు ప్రెస్‌క్లబ్‌లు నిర్వహించే 'మీట్ ద ప్రెస్' కార్యక్రమంలో కూడా పాల్గొని పాత్రికేయుల ప్రశ్నలకు ఓపిగా సమాధానం చెప్పడమే కాకుండా వారితో స్నేహ సంబంధాలు కొనసాగించేవారు. కానీ ప్రస్తుత తెలుగు రాష్ట్రాల్లో అందుకు భిన్నమైన సంస్కృతిని ప్రారంభించారు. తెలంగాణ నేత కె.చంద్రశేఖర్ రావు ఒకటి, రెండు పర్యాయాలు విలేకరుల సమావేశాలు నిర్వహించినా, విలేకరులు చెప్పింది రాసుకోవాలే కానీ, ఎదురు ప్రశ్నించకూడదు అనే ధోరణి ప్రదర్శిస్తారు. కొంతమంది నాయకులకు తమ వద్దకు వస్తే వారిని కనీసం పేరు పెట్టి పిలవడానికి కూడా ఇష్టం ఉండదు. ఇటువంటి వారికి సమాధానం చెప్పడానికి సామాన్యులకున్న ఒకే ఒక ఆయుధం ఓటు. ఆ ఓటు ద్వారా తనలో గూడుకట్టుకొని ఉన్న అసంతృప్తిని తొలగించుకొని సంతృప్తి చెందే ప్రయత్నం చేస్తారు. డబ్బు ప్రభావం గురించి తెలంగాణ ఎన్నికలు గుణపాఠం నేర్పాయి. రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎవరి స్థాయిని బట్టి వారు డబ్బు ఖర్చు చేశారు. అధికారంలో ఉన్నవారు 1000 నుంచి 3000 రూపాయల వరకు ఇస్తే ప్రధాన ప్రతిపక్షం 500 నుంచి 2000వరకు ఇస్తూ కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఓటర్లు ఎవరు ఎంత ఇచ్చినా తీసుకున్నారు. ఓటు మాత్రం తమకు నచ్చిన పార్టీ, తనకు నచ్చిన నాయకునికి మాత్రమే వేశారు. ఇదే సమయంలో సంక్షేమ పథకాలు కాపాడలేవని కూడా తెలంగాణ ఎన్నికల ఫలితాలు తెలియచెప్పాయి. తెలంగాణలో ఎంతో గొప్పగా రైతుబంధు, దళితబంధు పథకాలతో పాటు కల్యాణలక్ష్మి, బాలిక సంరక్షణ వంటి ఎన్నో పథకాలు అమలు చేసినట్టు ప్రచారం జరిగింది. కానీ ఆ పథకాలు ఓట్లను సంపాదించలేకపోయాయి. ఎందుకంటే సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందచేయడం అసాధ్యం. అంతేకాకుండా లబ్ధిపొందినవారుకూడా సోషల్ మీడియా ప్రభావంతో నాయకులెవ్వరూ తమ సొంత డబ్బులు ఇవ్వడం లేదని ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన డబ్బునే తిరిగి మనకు అందిస్తున్నారనే విషయం అర్థం చేసుకుంటున్నారు. ఇదే సమయంలో నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదల, ఇతర రాష్ట్రాలతో పోల్చుకొన్నప్పుడు తెలుగురాష్ట్రాలలో ధరలు ఎక్కువగా ఉండటం వంటి అంశాలను అవగాహన చేసుకుంటున్నారు. అంతేకాకుండా ఎన్నికల సమయంలో ప్రజలందరూ ఓటువేసినా అధికారం ఎవరికి ఉపయోగపడుతోంది. కీలక పదవులను ఏసామాజిక వర్గం వారు అనుభవిస్తున్నారు వంటి అంశాలను గమనిస్తూనే ఉన్నారు. ◆

# ట్రక్ డ్రైవర్ల వెతలు తీరేనా! వేతనాలు పెరిగేనా?

డి. మోహనరావు

డిసెంబర్ 10తేదీన కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వశాఖ గెజిట్ నోటిఫికేషన్‌లో ట్రక్ డ్రైవర్లకు మెరుగైన వాతావరణం కల్పించాలనే దృష్టితో 2025 సంవత్సరం నుండి నూతనంగా తయారు చేసే యన్2, యన్3 ట్రక్కుల డ్రైవర్ కేబిన్లో ఎయిర్ కండిషన్ తప్పనిసరిగా ఉండాల్సిందేనని స్పష్టం చేసింది. దీనివలన వేడి వాతావరణంలో పనిచేసే డ్రైవర్లకు అలసట తగ్గి మరింత పని సామర్థ్యం పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఇది చాలా మంచి నిర్ణయం. దేశ రవాణాలో డ్రైవర్లు కీలకపాత్ర పోషిస్తున్నారు. దేశంలో 8 మిలియన్లకు పైగా ట్రక్ డ్రైవర్లు ఉన్నారు. వ్యవసాయరంగం తరువాత మనదేశంలో అత్యధిక ఉపాధిని కల్పిస్తున్న రంగం రవాణా రంగం. భారత ట్రక్కింగ్ పరిశ్రమ, దేశ ఆర్థిక వ్యవస్థ శక్తి కేంద్రంగా ఉంది. జిడిపికి ఆరుశాతానికిపైగా దోహదం చేస్తుంది. మిలియన్ల మందికి జీవనోపాధిని అందిస్తుంది. డ్రైవర్లు చాలా దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. వారికి ఆహారం, నిద్ర, విశ్రాంతి తీసుకోవడానికి తగు సమయం దొరకడం లేదు. డ్రైవింగ్ సమయంలో వారు నడుపుతున్న ట్రక్కే వారికి ఇల్లు, ఇంకా జాతీయ రహదారుల్లో ట్రక్కుల డ్రైవర్లు చాలా సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను పరిష్కరించి వాళ్లకి నాణ్యమైన డ్రైవింగ్ అనుభవాన్ని, జీవితంపై భరోసా ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. 2022 నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం, భారతదేశం తన దేశీయ సరుకులో 70 శాతం రోడ్డు మార్గం ద్వారా రవాణా చేయబడుతుంది. భారతీయ రహదారులపై తిరుగుతున్న ట్రక్కుల సంఖ్య 2022లో నాలుగు మిలియన్ల నుండి 2050 నాటి డిసెంబర్ 10 తేదీకి 17మిలియన్లకు చేరుకుంటుందని నివేదికలు చెబుతున్నాయి. 2.2 ట్రిలియన్ టన్నుల కిమీగా ఉన్న ఈ ప్రస్తుత డిమాండ్ 2050 నాటికి నాలుగు రెట్లు అనగా 9.6 ట్రిలియన్ టన్నుల కిమీకి పెరుగుతుందని అంచనా. భారతదేశంలో 2.8 మిలియన్ల ట్రక్కులు సంవత్సరానికి 100 బిలియన్ కిలో మీటర్లకు పైగా ప్రయాణిస్తాయి. ట్రక్కులు వాల్యూమ్ ప్రకారం రహదారి వాహనాలలో రెండు శాతం మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ ఈ అభివృద్ధి చెందుతున్న రంగం సంక్లిష్టమైన సవాళ్ల శ్రేణిని ఎదుర్కొంటుంది. ప్రతిఒక్కటి పరిష్కారానికి ప్రత్యేకమైన విధానాన్ని కోరుతుంది. జాతీయ రహదారులలో ప్రయాణం చేస్తున్న ట్రక్ డ్రైవర్లు సరుకులను తక్కువ కాలంలో సుదూర ప్రాంతానికి చేర్చాలని ఒత్తిడి ఉంటుంది. దీని మూలాన రోజులో ఎక్కువ గంటలు డ్రైవింగ్ చేయవలసి ఉంటుంది. ఈ కారణాన్న వాహన వేగాన్ని పెంచుతారు. చాలా మంది డ్రైవర్లు రోజుకు 14 గంటల వరకు డ్రైవింగ్ చేస్తున్నట్లు కొన్ని పరిశోధనలో తేలింది. ప్రమాదాలు పెరగడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. గణాంకాలు చూస్తే భారతదేశంలో రోడ్డు ప్రమాదాలు 2022వార్షిక నివేదిక ప్రకారం 2022లో మొత్తం రోడ్డు ప్రమాదాలలో 32.9 శాతం (1,51,997) మొత్తం మరణాలలో 35.7శాతం (55,571) జాతీయ రహదారులపైనే జరిగాయి. నాన్‌స్టాప్ ట్రావెల్ కారణంగా 50శాతం ట్రక్ డ్రైవర్లు డ్రైవింగ్ సంబంధిత ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఎక్కువ గంటలు కూర్చోవడం వల్ల కూడా తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయి. చాలా మంది నిరక్షరాస్యులు కావడం వలన స్థానిక భాషతెలియకపోవడం వలన అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రయాణం మధ్యలో అనారోగ్యానికి గురైతే ఆర్థిక పరిపుష్టిలేక సరైన వైద్యసేవలు పొందలేకపోతున్నారు. వాహనాలు మొరాయించినా, ప్రమాదాలకు గురైనా చాలా ఇబ్బందులు పడవలసి ఉంటుంది. కొన్ని మార్గాలలో దారి దోపిడీలు కూడా జరుగుతున్నాయి. ట్రక్కులలో సరుకును అపహరించుకుపోతున్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న డ్రైవర్లకు నెలవారీ జీతాలు ఉండవు. ట్రిప్పుకు వెళ్లిన రోజుకు మాత్రమే వేతనాలు పొందుతున్నారు. వీళ్ల కుటుంబాన్ని పోషించలేకపోతున్నారు. దీని మూలాన యువత ఈ రంగాన్ని శాశ్వత ఉపాధి మార్గంగా ఎంచుకోవడానికి వెనుకాడుతున్నారు. మనదేశంలో ట్రక్ డ్రైవర్ సగటు జీతం సంవత్సరానికి 3,14,600 (నెలకు 17,040) ఇది భారతదేశంలోని జాతీయ సగటు జీతంకంటే 72,900 (-19శాతం) తక్కువ. భారతదేశంలో డ్రైవర్-టు-ట్రక్ నిష్పత్తి ఇప్పటికీ వెయ్యికి 750కంటే తక్కువగాఉంది. ఇది భారతదేశంలోని 25 శాతం నుండి 30 శాతం ట్రక్కులు కొన్ని సమయాలలో డ్రైవర్లు లేకపోవడంవలన ఖాళీగా ఉండిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం వీరికి నెలవారీ జీతం వచ్చేటట్టుగా ట్రక్ యజమానులను ఒప్పించాలి. కనీస వేతనం అమలయ్యేటట్లు చూడాలి. హైవే పెట్రోలింగ్ పెంచి దారి పొడవునా వీరు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. డ్రైవర్ల కోసం రాత్రిపూట నిద్రించేందుకు వసతి సౌకర్యం ఏర్పాటు చేయాలి. హైవే పక్కన ప్రతీ 400 కిలోమీటర్లకు ప్రత్యేకంగా వీరికోసం ఆస్పత్రులను నెలకొల్పాలి. ప్రతీ ఒక్క డ్రైవర్ ప్రమాద బీమా పరిధిలోకి వచ్చేటట్లు చేయాలి. ◆

# ప్రపంచీకరణ అధ్యాయం ముగిసిందా?

బి.లలితానంద ప్రసాద్

ఈ విషయంలో రెండు విధాల సమాచారం పరస్పరం విరుద్ధంగా సూచిస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా ప్రపంచీకరణ నడిచినంత కాలం నడిచింది. ఇక దాని ప్రభావం తగ్గింది. తిరుగు ముఖం పట్టింది. అనే అభిప్రాయం బలపడటం ప్రారంభించింది. అంతర్జాతీయ ఉత్పత్తిలో వాణిజ్యం వాటా 2008లో అత్యున్నత స్థాయికి చేరింది. ఆ వెంటనే ఎదురైన సంక్షోభంలో కూరుకుపోయిన అనంతరం తిరిగి కోలుకోలేదు అనేదిఒకటి. అయితే మరి కొందరు ఆర్థికవేత్తలు ముఖ్యంగా జార్జ్‌టౌన్‌న యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ ఒరెగాన్కు చెందిన వారు ఇందుకు వ్యతిరేక కథనాలు చెబుతున్నారు. వారి ప్రకారం అనేక వస్తువులు, సరుకులు మరింత ఎక్కువగా, మరింత అధిక దూరాలకు రవాణా అవుతున్నాయి అంటున్నారు. వీరి ప్రకారమైతే ప్రపంచీకరణ తిరుగుముఖం అనేది అసాధ్యం. మరి ఈ రెండింటిలో ఏది వాస్తవం? ప్రపంచ వాణిజ్య ప్రాధాన్యత కొలమానం డాలర్ల రూపంలో ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని ఎగుమతులు దిగుమతులు విలువను ప్రపంచ జిడిపితో విభజించగా వచ్చే ఫలితాన్ని బట్టి లెక్కకడతారు. ఈ దామాషా లేక నిష్పత్తి 1990లోని 38శాతం నుండి 2008లో 61 శాతానికి పెరిగింది. ప్రపంచ బ్యాంకు ప్రకారం ప్రపంచానికి ఇదొక స్వర్ణయుగం. 1991లో సోవియెట్ విచ్ఛిన్నం, సామ్యవాద ప్రభావం తగ్గటంతో నూతన వాణిజ్యానికి అన్ని తలుపులు తెరుచుకున్నాయి. 1995లోప్రపంచ వాణిజ్య సంస్థ ప్రారంభమైంది. 2001లో చైనా ఇందులో చేరింది. దానితో ప్రపంచంలో అత్యధిక జనాభా ఇందులో భాగస్వామి అయింది. 2007-09లో ఆర్థిక సంక్షోభం ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. ప్రపంచమంతా అనూహ్య ఆర్థిక మాంద్యంతో కొట్టుమిట్టాడుతోంది. ప్రపంచీకరణ కొనసాగుతుందో లేదో అనే ప్రశ్నలనేకం రేకెత్తించింది. ఒక పక్క ఆర్థికవేత్తలు వాణిజ్యాన్ని డాలర్ల రూపంలో కొలుస్తూ ఉండగా రవాణాదారులు దీన్ని టన్నులు, కిలోమీటర్ల పరిభాషలో నిర్ధారిస్తున్నారు. దీనిప్రకారం మొత్తం ఎన్ని టన్నుల బరువు సరుకు ఎంత దూరం ప్రయాణించింది లేక రవాణా జరిగిందని దాని ప్రకారం నిర్ధారిస్తారు. మచ్చుకి ఐదు టన్నులు ఒక కిలోమీటర్ అయితే అదే రెండుటన్నులు 50 కిలో మీటర్లు లేక ఒక టన్ను వందరెట్లు. అమెరికన్ బ్యూరో ఆఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఈ టన్ను కిలో మీటర్లనీ ఉపయోగించింది. దీన్ని రోడ్డు రైలు విమానాలతో సరిపోల్చింది. ఒక షిప్పింగ్ ఎగ్జిక్యూటివ్ మాటల్లో ఈ గణాంకాల్లో గ్రాహ్యం అయ్యేది. ఎంత రవాణా అవుతుంది. ఎంత దూరం అవుతుంది. ఇది



రెండు రకాల సమాచారం ఇస్తుంది. యూనివర్సిటీ ఆర్థిక వేత్తలు ఈ వేసవిలో ఈ ప్రమాణం ప్రకారం ప్రపంచ వాణిజ్యాన్ని గణనలోకి తీసుకుని పత్రం సమర్పించారు. వారు ప్రకటించిన ప్రకారం ప్రపంచ జిడిపి 2008లో గరిష్టానికి చేరింది. టన్ను కిలోమీటర్ల వాణిజ్యం 49శాతం, 55 ట్రిలియన్ల 2008లో నుండి 2019నాటికి 82 ట్రిలియన్లు అయింది. ప్రపంచ ద్రవ్యోల్బణం పరిగణనలోకి తీసుకున్నా జిడిపివృద్ధి 18శాతం ఈ కాలంలో ఈ సంఖ్యలు కొవిడ్ మహమ్మారి కారణంగా 2020లో కొంత మేర తగ్గాయి. ఇక్కడ రేకెత్తించే సందేహం ఒక పక్క టన్నుకి మరోపక్క వాటి రవాణా దూరం పెరిగినప్పుడు ప్రపంచ వాణిజ్యం తగ్గినట్లు ఎలా అవుతుందనేది? దీనికి స్పష్టమైన కారణం రవాణా అయిన వాటి విలువ గణనీయంగా టన్నుకు అత్యంత చౌక అయినప్పుడే ఇది సాధ్యం. అలాగే వాటి ధర టన్నుకి దారుణంగా పడిపోయినప్పుడుమాత్రమే. వస్తువు లేక సరుకులు వాణిజ్యంలో మార్పులు తక్కువ విలువగలవి కావడం లాంటివి కారణం. అవి సహజంగా ముడి పదార్థాలు లాంటివి. అలాంటి కొన్నింటి మిశ్రమం కావచ్చు. ఒకసారి ప్రపంచ వాణిజ్య ముఖచిత్రాన్ని పరిశీలించితే 40 అడుగుల కంటైనర్లతో ఓడల నిండా కంటైనర్‌షిప్లు ఉన్నట్లు కనిపిస్తోంది. కానీ వాస్తవానికి కేవలం 13శాతం మాత్రమే ప్రపంచ నౌకారవాణాకు వెస్సెల్స్ ఉపయోగిస్తున్నట్లు అవి తుదిఉత్పత్తులు రవాణా చేస్తున్నట్లు తెలుస్తోంది. వీటి రవాణావ్యయం హెచ్చు. 75శాతం సరుకు రవాణా నౌకలు బల్క్‌సరుకు అయిన వ్యవసాయ ఉత్పత్తులు, ముడి పదార్థాలు, రిఫైండ్ పెట్రోలియం రవాణా చేస్తుంటాయి. ఇతర ఆర్థిక వేత్తలు కూడా ప్రపంచీకరణ, జిడిపి వాణిజ్యాలను తగు రీతిలో పరిగణించడం లేదు అంటున్నారు. 2008లో వాణిజ్య విలువ అతిగా కనిపించడానికి కారణం అప్పటి ముడిపదార్థాలు అతి ఖరీదుగా ఉండటం అసలు కారణం. అదే ఆర్థిక సంక్షోభంలో వాణిజ్యం విలువ పడిపోయింది. కానీ ముడి పదార్థాల పరిమాణం క్రమంగా పెరుగుతూనే ఉంది. అంతర్జాతీయ వాణిజ్యంలో సర్వీసెస్ వాటిలో దేశాంతర ఆర్థిక సేవలు, టెలికమ్యూనికేషన్, మేధోసంపత్తిలాంటివి కొలమానం. కష్టమైనా అంతకంతకు పెరుగుతూనే ఉన్నాయి. ఈ వివరాల ప్రకారం ప్రపంచీకరణ అనేది అనేకులు భావిస్తున్నట్లు ఏమి ముగియడం లేదు. అలా అని దీన్ని పూర్తిగా అహేతుకం అనడానికి లేదు. దీని నుండి పూర్తిగా బయట పడినట్లయితే ఐదు సంవత్సరాల క్రితం నిరాశ వాదంనుండి బయటపడవచ్చు అంటున్నారు డగ్లస్ ఇర్విన్, డార్ట్‌మౌత్ కాలేజీలో వాణిజ్య చరిత్రకారుడుఈ వాణిజ్య విలువ తగ్గినా వాటి పరిమాణం పెరుగుతున్నందున రవాణా దూరం పెరుగుతున్నందున వీటిని తప్పక పరిగణించాలి. పైగా ప్రపంచం పరస్పరం ఆధారం వీడిమనలేదు. ఈ సందర్భంలో సరఫరా గొలుసులు అవరోధాలను, అడ్డంకులను, సవాళ్లను కూడా వివరించారు. వాటిని ఎదుర్కోగలగాలి. ◆

# ప్రజావాక్కు



## పథకం అమలులో జాప్యం

కేంద్రప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన పిఎం మిత్ర పథకం ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదు. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్‌తెలంగాణ, మహారాష్ట్ర, తమిళ నాడుల్లో ఏడు పార్కులఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించినా అవేవీ కార్యరూపం దాల్చలేదు. దేశంలో 35 లక్షల చేనేత కార్మికులు జీడీపీలో నాలుగు శాతం వాటా కలిగి ఉన్న ఈ రంగంపైన మరింత శ్రద్ధతో పని చేయవలసి ఉంది. అంతేకాదు ఈ పార్కుల ఏర్పాటు ప్రారంభం అయితే దేశం ప్రపంచ టెక్స్‌టైల్ హబ్‌గా మారే అవకాశం ఉన్నది. అంతేకాదు ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే 70వేల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి.

-భారత అవినాష్, జనగామ

## అప్పుడే మొదలు..

అధికారంలోకి వచ్చిన వెంటనే చెప్పినవన్నీ చేయడం, ఇచ్చిన హామీలు నెరవేర్చటం ఎవరికి సాధ్యంకాదు. అందుకు సమయం పడుతుంది. ఆ తరువాత విమర్శలు చేయాలి. ప్రభుత్వాన్ని నిలదీయాలి. కాని అలా ఎప్పుడూ జరగడం లేదు. ఎన్నికల్లో గెలిచి అధికారంలోకివచ్చిన పార్టీపై వెంటనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణలోనూ ఫలితాలు వెలువడిన రోజునుంచే కాంగ్రెస్‌పై బిజెపి విమర్శలు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## ఊరి బడిని బతికించండి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. అనేకప్రాథమిక పాఠశాలల్లో ఐదు తరగతులకు గాను ఒకరిద్దరు ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారు. కనీసం ఐదు పక్కాతరగతి గదులు ఉండాల్సిన అవసరం ఉండగా ఒకటి, రెండు గదులు మాత్రమేఉన్నాయి. వాటిలో కొన్నిశిథిలావస్థలో ఉన్నాయి. గత ప్రభుత్వం స్కావెంజర్లను తొలగించడంతో ఊడ్చేవారు కరవై తరగతి గదులు దుమ్ము, ధూళితో నిండి ఉంటున్నాయి. పర్యవేక్షక పోస్టులైనగెజిటెడ్, హెడ్ మాస్టర్ పోస్టులు, ఎంఈవో పోస్టులు అనేకం ఖాళీగా ఉన్నాయి. కొత్తగాఏర్పడ్డ ప్రభుత్వమైనా ప్రభుత్వ విద్యావ్యవస్థ మీద సమగ్ర దృష్టి సారించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేట్లు చర్యలు తీసుకోవాలి.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామ జిల్లా

## సౌకర్యాల కల్పన

పేద ప్రజలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో రెండుదశాబ్దాల క్రితమే కాంగ్రెస్ ప్రభుత్వం 'ఆరోగ్య శ్రీపథకాన్ని'ప్రవేశపెట్టింది. అయితే ఇప్పుడు అధికారంలోకి వచ్చిన అదే ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సేవల పరిమితి మొత్తాన్ని పది లక్షల రూపాయలకు పెంచింది. దీనివల్ల ప్రజలందరికీ మేలు జరగనుంది. అయితే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి కొన్ని గవర్నమెంట్ ఆస్పత్రుల్లో రోగ నిర్ధారణ చేసే సిటీ, ఎంఆర్ఐ, ఇతర సౌకర్యాలు అందుబాటులో లేవు. అందువలన హాస్పిటల్‌కి వచ్చిన వారు నిరాశ చెంది మళ్లీ ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సి వస్తోంది. ప్రభుత్వ హాస్పిటల్స్‌లోని సదుపాయాల కొరతను ఆసరాగా తీసుకొని ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యం వారు అనవసర టెస్టుల పేరుతో డబ్బులను వసూలు చేసి లాభాలను పొందుతున్నారు. కావునా తెలంగాణలోని అన్ని గవర్నమెంట్ ఆస్పత్రుల్లో వైద్యానికి సంబంధించిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం, నాణ్యమైన మందులను ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## పంచాయతీ ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన

త్వరలో జరగనున్న పంచాయతీరాజ్ ఎన్నికలలో 1995లోని ముగ్గురు పిల్లల నిబంధన ప్రధానంగా తెరపైకి వస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో 2024లో పంచాయతీరాజ్ ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం ఉన్నపాలకవర్గం కాల పరిమితి 2024 జనవరి 31తో ముగుస్తుంది. ఫిబ్రవరినెలలో వార్డుమెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు ఈ నిబంధన వర్తిస్తుంది. 1995 మే 31వ తేదీలోని సెక్షన్ 213 ప్రకారంగా ఈ తేదీ తరువాత ముగ్గురు పిల్లలు ఉన్న వ్యక్తి పంచాయతీరాజ్ ఎన్నికలలో పోటీ చేయడానికి అనర్హతగా ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈనిబంధన మున్సిపాలిటీ, కార్పొరేషన్ స్థాయిలో పోటీ చేసే అభ్యర్థులకు వర్తించదని అదే చట్టం తెలియచేసింది.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

## గౌడ నేతలకు అబ్కారీ శాఖ కేటాయించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త మంత్రివర్గంలో అబ్కారీ శాఖను గౌడనేతలకు కేటాయించాలి. రాష్ట్రఖజానాలో ఈశాఖ నుంచి వచ్చే ఆదాయమే కీలకం. కొత్తగా కొలువుదీరిన ఈ ప్రభుత్వంలో ఇతర సామాజిక వర్గానికి చెందిన నాయకుడి ఈ శాఖను కేటాయించడంతో గౌడ సమాజం కొంత నిరాశకు లోనయ్యారు.

-రంగు శశిగౌడ్, సిద్ధిపేట జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com



# ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయండి

### టిఎంసినేత మహువాకు నోటీసులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 12:** లోక్‌సభలో ప్రశ్నలు అడిగినందుకు డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొన్న టిఎంసి నేత మహువా మొయిత్రాపై బహిష్కరణ వేటు పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తన అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాలంటూ మహువాకు నోటీసులు అందాయని మీడియా కథనాలు పేర్కొన్నాయి. 30 రోజుల గడువులోగా ఆమె బంగ్లాను ఖాళీ చేయాల్సి ఉంటుందని తెలిపాయి. లోక్‌సభలో ప్రశ్నలు అడిగేందుకు పారిశ్రామికవేత్త హీరానందాని నుంచి మొయిత్రా డబ్బులు, ఖరీదైన కానుకలు తీసుకున్నారని, ఆమె పార్లమెంట్ లాగిన్ వివరాలు దుబాయ్ నుంచి యాక్సెస్ చేశారని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై దర్యాప్తు చేపట్టిన ఎథిక్ కమిటీ మహువా అనైతిక ప్రవర్తన, సభా ధిక్కరణకు పాల్పడ్డారని పేర్కొంది. నిబంధనలకు విరుద్ధంగా తన పార్లమెంట్ లాగిన్ వివరాలను బయటి వ్యక్తులకు ఇచ్చినట్లు నిర్ధారించింది. ఈ నివేదికకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. దాంతో ఆమె లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ ఆమెను సభ నుంచి బహిష్కరిస్తున్నట్లు గత వారం స్పీకర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అధికారిక బంగ్లా ఖాళీ చేయాలని లోక్‌సభ హౌసింగ్ కమిటీ మహువాకు నోటీసులుఇచ్చినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే లోక్‌సభ తనపై వేసిన వేటును ఈ తృణమూల్ నేత సుప్రీంకోర్టులో సవాలు చేశారు.

# అమెరికా సరఫరా వ్యవస్థలపై చైనా సైబర్ దాడులు!

**వాషింగ్టన్,డిసెంబర్12:** అమెరికాలోని హవాయి రాష్ట్రంలో ఉన్న మౌలిక సదుపాయాల గొలుసు వ్యవస్థపై చైనా హ్యాకర్ల బృందం సైబర్ దాడికి పాల్పడింది. ఈమేరకు 'ది వాషింగ్టన్ పోస్ట్' వార్తా సంస్థ తన కథనంలో పేర్కొంది. అమెరికా ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు



ఉటంకిస్తూ ఈ కథనాలన్ని ప్రచురించింది. హవాయి ద్వీపంలోని విద్యుత్, నీరు,ఆయిల్, గ్యాస్ వంటి గొలుసు సరఫరా వ్యవస్థలో అంతరాయం కలిగించాలని చైనా ఈ దాడులకు పాల్పడినట్లు తెలిపింది. వీటితోపాటు టెక్సాస్ విద్యుత్ గొలుసు సరఫరా వ్యవస్థలోకి ప్రవేశించేందుకు హ్యాకర్లు ప్రయత్నించారని వెల్లడించింది. చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి అనుబంధంగా ఉన్న హ్యాకర్ల బృందం ఈ దాడులకు పాల్పడినట్లు సమాచారం. గత రెండేళ్లలో అమెరికాలోని పలు మౌలిక సదుపాయల వ్యవస్థలపై ఈ బృందం దాడులకు పాల్పడిందని అధికారులు తెలిపారు. ఈ దాడులను అమెరికా ప్రభుత్వ సైబర్ భద్రతా బృందాలు దాడులకు పాల్పడిందని అధికారులు తెలిపారు. ఈ దాడులను అమెరికా ప్రభుత్వ సైబర్ భద్రతా బృందాలు అడ్డుకున్నాయని దీనివల్ల గొలుసు వ్యవస్థ ఎలాంటి అంతరాయం తలెత్తలేదని వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు మరిన్ని జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ,ఆర్థిక పరమైన గూఢచర్యంలో భాగంగా చైనా ఇలాంటి దాడులకు పాల్పడుతోందని అమెరికా సైబర్ సెక్యూరిటీ విభాగం ఆరోపించింది. 'వోల్ట్ టైఫూన్' పేరుతో చైనా చేస్తున్న ఈ సైబర్ దాడులను ఏడాది క్రితం అమెరికా ప్రభుత్వం గుర్తించింది. ఉద్యోగుల వివరాలు సేకరించడంతోపాటు, గొలుసు సరఫరా వ్యవస్థల్లో అంతరాయం కలిగించేందుకు చైనా ప్రయత్నిస్తోందని తెలిపింది. గతంలో కూడా చైనా పలుమార్లు అమెరికాలోని కీలక సమాచారం లక్ష్యంగా సైబర్ దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే.

### పాక్ సైనికస్థావరంపై ఆత్మాహుతి దాడి

# 23 మంది సైనికులు మృతి

**ఇస్లామాబాద్, డిసెంబరు 12:** అఫ్ఘానిస్తాన్ సరిహద్దుల్లోని పాక్ సైనిక స్థావరంపై మంగళవారం తెల్లవారుజామున ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి తెగబడ్డారు. ఈ దాడిలో కనీసం 20 మందికిపైగా జవాన్ల ప్రాణాలు కోల్పోయారు. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్సుల్లోని డేరా ఇస్మాయిల్‌ఖాన్ జిల్లాలో ఉన్న సైనిక స్థావరంపై దాడి జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ ఆత్మాహుతి దాడికి బాధ్యత వహిస్తూ పాకిస్థానీ తాలిబన్లు ప్రకటన చేశారు. ఆత్మాహుతి దాడి జరిగిన సమయానికి సైనికులంతా గాఢనిద్రలో ఉన్నారని అధికారులు వెల్లడించారు సాధారణ దుస్తుల్లో ఉండటం వల్ల వీరంతా సైనికులేనా అనేది కచ్చితంగా గుర్తించలేకపోతున్నామని చెప్పారు. కాగా, ఈ ఆత్మాహుతి ఘటనలో మరో 27 మందికి గాయాలయ్యాయని, వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. తాత్కాలిక సైనిక స్థావరంగా వినియోగిస్తున్న పాఠశాల భవనం వద్ద పేలుడు పదార్థాలతో కూడిన వాహనాన్ని నిలిపి ఉంచినట్లు గుర్తించారు. పేలుడు ధాటికి మూడు గదులు కుప్పకూలిపోగా.. శిథిలాల కింద చిక్కుకున్న మృతదేహాలను బయటకు తీయడానికి ప్రయత్నిస్తున్నారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగేఅవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పాకిస్థాన్ తాలిబన్లకు చెందిన తెహ్రీక్-ఇ-జిహాద్ పాకిస్థాన్ మంగళవారం తెల్లవారుజజామున 2.30 గంటలకు ఆత్మాహుతి దాడికి తామే పాల్పడినట్టు ప్రకటించింది. ఈ ఘటనపై పాకిస్థాన్ సైన్యం ఇప్పటి వరకూ స్పందించలేదు. పాక్‌లో ఇటీవల ఉగ్రవాదుల దాడుల ఘటనలు పెరుగుతూ ఉన్నాయి. ముఖ్యంగా అఫ్ఘా నిస్తాన్ సరిహద్దుల్లో తాలిబన్లు రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచి పెద్దసంఖ్యలో ఉగ్రదాడులు నమోదవుతున్నాయి. అఫ్ఘాన్ నుంచి 2021లో అమెరికా బలగాల ఉపసంహరణ తర్వాత పొరుగున్న వారి తిరుగుబాటు విజయంతో ఇస్లామిక్ యోధులు ధైర్యంగా ఉన్నారని సెక్యూరిటీ స్టడీస్ నివేదించింది. సరిహద్దుల వెంబడి ఉగ్రవాద గ్రూపుల కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్న పాక్ ఆరోపణలను తాలిబన్లు తరుచూ తోసిపుచ్చుతూనే ఉన్నారు. తాలిబన్ భావజాలాన్ని పంచుకునే తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టిటిపి)తో పాక్ పెనుముప్పును ఎదుర్కొంటోంది. ఈ యేడాది జనవరిలో ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సుల రాజధాని పెషావర్ నగరంలో 80 మంది పోలీసుల చావుకు కారణమైన మసీదు బాంబు పేలుళ్ల వెనుక టిటిపి



విశ్లేషకులు అంటున్నారు.

గత యేడాది పోల్చితే ఈ యేడాది ప్రథమార్థంలోనే దాదాపు 80 శాతం దాడులు పెరిగినట్టు పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాన్‌ఫ్లిక్ట్ అండ్ సెక్యూరిటీ... హస్తం ఉంది. సెప్టెంబరులో దేశీయ పర్యాటకులకు ప్రసిద్ధి చెందిన చిత్రాల్‌లో వందలాది టిటిపి ఉగ్రవాదుల దాడిలో నలుగురు సైనికులు మరణించారని ఇస్లామాబాద్ తెలిపింది.



# శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠకు 60 గంటలపాటు పూజలు

**లక్నో, డిసెంబర్ 12:** అయోధ్యలో శ్రీరాముడు కొలువుదీరడానికి ఇక 40 రోజులు మాత్రమే ఉంది. ప్రధాని నరేంద్ర మోడీ 2024 జనవరి 22న శ్రీరాముని విగ్రహానికి ప్రాణప్రతిష్ట చేయనున్నారు. కాశీ పండితులు లక్ష్మీకాంత దీక్షిత్ నేతృత్వంలో 121 మందికిపైగా వేద పండితుల బృందం జనవరి 16 నుండి 22 వరకు రామాలయంలో పూజలు నిర్వహించనున్నారు. శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్టకు ముందు యాగంతో పాటు నాలుగు వేదాల పఠనం ఇలా మొత్తం 60 గంటలపాటు వివిధ పూజాది కార్యక్రమాలు జరగనున్నాయి. శ్రీరామునికి 56 రకాల ప్రసాదాలు సమర్పించిన తర్వాత ప్రధాని మోడీ శ్రీరామునికి ఘనమైన హారతినిస్తారు. జనవరి 17న ఉదయం ఎనిమిది గంటలకు ప్రాణ ప్రతిష్టా కార్యక్రమం ప్రారంభమై, మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగనుంది. అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు వివిధ పూజలు తిరిగి ప్రారంభమై రాత్రి 9.30 గంటల వరకు కొనసాగనున్నాయి. అంటే జనవరి 16 నుండి 22 వరకు ప్రతిరోజు దాదాపు 10 నుండి 12 గంటలపాటు రామాలయంలో పూజలు జరగనున్నాయి. జనవరి 22న బాల శ్రీరాముడు గర్భగుడిలో కొలువుదీర నున్నాడు. ఈ పూజాదికాల కోసం ఆలయ ప్రాంగణంలో పలు మండపాలు, హోమగుండాలు ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌కు చెందిన సాయుధ బృందం అయోధ్యలో త్వరలో ప్రారంభం కానున్న అంతర్జాతీయ విమానాశ్రయానికి భద్రతను అందించనుంది. డిసెంబర్ నెలాఖరు లోగా విమానాశ్రయం మొదటి దశ పూర్తవుతుంది. అనంతరం ప్రధాని నరేంద్రమోడీ ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నారు.

# ఒమర్ అబ్దుల్లాకు షాక్


## విడాకుల పిటిషన్ కొట్టివేసిన ఢిల్లీ హైకోర్ట్



**శ్రీనగర్, డిసెంబర్ 12:** తనకు విడాకులు కావాలంటూ కోర్టుకెక్కిన నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు, జమ్మూకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన విజ్ఞప్తిని ఢిల్లీ హైకోర్టు కొట్టేసింది. ఈ కేసులో కింది ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఒమర్ అబ్దుల్లాపై ఆయన భార్య పాయల్ అబ్దుల్లా చూపిన క్రూరత్వం ఏమీ లేదని, దీంతో వారికి విడాకులు ఇవ్వడం కుదరదని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తున్నట్లు ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. ఒమర్ అబ్దుల్లా దాఖలు చేసిన పిటిషన్‌లో తన భార్య ఆయనపై క్రూరంగా ప్రవర్తించింది అనడానికి ఎలాంటి స్పష్టమైన ఆరోపణలు లేవని ఢిల్లీ హైకోర్టు అభిప్రాయపడింది. దీంతోపాటు కింది కోర్టు ఇచ్చిన తీర్పుపై వేసిన అప్పీల్ పిటిషన్‌లో కూడా ఎలాంటి మెరిట్స్ లేవని పేర్కొంది. దీంతో విడాకులు మంజూరు చేయాలంటూ ఒమర్ అబ్దుల్లా వేసిన అప్పీల్ పిటిషన్‌లో కూడా ఎలాంటి మెరిట్స్ లేవని పేర్కొంది. దీంతో విడాకులు మంజూరు చేయాలంటూ ఒమర్ అబ్దుల్లా వేసిన ఈ అప్పీల్‌ను డిస్మిస్ చేస్తున్నామని జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ, జస్టిస్ వికాస్ మహాజన్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు ద్వి సభ్య ధర్మాసనం తీర్పు వెలువరించింది. గత కొంతకాలంగా ఒమర్ అబ్దుల్లా, ఆయన భార్య పాయల్ అబ్దుల్లా మనస్పర్థలు చెలరేగడంతో వారు ప్రస్తుతం విడివిడిగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఒమర్ అబ్దుల్లా తమకు విడాకులు మంజూరు చేయాలని కోరుతూ కోర్టుకెక్కారు. అయితే పాయల్ అబ్దుల్లా రాజస్థాన్ కాంగ్రెస్ అగ్రనేత సచిన్ పైలట్ సోదరి కావడం గమనార్హం. మరోవైపు జమ్మూకాశ్మీర్ మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లా కుమార్తె, ఒమర్ అబ్దుల్లా సోదరి అయిన సారా అబ్దుల్లాను సచిన్ పైలట్ ప్రేమ వివాహం చేసుకోవడం మరో విశేషం.

అయితే సచిన్ పైలట్, సారా అబ్దుల్లా కూడా విడాకులు తీసుకున్నట్లు ఇటీవలే తెలిసింది. రాజస్థాన్ ఎన్నికల సందర్భంగా సచిన్ పైలట్ దాఖలు చేసిన నామినేషన్ పత్రాల్లో ఈ విషయం వెల్లడైంది. ఎన్నికల అఫిడవిట్‌లో లైఫ్ పార్ట్‌నర్ గురించి వివరాలు అడిగిన స్థానంలో డైవర్స్‌డ్ అని సచిన్ పైలట్ పేర్కొన డంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అయితే సచిన్ పైలట్, సారా అబ్దుల్లా ఎప్పుడు విడిపోయారు అనేది మాత్రం తెలియరాలేదు. 46 యేళ్ల సచిన్ పైలట్ తన భార్య నుంచి విడిపోయిన విషయాన్ని ఇప్పటివరకు బహిరంగంగా వెల్లడించలేదు.

# వివేక్ రామస్వామిని చంపేస్తానని బెదిరింపులు



**వాషింగ్టన్, డిసెంబరు 12:** రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ఉన్న వివేక్ రామస్వామికి బెదిరింపులు వచ్చాయి. ఓటర్ నోటిఫికేషన్‌కు ప్రతిస్పందనగా ఓ వ్యక్తి వివేక్‌ను చంపేస్తానంటూ సందేశం పంపాడు. అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ఉన్న వివేక్ ప్రచారంలో భాగంగా రాబోయే ఈవెంట్ల సమాచారం గురించి ఓటర్లకు నోటిఫికేషన్లను పంపించారు. దీనికి వచ్చిన స్పందనల్లో ఓ వ్యక్తి వివేక్‌ను చంపేస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. రాబోయే ఈవెంట్లు తనకు మంచి అవకాశాన్ని కల్పించబోతున్నాయని, ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రతి ఒక్కరినీ చంపుతానంటూ సందేశం పంపాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు న్యూహాంప్‌షైర్‌లోని డోవర్ నుంచి ఈ సందేశాలు వచ్చినట్లు గుర్తించారు. టైలర్ ఆండర్సన్ అనే వ్యక్తి ఈ బెదిరింపు సందేశాలు పంపినట్లు గుర్తించి అరెస్టు చేసినట్లు ఎఫ్‌బిఐ అఫిడవిట్‌లో వెల్లడించింది. నిందితుడిపై నేరం రుజువైతే, ఐదేళ్ల జైలు శిక్షతో పాటు 2.50 లక్షల డాలర్ల జరిమానా పడే అవకాశం ఉంది. తనకు బెదిరింపులు రావడంపై రామస్వామి స్పందించారు. 'బెదిరింపు సందేశాలకు వేగంగా స్పందించి నిందితుడిని అరెస్టు చేసినందుకు దర్యాప్తు సంస్థలకు నా కృతజ్ఞతలు. నా చుట్టూ ఉండి నన్ను రక్షించిన నా బృందాలకు ధన్యవాదాలు' అని తెలిపారు. ఇదిలా ఉండగా, రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారతీయ అమెరికన్లు నిక్కీ హేలీ, వివేక్ రామస్వామితో పాటు ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిశాంటిస్, న్యూజెర్సీ మాజీ గవర్నర్ క్రిస్ క్రిస్టీలు పోటీ పడుతున్నారు. ఈ రేసులో 60శాతం రిపబ్లికన్ ఓటర్ల మద్దతుతో డొనాల్డ్ ట్రంప్ అగ్రగామిగా ఉన్నారు. రెండో స్థానంలో వివేక్ రామస్వామి కొనసాగుతున్నారు.

# ప్రజలరాకుమారి..రాజస్థాన్ డిప్యూటీ సిఎంగా దియాకుమారి



**జైపూర్, డిసెంబరు 12:** రాజస్థాన్ సీఎం పదవికి పోటీపడిన ప్రజలయువరాణి దియాకుమారికి డిప్యూటి ముఖ్యమంత్రిపదవి లభించింది. అలాగే రాజస్థాన్‌లోనిఎస్సీ కులాల్లోబలమైన నేతగా ఉన్న ప్రేమ్‌చంద్ బైర్వాను కూడా రెండవ డిప్యూటి సిఎంగా బిజెపి హైకమాండ్ ఎంపికచేసింది. దియాకుమారి పాత జైపూర్ రాజకుటుంబానికి చెందినవారే. ఎంపిగా రాజ్‌సమంద్ నుంచి ఎన్నికయ్యారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో విద్యాధర్‌నగర్ నియోజకవర్గంనుంచి పోటీచేయాలని బిజెపి హైకమాండ్ ఆదేశించింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన సీతారామ్ అగర్వాల్ 71 వేల ఓట్ల మెజార్టీతో ఓడించారు. జైపూర్ సంస్థానంలో చివరి రాజుగా పాలించిన రెండవ మాన్‌సింగ్ మనుమరాలిగా దియాకుమారికి పేరుంది. దియాకుమారి కూడా ఓట్లను అభ్యర్థించే సమయంలో జైపూర్ కుమార్తెను గెలిపించండి అనే విజ్ఞప్తి చేసారు. రాజకుటుంబంనుంచి వచ్చిన ఆమెతన నియోజకవర్గ వీధులన్నీ కలియతిరిగి ఓటర్లను అభ్యర్థించడంతో ఆమె ఎక్కువగా ఓటర్లను ఆకర్షించారు. అదే ఆమె మెజార్టీకి కారణం అయింది. 2013లో బిజెపిలో చేరిన దియాకుమారి వరుసగా మూడుసార్లు ఎన్నికయ్యారు. సవాయ్ మాధోపూర్ నియోజకవర్గం నుంచే 2013లో ఎన్నికయ్యారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కూడా గెలిచారు. రాజ్‌సమంద్‌నుంచి ఆమె ఇపుడు ఎంపి కూడా అయితే ఇపుడు రాజీనామా చేయాల్సి వస్తోంది. 52 ఏళ్ల దియాకుమారి తన ప్రచారంలో పర్యావరణం, విద్య, ఆరోగ్యం, మహిళాసాధికారత తను సాధిస్తానని హామీలిచ్చారు. 2019లో ఆమె ప్రభుత్వ పరిధిలోనినేషనల్ టైగర్ కన్సర్వేషన్ అథారిటీకి కూడా సభ్యురాలిగా ఉన్నారుఏ. ఇక ఎస్సీ వర్గాల ఎమ్మెల్యేగా ఉన్న ప్రేమ్‌చంద్ బైర్వాదుదు అసెంబ్లీ స్థానంనుంచి ఎన్నికయానయరు. నవంబరులో జరిగిన ఎన్నికల్లో ఆయన 35 వేల ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్‌కు చెందిన బాబూలాల్ నాగర్‌పై గెలిచారు. కులాలను సమన్వయం చేసేందుకే బైర్వా పేరును బిజెపి హైకమాండ్ ఎంపికచేసిందని తెలుస్తోంది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా బ్రాహ్మణ వర్గంనుంచి రాజ్‌పుత్‌గా డిప్యూటి సిఎం, ఎస్సీలకు డిప్యూటిసిఎంను ఎంపిక చేయడం వెనుక కులాల సమీకరణాలేనని తెలుస్తోంది. బైర్వా కులస్తులు సహజంగానే కాంగ్రెస్ ఓటర్లు. ప్రేమ్‌చంద్ బైర్వా పేరును ఎంపిక చేయడం వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు బ్యాంకు కూడగట్టడానికేనని తెలుస్తోంది.

### ప్రైవేటు సంస్థల నుంచి అవార్డులు..

# ఉద్యోగులకు కేంద్రం కొత్త రూల్స్



**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** ప్రైవేట్ సంస్థల నుంచి అవార్డులు అందుకునే విషయంలో ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. వాటిని అంగీకరించే ముందు సంబంధిత అధికారుల నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవలని స్పష్టం చేసింది. ఈ మేరకు అన్ని కేంద్ర ప్రభుత్వ విభాగాలకు కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. 'ప్రైవేట్ సంస్థలు ఇచ్చే అవార్డులు స్వీకరించే ముందు ప్రభుత్వ ఉద్యోగులు సంబంధిత అధికారుల ముందస్తు అనుమతి తీసుకోవాలి. సదరు ఉద్యోగి పనిచేస్తున్న మంత్రిత్వ శాఖ లేదా విభాగం సెక్రటరీ నుంచి ఈ అనుమతులు పొందాలి. ఇక ప్రభుత్వ కార్యదర్శులు, సెక్రటరీ ర్యాంక్ అధికారులు ఈ అవార్డులు స్వీకరించాలంటే, కేబినెట్ సెక్రటరీ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి'అని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే ప్రభుత్వ ఉద్యోగులు ప్రైవేట్ సంస్థల నుంచి అవార్డులు స్వీకరించేందుకు అధికారులు అనుమతులివ్వాలని సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అంతేకాకుండా ఈ అవార్డులు నగదు లేదా ఇతర సదుపాయాల రూపంలో ఉండకూడదని స్పష్టం చేసింది. 1964 నాటి కేంద్ర సివిల్ సర్వీసెస్ నిబంధనల ప్రకారం, ఏ ప్రభుత్వ ఉద్యోగి ప్రైవేటు వ్యక్తుల నుంచి అవార్డులు తీసుకోకూడదు. ఆ ఉద్యోగి గౌరవార్థం జరిగే ప్రైవేటు కార్యక్రమాలకు హాజరుకాకూడదు. అయితే ఈ నిబంధనలను ఆ తర్వాత పలుమార్లు మార్చారు. చివరిసారిగా 2000 సంవత్సరంలో దీనిపై ఉత్తర్వులు జారీచేస్తూ, ప్రైవేట్ సంస్థలు, ట్రస్ట్‌లు ఇచ్చే ద్రవ్య ప్రయోజనాల అవార్డులను తీసుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు అనుమతి లేదు అని స్పష్టం చేశారు. అయితే ఈ నిబంధనలను ఉద్యోగులు సరిగా పాటించకపోవడంతో తాజాగా కేంద్రం కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. వీటిని ఉద్యోగులంతా తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేసింది.

# ఇది కాంగ్రెస్ మనీ హైస్ట్: 351 కోట్లపై మోడీ ఆగ్రహం



**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** జార్ఖండ్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపి ధీరజ్‌సాహుకు సంబంధించిన కార్యాలయాలపై ఆదాయపు పన్నుశాఖ అధికారులు జరిపిన దాడుల్లో ఇప్పటివరకూ 351కోట్ల విలువైన నగదు లభించడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అలాగే సుమారు మూడు కిలోల బంగారు ఆభరణాలను కూడా అధికారులు స్వాధీనంచేసుకున్నట్లు తెలిసిందే. దీనితో తమకు సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ చెపుతున్నా ఆ పార్టీపై విమర్శలు ఎక్కడా తగ్గలేదు. తాజాగా ప్రధానిమోడీ హస్తం పార్టీపై ట్విట్టర్‌లో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఉండగా మనీహైస్ట్ (పాపులర్‌సిరీస్)అవసరం ఎంరికి ఉందన్నారు. 70 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ లూటీ కొనసాగుతుంటే భారత్‌లైమనీహైస్ట్ లాంటికల్పిత స్టోరీలు ఎవరికి కావాలి అని మోడీ ట్వీట్‌చేసారు. అలాగే కాంగ్రెస్ సమర్పిస్తున్న మనీ హైస్ట్‌పేరిట బిజెపి షేర్‌చేసిన విడియోను జతచేసారు. ఇదివరకూ కూడా సాహు వ్యవహారంపై మోడీ స్పందించారు. ప్రజలనుంచి దోచుకున్న సొమ్మును ప్రతిరూపాయినీ వెనక్కి రప్పిస్తామని ఇది మోడీ హామీ అని ట్వీట్‌చేసారు. కాగా మనీహైస్ట్ సిరీస్‌కు విపరీతమైన క్రేజ్ ఉంది. బ్యాంక్ దోపిడీల నేపథ్యంలో థ్రిల్లింగ్‌గా సాగే వెబ్‌సిరీస్ ఇది. సాహు కంపెనీలో భారీ నగదు లభ్యమైన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆయన నుంచి వివరణకోరింది. అది ఆయన ప్రైవేటు వ్యవహారమని, పార్టీతో సంబంధం లేదని తెలిపింది. అయితే ఆయన కాంగ్రెస్ ఎంపి అయినందున అంతమొత్తం ఎలా వచ్చిందో అధికారిక ప్రకటన చేయాల్సి ఉందని ఆదేశించింది.

# చరిత్ర తెలియక..దాన్ని తిరగరాస్తున్నారు: అమిత్‌షాకు రాహుల్ కౌంటర్



**న్యూఢిల్లీ,డిసెంబర్12:** దేశ తొలిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను ఉద్దేశించి కేంద్రమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు.జమ్మూకశ్మీర్‌కు సంబంధించి రెండు కీలక బిల్లులను రాజ్యసభ ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ బిల్లులపై చర్చ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్‌షా మాట్లాడుతూ గత కాంగ్రెస్ పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కేవలం ఒకే వ్యక్తి పొరపాటు వల్ల భారత్‌లో జమ్మూకశ్మీర్ భాగం కావడం ఆలస్యమైందంటూ పరోక్షంగా జవహర్‌లాల్ నెహ్రూను ఉద్దేశించి అన్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ భగ్గుమంది. దీనిపై హస్తంపార్టీ నేత రాహుల్ గాంధీ స్పందించారు. మంగళవారం పార్లమెంట్ సమావేశాలకు హాజరైన అమిత్‌షా వ్యాఖ్యలపై మండిపడ్డారు. పండిత్ నెహ్రూజీ తన జీవితాన్ని ఈ దేశానికి అంకితమిచ్చారు. దేశ ప్రజలకోసం ఏళ్లతరబడి జైల్లో ఉన్నారు. అమిత్‌జీకి చరిత్ర తెలియదు. అందుకే పదే పదే దాన్ని తిరగరాస్తూనే ఉన్నారు' అని రాహుల్ దుయ్యబట్టారు. దేశంలో నెలకొన్న ప్రధాన సమస్యల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే బీజేపీ ఇలాంటి ఆరోపణలు చేస్తోందని ఆయన అన్నారు. కుల గణన, నిరుద్యోగం, దేశంలోని ధనమంతా ఎవరిచేతుల్లో ఉంది. ఇవన్నీ ప్రధాన అంశాలు. వీటిపై చర్చించేందుకు బీజేపీ భయపడుతోంది. అందుకే వీటి నుంచి పారిపోతోంద్ని అని రాహుల్ ఎద్దేవా చేశారు. జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లును, జమ్మూకశ్మీర్ రిజర్వేషన్ బిల్లును రాజ్యసభ దాదాపు నాలుగు గంటల చర్చ తర్వాత ఆమోదించింది. ఈ రెండిటినీ లోక్‌సభ గతవారమే ఆమోదించింది. రాష్ట్రపతి ఆమోదంతో ఈ బిల్లులు చట్టంగా మారనున్నాయి. కశ్మీరీ శరణార్థుల నుంచి ఇద్దరిని, పాక్ ఆక్రమిత కశ్మీర్ నిర్వాసితుల నుంచి ఒకరిని శాసన సభకు నామినేట్ చేసేందుకు కొన్ని వర్గాలకు రిజర్వేషన్ ఇచ్చేందుకు ఈ బిల్లులు వీలు కల్పిస్తాయి.

# సిఇసి,ఇసిల హోదాలు యధాతథం

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** కేంద్రప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించి తీసుకొచ్చిన బిల్లులో కేంద్రం కీలకమార్పులుచేసినట్లు తెలుస్తోంది. గతంలో మాదిరిగానే సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో సమానంగా సిఇసి ఇతర ఎన్నికల కమిషనర్ల హోదాను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. విపక్షాలు, మాజీ సిఇసిలనుంచి వచ్చిన ఆందోళనల నేపథ్యంలో కేంద్రం ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇసిల నియామకాలకు సంబంధించి కేంద్రం ఇటీవలప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక షరతులు, పదవీకాలం బిల్లు 2023ను ఈ ఏడాది ఆగస్టులో రాజ్యసభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇందులో ఎన్నికల కమిషనర్ల హోదాలో మార్పులుచేసింది. ప్రస్తుతం సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో సమానంగా సిఇసి, ఇసిల హోదా ఉండగా ప్రతిపాదిత బిల్లులో దాన్ని మార్చింది. వీరికి కేబినెట్ సెక్రటరీలతో సమాన హోదాను ఇస్తామని బిల్లులో వెల్లడించింది. దీనితో ఈమార్పును విపక్ష నాయకులు కొందరు మాజీ సిఇసిలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈనిర్ణయం ఎన్నికల కమిషన్ స్వతంత్రతను దెబ్బతీసినట్లేనని ఆరోపించారు. అందువల్లనే తాజాగా బిల్లులో కేంద్రం కొన్ని సవరణలు చేసింది. సిఇసి ఇతర కమిషనర్లకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో సమానంగా వేతనాలు చెల్లించాలి అని నిర్ణయించారు. ఈ సవరణతో సిఇసి, ఈసీలు పదవుల్లో ఉండగా వారిపై ఎలాంటి సివిల్,క్రిమినల్‌చర్యలు చేపట్టేందుకు వీలుండదు. ఈ బిల్లులోమరో కీలక అంశం కేంద్రప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ నియామకాలు ఎంపికకమిటీల్లో భారత ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్ర మంత్రిని తీసుకురావడం ఎన్నికల కమిషనర్ల నియామకాలపై పార్లమెంటులో చట్టం చేసేవరకూ ప్రధానమంత్రి నేతృత్వంలో లోక్‌సభలో విపక్షనేత సిజైని

### వివాదస్పదమైన ఈ బిల్లులో కేంద్రం కీలకమార్పులు



కలిసి ఈనియామకాలు చేయాలని సుప్రీంకోర్టు మార్చిలో తీర్పునిచ్చింది. అయితే తాజా బిల్లు ప్రకారం ఈ నియామకాల కోసం ప్రధాని నేతృత్వంలో త్రిసభ్య సంఘం ఏర్పాటు వుతుంది. దీనిలో లోక్‌సభ విపక్ష నేత ప్రధానినియమించే ఒక కేబినెట్‌మంత్రి సభ్యులుగా ఉంటారు. ఈ ప్రతిపాదిత కమిటీపైనా విపక్షాలు తీవ్ర అభ్యంతరం చెప్పాయి.అయితే దీనిలో కేంద్రం ఎలాంటి మార్పులు తీసుకురాలేదు. ఈబిల్లును ఆగస్టులోనే రాజ్యసభలో ప్రవేశపెట్టగా అప్పుడు దీనిపై ఎలాంటి చర్చజరగలేదు. తర్వాత సెప్టెంబరులో జరిగిన ప్రత్యేక సమావేశాల్లో బిల్లును తీసుకురావాలని భావించినా అదిసాధ్యపడలేదు.తాజాగా సవరణలతో కూడిన బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు.

# ప్రభుత్వాన్ని కూలగొట్టాలని చూస్తున్న బిజెపి, బిఆర్ఎస్



మంగళవారం డిజిపి రవిగుప్తాకు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నేతలు

## ● డిజిపి రవిగుప్తాకు కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** కేంద్రంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూలగొట్టాలని చూస్తున్నాయని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. ఈ మేరకు డిజిపి రవి గుప్తాను కలిసి ఫిర్యాదు చేశారు. అంతకుముందు గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పిసిసి జనరల్ సెక్రటరీలు కైలాష్ నేత, చారుకొండ వెంకటేష్, మధుసూదన్‌రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా కైలాష్‌నేత మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 100 గంటలు కాలేదు, ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేంద్రంలా బిఆర్ఎస్ పనిచేస్తుంద న్నారు.

ప్రభుత్వం ఏర్పడగానే ఉచిత బస్సు, ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు చేసామన్నారు. పేదలరక్తం తాగే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రజలు తీర్పును అగౌరవ పరుస్తున్నారన్నారు. మాకు ఇంకా ఐదు సంవత్సరాలు ఉందన్నారు. కాళేశ్వ రం, ధరణి, ఇంటర్ బోర్డు ప్రశ్నాపత్రాల కుంభకోణం తదితర బయటకు వస్తాయని భయంతో మాట్లాడుతున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు, కెప పాల్‌కే మద్యే పోటీ ఉంటుందన్నారు. పిసిసి జనరల్ సెక్రటరీ చారుకొండ వెంకటేష్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంపై కూల్చేందుకు పెద్ద కుట్ర జరుగుతుందన్నారు. కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డిమీద క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. ముఖ్యమంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కుటుంబ పాలనపై విరక్తి చెందే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చారన్నారు. కెసిఆర్ గడిలను ముళ్ల కంచెలను తీసివేస్తే ప్రజలు ప్రజావాణి కోసం తరలివస్తున్నారన్నారు. జైలుకుపోతామన్న భయం పట్టుకుందన్నారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిపెడుతుందన్నారు. పిసిసి జనరల్ సెక్రటరీ మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కోరుకున్న కాంగ్రెస్ పాలన అన్నారు. ఆరు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేస్తామని ప్రజలు మాకు అవకాశం ఇచ్చారన్నారు. 100 గంటల నుంచి మా ప్రభుత్వం ప్రజావాణి పేరుతో ప్రజా సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని పడగొట్టడం ఎవరి తరం కాదన్నారు. బిఆర్ఎస్ అవినీతి ప్రజలు గమనిస్తున్నారన్నారు.

# కిందికోర్టుల్లో కేసుల వివరాలు తెలుసుకోవడం ఇక సులభం

### అందుబాటులోకి వెబ్‌పోర్టల్

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** కింది కోర్టుల్లో కేసుల వివరాలు, లిస్ట్ అయిన కేసుల వివరాలు తెలుసుకోవడం ఇక సులభం..దీని కోసం ప్రత్యేకంగా వెబ్ పోర్టల్‌ను హైకోర్టు అందుబాటులోకి తీసుకువచ్చింది. మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులు, సబ్ కోర్టులు, జిల్లాకోర్టుల స్టాటిస్టిక్స్‌ను ఈ వెబ్‌సైట్‌లోకి వెళ్లి తెలుసుకోవచ్చు. పెండింగ్ కేసులు, తీర్పులు, వాయిదాలు, కోర్టు నడుస్తున్నప్పుడు కేసుల వివరాలను టిఎస్ హెచ్‌సి. గవ్.ఇన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి జస్టిస్ క్లాక్.ఇ-కోర్ట్స్‌లోని వెళ్లి తెలుసుకునే వీలుంది. జస్టిస్‌క్లాక్ ఫర్ డిస్ట్రిక్ట్ జ్యూడీషియరీ ఆఫ్ తెలంగాణగా నామకరణం చేశారు. గడచిన 30 సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా చిన్నా, పెద్ద పెండింగ్ కేసులు 9,17, 126 కాగా మంగళవారం 3,20,024 కేసులు విచారణకు వచ్చాయి.




హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో సమావేశమైన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

# వైద్య కళాశాల నిర్మాణానికి హుస్నాబాద్‌లో స్థలపరిశీలన

### ● మున్సిపల్ శాఖ పనితీరు, ఆస్పత్రిని తనిఖీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**హుస్నాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో వైద్యకళాశాల నిర్మాణానికి స్థలపరిశీలన కొనసాగుతోందని రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ప్రకటించారు. మంగళవారం ఆయన హుస్నాబాద్‌లో చాలా బిజీబిజీగా గడిపారు. ఉదయం మార్నింగ్ వాక్‌లో పట్టణవాసులను ఆత్మీయ పలకరింపులతో మొదలైన ఆయన దినచర్య పట్టణంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలనతోపాటు మునిస్సపల్ శాఖల పనితీరుపై సమీక్ష చేశారు.

ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులను పరామర్శించాక మున్సిపల్ విభాగంలోని పట్టణవార్డుల్లో పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ మున్సి పాలిటీ అభివృద్ధిపై అధికారులు, వార్డు కౌన్సిలర్లతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. తాను ఎంపిగా ఉన్న కాలంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలను ఏర్పాటు చేశామని వివరించారు. హుస్నాబాద్‌లో కేంద్రీయ విద్యాలయం కోసం ప్రయత్నాలను చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులను పరామర్శించారు. హుస్నాబాద్‌లో జ్యోతిబా ఫూలే గురుకుల పాఠశాలను మంజూరు చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ నేతృత్వంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించి విజ్ఞప్తి చేశారు.

# భద్రాద్రి జిల్లాలో ఘరానా మోసం

### గొర్రెల వ్యాపారులను బురిడీ కొట్టించిన వైనం

### రూ.2 కోట్లు ఎరగా చూపించి రూ.40 లక్షలు తస్కరణ

**కొత్తగూడెం క్రైం, డిసెంబరు 12, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ప్రతీ ఆదివారం జరిగే వారాంతపు సంతలో కేటుగాళ్లు గొర్రెల వ్యాపారులను బురిడీ కొట్టించి రూ.40 లక్షలు తస్కరించారు... ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి... సూర్యాపేట జిల్లా మిర్యాల గ్రామానికి చెందిన బోయిన బచ్చయ్య తండ్రి లింగయ్య (గొర్రెల వ్యాపారి)తో పాటు అతని బందువులు ముగ్గురు వ్యక్తులు సంతలో గొర్రెలను విక్రయించేందుకు సంతకు రాగా కేటుగాళ్లు వారిని బురిడీ కొట్టించి వారి వద్ద ఉన్న గొర్రెలను తమకు ఇస్తే మా గ్రామానికి వచ్చిన తర్వాత కొంత డబ్బును అధనంగా ఇస్తామని నమ్మబలికించి అట్టి గొర్రెలను కొనుగోలు చేస్తారు.. కేటుగాళ్లు గొర్రెలతో పాటుగా ఆ ముగ్గురిని జిల్లాలోని యర్రగుంట అటవీ ప్రాంతానికి తీసుకొచ్చి భూమిలో దాచి పెట్టిన డబ్బును వ్యాపారస్తులకు చూపించి ఆ డబ్బులో కొంత వరకు తీసుకొని మిగిలిన డబ్బును ఆన్‌లైన్ ద్వారా నగదును చెల్లించమని కోరగా అట్టి వ్యాపారస్తులు చెల్లించారు. ఇంతటి వరకు సజావుగానే ఉన్న ఈ కేటుగాళ్లు మళ్లీ వారికి ఫోన్ చేసి మాకు రూ.2 కోట్ల నగదు దొరికిందని, ఆ డబ్బును తీసుకున్నప్పుడు మాలో ఒకడికి దెబ్బలు తగిలాయి. ఆ డబ్బులు మేం ముట్టకూడదని చెప్పారు. బయటి వారు ఎవరైనా తీసుకొవచ్చని అంటే ఆ డబ్బులు మీకు ఇస్తున్నాం. ఆ డబ్బులు మాకు అవసరం లేదు. దానివల్లే మాకు ఇబ్బందులు వస్తున్నాయి. మీరు రూ.50 లక్షలు ఇచ్చి ఆ డబ్బులు తీసుకెళ్లండి అంటూ నమ్మబలికారు.

మావద్ద రెండు కోట్ల రూపాయల డబ్బు ఉందని, మాకు రూ.40 లక్షలు చెల్లించి ఆ డబ్బులు మీరు తీసుకెళ్లండి అని ఆ వ్యాపారస్తులకు చెప్పడంతో వారు ఆశపడి ఇంట్లో ఉన్న బంగారం బ్యాంకులో తాటకట్టు పెట్టి మరి కొంత నగదును అప్పు తెచ్చి రూ.40 లక్షలు సిద్దంగా ఉన్నాయని కేటుగాళ్లకు సమాచారం ఇచ్చారు. అదే అదునుగా భావించిన కేటుగాళ్లు ఒక సమయమును చెప్పి ఆ రోజు రమ్మని నమ్మబలికించారు. ఆ గొర్రెల వ్యాపారస్తులు వచ్చే సరికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం అటవీ ప్రాంతంలో పక్కా ప్లాన్ వేసుకొని డబ్బులు మాదిరిగానే తెల్ల కాగితాలను కట్టలు కట్టలుగా పేర్చి బస్తాలు కట్టిపెట్టి ఆ బస్తాలు రెండు కోట్ల రూపాయలు ఉన్నాయని మాయమాటలు చెప్పి ఆ వ్యాపారస్తుల దగ్గర రూ.40 లక్షల నగదును తీసుకొని ఆ కట్టల బస్తాను వ్యాపారస్తుల కారులో వేసి కేటుగాళ్లు వెళ్లిపోయారు. కొంత దూరం వెళ్లిన తర్వాత ఆ బస్తాలో మూట విప్పి వ్యాపారస్తులు చూడగా ఖాళీ తెల్లని కాగితాల కట్టలు దర్శనం ఇవ్వడంతో మోసపోయామని గ్రహించి లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటికే వ్యాపారస్తులు రహస్యంగా సెల్‌ఫోన్ కెమేరాలలో అక్కడ జరిగిన సన్నివేశాన్ని వీడియోలో రికార్డు చేయడంతో ఆ వీడియోని పోలీసులు చూపించడం, వీడియోలో ఉన్న వ్యక్తులు జిల్లాలోని బూర్గంపాడు మండలం నాగిరెపేట గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కాగా, మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన మరో వ్యక్తిగా గుర్తించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో డీఎస్పీ, సీఐ, ఎస్సైలు తమ బృందాలతో కేటుగాళ్లను అదుపులోకి తీసుకునేందుకు వారి గ్రామాలకు వెళ్లే సరికి వారు పరారీలో ఉండగా వారిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు వివిధ బృందాలుగా విడిపోయినట్లు సమాచారం.

# మంత్రి కోమటిరెడ్డి వాఖ్యల్ని ఖండిస్తున్నా: గొట్టిముక్కల



గొట్టిముక్కల పాండురంగారావు

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలువడానికి వెళితే, కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వక పోగా, సినిమా పరిశ్రమ నుంచి తనను కలువడానికి రాలేదని చెప్పడంలో వాస్తవం లేదని తెలంగాణ స్టేట్ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గొట్టిముక్కల పాండురంగారావు తెలి పారు. ఈనెల 10వ తేదీన తెలంగాణ స్టేట్ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ తరపున కార్యదర్శితోపాటు ఆరుగురు ప్రతినిధులు సచివాలయానికి వెళ్ళి మంత్రిని కలువడానికి వెళితే, అపాయింట్‌మెంట్ ఇవ్వక పోవడంతో నిరాశతో వెళ్ళిపోయినట్లు తెలిపారు. కొత్తగా పదవీ బాధ్యతలు చేపట్టిన మ ంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలుపడానికి వెళితే అపాయింట్ మెంట్ ఇవ్వని మంత్రి, సినిమా పరిశ్రమ నుంచి తనను కలువడానికి రాలేదని మంత్రి వ్యాఖ్యా నించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సినిమా పరిశ్రమ అభివృద్ధికి చొరవ చూపాలని గొట్టిముక్కల పాండురంగారావు కోరారు.

# 14 నుంచి టిఎస్‌సెట్ అర్హుల సర్టిఫికెట్ వెరిఫికేషన్

### సెట్ మెంబర్ సెక్రటరీ మురళీకృష్ణ

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి, డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్ల నియామకానికి అర్హత పొందడం కోసం నిర్వహించిన తెలంగాణ స్టేట్ సెట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్ సెట్)-2023కి సంబంధించి అర్హత సాధించిన వారికి ఈ నెల 14 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ఈ నెల 17 వరకు కొనసాగించనున్నట్టు సెట్-2023 మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ సి మురళీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ఉస్మానియా యూనివర్సిటీలో పీజీఆర్ఆర్ సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో ఆన్‌లైన్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్, అవసరమైన డాక్యుమెంట్ల వివరాలను సెట్ టీఎస్ సెట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. పూర్తి వివరాల కోసం టీఎస్ సెట్ వెబ్‌సైట్‌లో చూడాలని మెంబర్ సెక్రటరీ ప్రకటనలో పేర్కొన్నారు.

# చట్ట సభల్లో ప్రజల గొంతుకనవుతా

## అసమానత్వం ఉన్నంతకాలం పోరాటం తప్పదు : కూనంనేని

## ఖమ్మంలో భారీ విజయోత్సవ ర్యాలీ

**ఖమ్మం, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన లక్షలాది మంది ఉద్యమ పార్టీ తరుపున తాను గెలవాలని కోరుకున్నారని వారి ఆకాంక్షే కొత్తగూడెంలో నా గెలుపు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. చట్ట సభలలో ప్రజా సమస్యలపై వారి గొంతుక వినిపిస్తానన్నారు. మంగళవారం కూనంనేని సాంబశివరావు గెలుపును పురస్కరించుకొని విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక ఎంబి గార్డెన్స్‌లో అభినందన సభ జరిగింది. శ్రీశ్రీ విగ్రహం నుంచి ప్రారంభమైన మోటార్ సైకిల్ ర్యాలీ రోటరీనగర్, ఇల్లందు క్రాస్‌రోడ్డు, జడ్పీ సెంటర్, మయూరిసెంటర్, కొలువ ఒడ్డు, ఎఫ్‌సిఐ బైపాస్ మీదుగా ఎంబి గార్డెన్స్‌కు చేరుకుంది. ర్యాలీ మార్గంలో శ్రీశ్రీ, జ్యోతిరావుపులే, అంబేద్కర్, నల్లమల గిరిప్రసాద్ విగ్రహాలకు కూనంనేని, సిపిఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ పదేళ్ళ టిఆర్ఎస్ పాలన చూసిన తరువాత ఎలాగైనా ఈ దుర్మార్గపు పాలనను అంతం చేయాలని ప్రజలు భావించారన్నారు. కమ్యూనిస్టు పార్టీ భావజాలం అధికంగా ఉన్న ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి ఏకపక్ష విజయం లభించిందన్నారు. కాంగ్రెస్, సిపిఐ పొందికతతో సానుకూల ఫలితాలొచ్చాయన్నారు. ఒక స్థానం తీసుకొని పొత్తు కుదుర్చుకునే విషయంలో కొత తటపటాయించాము కాని కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ అభిమానులు, శ్రేయోభిలాషులు చట్ట సభల్లో కమ్యూనిస్టు గొంతుక కావాలంటే తప్పదని సూచించారని వారి ఆకాంక్షలకనుగుణంగానే ఫలితం వచ్చిందని కూనంనేని తెలిపారు. సిపిఐ సైతం మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని బలపరిచిందని, సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారామ్ ఏచూరి కాంగ్రెస్‌ను బలపరిచే విషయాన్ని బహిరంగానే వెల్లడించారన్నారు. ఓట్లు తగ్గిన భావజాలం పదిలమేనని కమ్యూనిస్టుల శక్తిని మారిన ఎన్నికల రాజకీయాలలో ఓట్లతో పోల్చవద్దని కూనంనేని సూచించారు. కమ్యూనిస్టులెప్పుడు రాజకీయ వృత్తిని పవిత్రంగానే చూస్తారని పదవుల కోసం, ఆర్థిక వ్యవహారాల కోసం రాజకీయాలు చేయరని, ప్రజల పక్షానే రాజకీయాలు చేస్తారన్నారు. రాజకీయాలంటే ఏహ్యాభావం కలుగుతుందన్నారు. అందుకే కమ్యూనిస్టు పార్టీ దామాషా ప్రాతిపదికన ఎన్నికలు జరగాలని డిమాండ్ చేస్తుందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలతో పాటు ప్రజలు ముఖ్యంగా కాంగ్రెస్, టీడీపీ, సీపీఎం, ప్రజాపంథా,టిజెఎస్ పార్టీల కార్యకర్తలు గెలుపు కోసం కృషి చేశారన్నారు. ఈ గెలుపు చీకట్లో వెలుగు



రేఖల వామపక్ష ఉద్యమానికి కనిపించిందని అందుకే సంబురాలు జరుపుకుంటున్నారన్నారు. ప్రజాప్రతినిధిగా కమ్యూనిస్టు పార్టీ శాసనసభ్యునిగా ఎప్పుడు తప్పు చేయనని కూనంనేని స్పష్టం చేశారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. బాధ్యతాయుతమైన విపక్షంగా పనిచేస్తామని, ప్రజల పక్షాన నిలబడతానని కూనంనేని తెలిపారు. కూనంనేనిని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, వివిధ సంఘాలు, సంస్థలు, పలువురు ప్రముఖులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు కూరపాటి వెంకటేశ్వరరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేషన, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### భారీ ర్యాలీ

సాంబశివరావు విజయోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో చేరుకున్న సిపిఐ కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. శ్రీశ్రీ సర్కిల్ నుంచి కాలువ ఒడ్డు వరకు వైరా రోడ్డు మొత్తం అరుణావరణాన్ని పులుముకుంది. ఎటు చూసినా ఎర్రజెండాల రెప రెపలే కనిపించాయి. కార్యకర్తల నినాదాలతో పుర వీధులు ప్రతిధ్వనించాయి. ఇండియన్ లాయర్స్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్, చాంబర్ ఆఫ్ కామర్స్, గ్రానైట్ అసోసియేషన్, కాంగ్రెస్, సిపిఎం, టీడీపీ, వివిధ పార్టీల నేతలు, ప్రైవేట్ విద్యాసంస్థలయాజ మాన్యాలు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీమంత్రి కెటిఆర్ సెటైర్

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** మాజీ మంత్రి కెటిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైర్‌వేస్తూ ట్వీట్ చేశారు. కౌలు రైతులను ఎలా గుర్తిస్తారో, పైసలు ఎట్లా వేస్తారో చూద్దామనుకుంటే ఆరు నెలలు తప్పించుకున్నారుగా అంటూ ఎద్దేవా చేశారు. 22 లక్షల మంది కౌలు రైతులకు పెట్టుబడి లేనట్టేనా యాసంగికి అని విమర్శించారు. మళ్లీ ఒక బహిరంగ లేఖ రాస్తాడా ముఖ్యమంత్రి అంటూ ట్వీట్ చేశారు యాసంగి సీజన్‌కు సంబంధించి రైతుబంధు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలన్నారు. ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా పెట్టుబడి సాయం పం పిణీ చేయలన్నారు.

# బిఆర్ఎస్ నేతలు తొందరపడి మాట్లాడొద్దు

### ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 12:** బిఆర్ఎస్ నేతలు తొందరపడి మాట్లాడొద్దని ఎల్‌బినగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచించారు. కొత్త ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని ఆయన అన్నారు. మంగళవారంనాడు అసెంబ్లీ ప్రాంగణంలో మీడియా ప్రతినిధులతో ఆయన చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు ఒత్తిడి తీసుకొద్దామని ఆయన పేర్కొన్నారు. ఆ తర్వాతే బలమైన ప్రతిపక్షంగా మన గొంతు వినిపిద్దామని చెప్పారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమిని హుందాగా స్వీకరిద్దామని సుధీర్‌రెడ్డి తెలిపారు. కాగా, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల వైపు ఉండాలనే భావజాలంతో తాము పని చేస్తామని సుధీర్‌రెడ్డి అన్నారు.ఒక ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు చేస్తామని తెలిపారు. మరోవైపు తాము పార్టీ మారుతున్నానని వస్తున్న ప్రచారంను ఖండిస్తున్నట్లు సుధీర్‌రెడ్డి చెప్పారు. ఈ వార్తల్లో నిజం లేదని ఆయన అన్నారు. ప్రజాసేవ చేయడానికి పార్టీ మారాల్సిన అవసరం లేదని తెలిపారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎవరూ పార్టీ మారరని సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు.

### పశుసంవర్థక శాఖ ఫైళ్ల చోరీ కేసులో

# ముందస్తు బెయిల్ కోసం హైకోర్టుకు ఒఎస్డీ

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** పశుసంవర్ధక శాఖలో ఫైళ్ల చోరీ కేసుకు సంబంధించి ముందస్తు బెయిల్ కోసం మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ ఒఎస్డీ కల్యాణ్ హైకోర్టును ఆశ్రయించారు. మూడు రోజుల క్రితం పశుసంవర్థక శాఖలో ఫైళ్లు చోరీ అయ్యాయి. అంతేకాకుండా కొన్ని ఫైళ్లను చించివేశారు. దాంతో ఒఎస్డీ కల్యాణ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. పశుసంవర్థక శాఖ కార్యాలయం నుండి పలు కీలకమైన ఫైళ్లను తీసుకెళ్లారని, మిగిలిన ఫైళ్లను చిందరవందరగా పడేశారని ఆరోపిస్తూ పోలీసులు కేసు పెట్టారు.

అంతేకాకుండా కార్యాలయంలో సీసీ టివి కెమరాలను కూడా ధ్వంసం చేశారన్న వాచ్‌మెన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా కల్యాణ్‌తో పాటు, మరో నలుగురిపై కేసులు బనాయించారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో తనను అరెస్ట్ చేసే అవకాశం ఉందంటూ అందుకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఒఎస్డీ కల్యాణ్ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు.

# దశలవారీగా కాంగ్రెస్ ప్రకటించిన హామీలను అమలు చేస్తాం

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్



మంగళవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలను దశల వారీగా అమలు చేస్తామని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చి ఐదురోజులు అవుతుందని, ఈ ఐదు రోజుల ప్రభుత్వ పనితీరుపై రాష్ట్రంలో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆరు గ్యారెంటీలలో రెండింటిని అమలు చేసి, ఇందిరమ్మ రాజ్యానికి శ్రీకారం చుట్టామన్నారు. కాంగ్రెస్ మాట ఇచ్చినట్లు రుణమాఫీ, రైతు బంధు జరుగుతుందన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డ పిల్లర్లు కుంగితే బిఆర్ ఎస్ చర్యలు తీసు కోలేదని, కానీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్వయంగా వెళ్లి పరిశీలించి ప్రజలకు అసలు విషయాలు తెలియ జేస్తారన్నారు. టి ఎస్‌పిఎస్‌సి ప్రక్షాళన చేస్తుందన్నారు. ఐదు రోజుల్లో పాలన స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఫేక్ గ్యారెంటీ కార్డులను దళారులు అమ్ముకుంటున్నారని, దీనిపై కాంగ్రెస్ కార్యకర్తలు దృష్టిసారించాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా 100 రోజుల్లో అమలు చేసి తీరుతామన్నారు.

# అసైన్డ్ భూములపై సర్వహక్కులు కల్పించాలి

### తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** 1977 పివోటి చట్టాన్ని రద్దుచేసి అసైన్డ్ యజమానులకు భూములపై సర్వహక్కులు కల్పించాలని తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈమేరకు మంగళవారం సోమాజీ గూడ ప్రెస్‌క్లబ్‌లో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ల శివయ్య ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించగా దీనికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి అసైన్డ్‌భూముల ఓనర్లు హాజర య్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శివయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్దించిన తర్వాత ప్రభుత్వం దాదాపు 16లక్షల కుటుంబాలకు 24లక్షల అసైన్డ్ భూములను ఇవ్వడం జరిగిందన్నారు. ఈభూములపై యజమానులకు హక్కులు కల్పించాలని గత ప్రభుత్వానికి ఎన్నోసార్లు ఉద్యమాలు, వినతిపత్రాలు ద్వారా విన్నవించి నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా గత ప్రభుత్వం లాండ్ పుల్లింగ్ పేరుతో అసైన్డ్ భూములను తీసుకోవడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతోమంది పేదలకు భూదానోద్యమం ద్వారా భూములకు కేటాయించి ఆదుకుం దన్నారు. కావున ప్రస్తుత ప్రభుత్వం ఈవిషయాన్ని దృష్టిలో పెటున్టకుని ల్యాండ్‌పుల్లింగ్ పేరుతో లాక్కున్న భూములను తిరిగి ఇప్పించడంతో పాటు హక్కులు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ అడ్వైజర్ సుదర్శన్ బాబు, వైస్ ప్రెసిడెంట్ రుద్రం శేఖర్, జనరల్ సెక్రటరీ బింగిరాములు, సర్దార్ శ్యాంపటేల్, మల్లారెడ్డి, నాగేశ్వర్‌రావు, మురళీధర్ దేశ్‌పాండే, సైలేష్‌బాబు, బి.క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న శివయ్య, బింగిరాములు, సుదర్శన్‌బాబు తదితరులు

# సింగరేణి ఆర్థిక పరిస్థితులపై ఆరా?

**పేరుకుపోయిన విద్యుత్ సంస్థల బకాయిలు రూ. 29వేల కోట్లు**

**త్వరలోనే సమీక్ష సమావేశం.. టెన్షన్‌కు గురవుతున్న అధికారులు**

**బంగారు బాతులా వాడుకున్నది అధికారులా? నాయకులా?**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో కొనసాగుతున్న అతి పెద్ద ప్రభుత్వ రంగ పరిశ్రమ అయిన సింగరేణి కాలరీస్ సంస్థకు పేరుకుపోయిన విద్యుత్ సంస్థల వేలాది కోట్ల రూపాయల బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వం ఆరా తీయనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ విషయం ఇప్పటికే కార్మిక వర్గంలో తెలియడంతో విద్యుత్ సంస్థల బకాయిలపై చర్చనీయాంశంగా తయారైంది. ప్రస్తుతం చాలాకాలం తర్వాత సింగరేణి సంస్థలో కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలు జరుగుతున్నందు వల్ల కార్మికులలో ఈ చర్చ హాట్ హాట్‌గా చర్చించుకుంటున్నారు. సింగరేణి కాలరీస్ సంస్థకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాక ముందు అంటే 2014-15 ఆర్థిక సంవత్సరం నాటికి సింగరేణి కాలరీస్ సంస్థ సుమారు 3500 కోట్ల రూపాయలు మిగిలిన ధనంగా ఫిక్స్‌డ్ బాండ్లు, బ్యాంక్ బ్యాలెన్స్ ఉన్నాయని కార్మిక సంఘాల నేతలు, సీనియర్ కార్మికులు అంటున్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చిన రెండు, మూడు సంవత్సరాల కాలం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో కొనసాగుతున్న జెన్‌కో, ట్రాన్స్ కోలాంటి విద్యుత్ సంస్థలకు బకాయిలు పెరిగినట్లు కనబడుతుంది. ఈ బకాయిలు మెల్ల మెల్లగా (15000+12000=29000) కోట్ల రూపాయలకు చేరాయని సింగరేణి సంస్థలోని ప్రముఖ కార్మిక సంఘాల నాయకులు వాపోతున్నారు. ఇటీవల కాలంలో అయితే కార్మికులకు వేతనాలు చెల్లించే సమయం వస్తే సింగరేణి ఉన్నత అధికారులు బకాయిలు వసూలు రాక పోవడంతో బయటకు పోయి అప్పులు తేవాల్సి వస్తుందని అధికారులు బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తుందని ఇక్కడి అధికార వర్గాలలోనూ కార్మిక సంఘాల నాయకులు సైతం బాహాటంగానే అంటున్నారు. జరిగిన బొగ్గు ఉత్పత్తిని సరఫరా చేశారు. అలాగే జైపూర్ పవర్ ప్రాజెక్ట్‌లో జరిగిన విద్యుత్ ఉత్పత్తి సరఫరా చేసినప్పటికీ ఈ రెండు కూడా ప్రభుత్వ ఆధీనంలో కొనసాగుతున్న సంస్థలు అయినందు వలన రెండు సంస్థలు కూడా సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించలేకపోయారని, నూతనంగా రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని కోరనున్నట్లు పలువురు భావిస్తున్నారు. ఈ పెద్ద మొత్తంలో పెరిగిన బకాయిలకు కారకులు ఎవరనేది తెల్చుకోవడానికి ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని తెలుస్తుంది. రాష్ట్రంలో పది సంవత్సరాల తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పటి వరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం జవాబుదారీ తనంగా వ్యవహరించాలని కూడా ప్రస్తుత ప్రభుత్వ అధికారులు, పరిశీలకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి 2015 జనవరి 1వ తేదీ నుంచి సింగరేణి కాలరీస్ సంస్థ చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నది నడిమెట్ల శ్రీధర్ ఉన్నారు. 2015వ సంవత్సరంలో బాధ్యతలుచేపట్టిన శ్రీధర్ వాస్తవానికి 2016 డిసెంబర్ వరకు ఆయన పదవీ కాలం ఉండగా, ఆయనకు ప్రస్తుత ప్రభుత్వం ఎప్పటికప్పుడు పదవీ కాలాన్ని పెంచుతూ వచ్చింది. ప్రస్తుత సింగరేణి సంస్థ సిఅండ్ఎండి పదవీ కాలం ఈ డిసెంబర్ 31వ తేదీ వరకు ఆయన పదవీ కాలం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వ హయాంలో ఉన్నత పదవీ బాధ్యతలు నిర్వహించిన వారి నుంచి ఏదైనా అవకతవకలు జరిగినా మరేదైనా వివాదాలు ఉన్నాయని అనిపించిన ప్రభుత్వం ఆయా చైర్మన్ హోదాలో ఉన్న వారు పదవీకి రాజీనామా చేసిన సంబంధిత కాలంలో జరిగిన అంశాలపై పూర్తి స్థాయిలు వివరాలు ఇవ్వాలని సంబంధిత అధికారులు రాజీనామాలను కూడా ఆమోదించకుండా వివరాల కోసం అధికారులను ప్రశ్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థలో పేరుకుపోయిన 29వేల కోట్ల రూపాయలపై సంబంధిత అధికారులను వివరణ కోరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ బకాయిల అంశంపై సింగరేణిలో కార్మికులు, అధికారులు సైతం అత్యంత ఆసక్తిగా ఎదరు చూస్తున్నారు.

**బకాయిలకు కెసిఆర్ ప్రభుత్వం,**

**సింగరేణి చైర్మన్ బాధ్యత వహించాలి**

సింగరేణి సంస్థకు భారీ మొత్తంలో 29వేల కోట్ల రూపాయలు బొగ్గు, విద్యుత్ బకాయిలు ఉండటానికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ బాధ్యత వహించి, కార్మికులకు వివరలు ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో కొనసాగుతున్న జెన్‌కో, ట్రాన్స్‌కో లాంటి సంస్థలు బకాయిలు ఎందుకు పడ్డాయి వాటి వివరాలు తెలియజేప్పే నైతిక బాధ్యతలు సంబంధిత అధికారులు చెప్పాలి. సింగరేణి సంస్థకు చెందిన డబ్బులు ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి వాడుకోలేదని, కెసిఆర్ ఎందుకు ఆపారా.. వాడుకున్నారా... అనే విషయం స్పష్టం చేయాలన్నారు.

## 10 వికెట్ల తేడాతో భారత్ ఘనవిజయం



**న్యూఢిల్లీ, డిసెంబరు 12 :** ఆసియాకప్‌లో అండర్19 భారత యువ జట్టు ఘనవిజయం సాధించింది. నేపాల్‌తోజరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్‌షో చేసింది. పది వికెట్ల తేడాతో నేపాల్‌ను చిత్తుచేసింది. బౌలర్ రాజ్ లిబాని ఏడు వికెట్లతో సంచలన ప్రదర్శనచేసాడు. తొలుత బ్యాటింగ్‌చేసిననేపాల్ భారత బౌలర్ల దాటికి 22.1 ఓవర్లలో 52 పరుగులకే కుప్పకూలింది. మన బౌలర్లు చేలరేగడంతో నేపాల్ జట్టులో ఒక్కరు కూడా రెండంకెల స్కోరును సాధించలేకపోయారు. అత్యధిక స్కోరు ఏడు మాత్రమే. ఇద్దరూ డకౌట్ అయ్యారు. ఇన్నింగ్స్ ఐదో ఓవర్‌లో రాజ్ లిబీఆని ప్రతనయర్థి వికెట్ల వేటను మొదలుపెట్టాడు. ఆతడికి ధాటికి నేపాల్ బానయటర్లువరుసగా పెవిలియన్ బాటపట్టారు. టీమిండియా బౌలర్లలో రాజ్‌లింబాని ఏడు వికెట్లు తీయగా ఆరాధ్య శుక్లా రెండు, ఆర్షిన్ కులకర్ణి ఒక్క వికెట్ తీసారు. అనంతరం స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 7.1 ఓవర్లలోనే ఛేదించింది. ఆర్షిన్‌కులకర్ణి 30 బంతుల్లో 43పరుగతులుచేసాడుజ. మరో ఓపెనర్ ఆదర్శ్ సింగ్ 13 బంతుల్లో 13 పరుగులు తీసాడు. కాగా ఆసియాకప్‌లో మూడు మానయచ్‌లు ఆడిన భారత్ రెండు విజయాలు సాధించి పాయింట్స్ టేబుల్‌లో టాప్‌లో నిలిచింది. ఆఫ్ఘనిస్థాన్, నేపాల్‌పై గెలిచిన టీమిండియా పాకిస్థాన్ మ్యాచ్‌లో తడబడింది. పాక్‌తోజరిగిన మ్యాచ్‌లో తొలుత బానయటింగ్‌చేసిన భారతయువజట్టు తొమ్మిది వికెట్లు కోల్పోయి 259 పరుగులుచేసింది. అనంతరం పాకిస్తాన్ 47 ఓవర్లలోనే రెండు వికెట్లుకోల్పోయి విజేతగా నిలిచింది.

## అండర్-19 ప్రపంచకప్ కోసం భారత్ జట్టు ఎంపిక

**న్యూఢిల్లీ, డిసెంబరు 12 :** దక్షిణాఫ్రికా వేదికగా వచ్చే ఏడాది జరిగే అండర్19 ప్రపంచకప్‌కోసం భారత యువజట్టును ప్రకటించారు. ప్రపంచకప్‌తోపాటు అంతకుముందు దక్షిణాఫ్రికాలోనే జరిగే ట్రైసిరీస్‌కు కూడా సెలక్టర్లు ఉమ్మడిజట్టునుప్రకటించారు. జట్టు కెప్టెన్‌గా ఉదయ్ సహారన్; వైస్‌కెప్టెన్‌గా సౌమీ కుమార్‌పాండేను ఎంపికచేసారు. రెగ్యులర్‌జట్టుతోపాటు ట్రావెలింగ్ స్టాండ్‌బైలు, బ్యాకప్ ప్లేయర్లను కూడా సెలక్టర్లు ఎంపికచేసారు. మొత్తంగా 22 మంది సభ్యుల జంబో బృందాన్ని భారత సెలక్టర్లు ప్రకటించారు. వచ్చే ఏడాది జనవరి 19 నుంచి ఫిబ్రవరి 11 మధ్య జరిగే ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్‌జనవరి 20న తమ తొలిమ్యాచ్ ఆడుతుంది. బ్లోంఫాంటీన్ వేదికగాజరిగే ఈమ్యాచ్‌లోయంగ్ ఇండియా బంగ్లాదేశ్‌తో తలపడుతుంది. ఆతర్వాత భారత్ జనవరి 25,28 తేదీల్లో ఐర్లాండ్, యుఎస్ఎలతో తమ తొలిరౌండ్ మానయచ్‌లు ఆడుతుంది. మెగా టోర్నీకి ముందు యంగ్ ఇండియా ఇంగ్లండ్ దక్షిణాఫ్రికాలతోకలిసి ట్రైసిరీస్ ఆడుతుంది. ఈ టోర్నీ డిసెంబరు 29న మొదలై వచ్చే ఏడాదిజనవరి పదివరకూ కొనసాగుతుంది. ఇందుకోసం ఉదయ్‌సహారన్, సౌమీకుమార్‌పాండే, అరవెల్లి అవినాశ్‌రావు, ఇన్నేశ్ మహాజన్, అర్షిన్‌కులకర్ణి, ఆదర్శ్‌సింగ్, రుద్రమయూర్ పటేల్, సచిన్‌ధాస్, ప్రియాన్షుమోలియా, ముషీర్‌ఖాన్, మురుగన్ అభిషేక్, ధనుశ్‌గౌడ, ఆరాధ్యశుక్లా, రాజ్ లింబాని, నమన్‌తివారిలున్నారు. ట్రావెలింగ్ స్టాండ్ బై ప్లేయర్లుగా ప్రేమ్‌దేవ్‌కర్; అన్ష్‌గోసాయ్, మహనమద్ అమాన్‌లున్నారు. ఇక బ్యాకప్ ప్లేయర్లుగా దిగ్విజయ్‌పాటిల్,జయంత్ గోయత్, పి.విఘ్నేశ్, కిరణ్ చోర్మలేలున్నారు.

## ఐపిఎల్ వేలంలో స్టార్ హీరోలకే ఛాన్స్!



**న్యూఢిల్లీ, డిసెంబరు 12 :** ఐపిఎల్ సీజన్‌ప్రారంభానికి మూడునెలల ముందునుంచే సందడి కనిపిస్తోంది. ఐపిఎల్ వేలం వార్తలతో ఏ జట్టు ఏప్లేయర్‌ను కొనుగోలు చేస్తుందన్న ఆసక్తి పెరిగింది. దుబాయిలో జరిగే ఈ వేలంలో మొత్తం 333 మంది ఆటగాళ్లున్నారు. 214 మంది ఇండియన్స్ అయితే 119 మంది ఫారిన్ క్రికెటర్లున్నారు. ఖాళీలు మాత్రం 77 వరకే ఉన్నాయి. రెండు కోట్ల కనీసధరతో వేలంలో ఉన్న ఆటగాళ్లు 23 మంది ఉన్నారు. వీరిలో భారత ప్లేయర్లు హర్షల్ పటేల్, శార్దూల్‌ఠాకూర్, ఉమేష్‌యాదవ్ ఇతర అందరూ విదేశీ ప్లేయర్లే. హానయరీబ్రూక్, ట్రావిస్ హెడ్, రోసోవ్‌స్టీవ్, సినమత్ కొయెట్జీ, కమిన్స్, క్రిస్‌వోక్స్, జోష్ ఇంగ్లిష్, ఫెర్గుసన్, హేజిల్‌వుడ్, మ ఇచెల్‌స్టార్క్, ముజీబుర్ రెహ్మాన్, ఆదిల్ రషీద్, డసెన్, జేమ్స్ విన్స్, ఆబాట్, ఓవర్టన్, డేవిడ్ లిలీ, డకెట్, ముస్తాఫిజుర్‌లు తమ కనీసధర రెండుకోట్లుగా ఆశిస్తున్నారు. కనీసం 1.5 కోట్లతో 13 మంది ప్లేయర్లు ఐపిఎల్ వేలంలో ఉన్నారు. ఇక కివీస్ ప్లేయర్ రచిన్‌రవీంద్ర బేసిక్‌ధర 50 లక్షలతో వేలంలోకివచ్చాడు. ప్రతిజట్టులో అతనయధికంగా 25మంది మాత్రమే ఉండాలి. వారిలో ఎనిమిది మంది మాత్రమే విదేశీ క్రికెటర్లు ఉండాలి. ఈప్రకారం అధికంగా కోల్‌కత్తా నైట్‌రైడర్స్ జట్టులో 12 ఖాళీలున్నాయి. తర్వాత ఢిల్లీకేపిటల్స్‌లో తొమినమది, గుజరాత్ టైటాన్స్, ముంబయి ఇండియన్స్, పంజాబ్‌కింగ్స్, రాజస్థాన్ రాయల్స్‌లో 8 ఖాళీలు చొప్పున ఉన్నాయి. సీఎస్కే, ఎల్ఎస్జీ, ఆరీనసబీ, సన్‌రైజర్స్ జట్లలో ఆరుఖాళీలు చొప్పున ఉన్నాయి. అలాగే ఫ్రాంచైజీలవారీగాసీఎస్కేవద్ద 31.4కోట్లు, ఢిల్లీ కేపిటల్స్ 28.95 కోట్లు, గుజరాత్ టైటాన్స్ 38.15 కోట్లు, కెకెఆర్ 32.7 కోట్లు, ఎల్ఎస్జీ వద్ద 13.5 కోట్లు, ముంబయి ఇండియన్స్ 17.75 కోట్లు, పంజాబ్‌కింగ్స్ 29.1 కోట్లు, ఆర్సీబీ 23.25 కోట్లు, రాజస్థాన్ రాయల్స్ వద్ద 14.5 కోట్లు, సన్‌రైజర్స్‌వద్ద 34 కోట్లు పర్సువ్యాల్యూ ఉంది.

## దుబాయ్ కేపిటల్స్ కెప్టెన్‌గా డేవిడ్ వార్నర్



**దుబాయి, డిసెంబరు 12 :** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగాజరిగే ఇంటర్నేషనల్ లీగ్ టి20 టోర్నీ రెండో ఎడిషన్ వచ్చే ఏడాదిజనవరి 19నుంచి ఫిబ్రవరి 17 తేదీలమధ్య జరుగుతుంది. ఈ లీగ్‌కోసం దుబాయ్ కేపిటల్స్ తమ కొత్త కెప్టెన్‌గా ఆసీస్ వెటరన్ డేవిడ్ వార్నర్‌ఖు నియమించింది. దుబాయ్‌కేపిటల్స్ ఐపిఎల్ ఫ్రాంచైజీ ఢిల్లీకేపిటల్స్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో కొనసాగుతుంది. రిషబ్ పంత్ స్థానంలో వార్నర్ గత ఐపిఎల్‌లో ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. వార్నర్‌తో అనుబంధాన్ని కొనసాగించడంలో భాగంగా ఆతనికి దుబాయ్‌కేపిటల్స్ సారథ్య బాధ్యతలు అప్పగించినట్లుతెలుస్తోంది. అయితే వార్నర్ ఇంటర్నేషనల్ లీగ్ మొత్తానికి అందుబాటులో ఉంటాడా లేదా అన్నది ప్రశ్నార్థకంగా ఉంది. ఈ లీగ్ మొదలయ్యే సమయానికి వార్నర్ బిగ్‌బాష్ లీగ్‌లో ఆడాలి. వార్నర్ స్వదేశీ లీగ్‌కు మధ్యలోనే మానేసి దుబాయ్ కేపిటల్స్‌కు ఆడే ఛాన్స్ ఎక్కువ అనితెలుస్తోంది. ఈరెండు లీగ్‌మ్యాచ్‌ల్లో వార్నర్ దేనికి మొగ్గుచూపుతాడో చూడాలి. ఇంటర్నేషనల్ లీగ్ టి20 టోర్నీ ప్రారంభ ఎడిషన్‌లో దుబాయ్‌కేపిటల్స్ కెప్టెన్‌గా రోవ్‌మన్ పావెల్ వనయవహరించాడు. పావెల్‌సారథ్యంలోకేపిటల్స్ గత ఎడిషన్ సెమీస్‌వరకూ చేరింది. ఐఎల్‌టి 20-2023 ఎడిషన్ ఛాంపియన్‌గా గల్ఫ్‌జెయింట్స్ నిలిచింది. ఫైనల్‌లో జెయింట్స్ డిసర్ట్ వైపర్స్‌ను ఓడించి టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. దుబాయ్ కేపిటల్స్ జట్టులో ప్రస్తుతం రోవ్‌మన్ పావెల్ జోరూట్, సికందర్‌రజా, మార్క్‌వుడ్, స్టీవ్‌స్మిత్‌లాంటి స్టార్‌క్రికెటర్లు ఉన్నారు.

## మహాలక్ష్మి పేరుతో ఫేక్ ఐడీ కార్డులు

**మీ సేవా కేంద్రాలు అడ్డాగా ఒక్కో కార్డుకు రూ.100 వసూలు**

**కార్డు ఉంటేనే ఉచిత ప్రయాణమంటూ నమ్మిస్తున్న మోసగాళ్లు**

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకాన్ని కొందరు తమ స్వార్థానికి ఉపయోగించుకుంటున్నారు. మహాలక్ష్మి పథకానికి చెందిన కార్డులంటూ మీ సేవ కేంద్రాల ద్వారా జారీ చేసినవని పేర్కొంటూ అమాయక మహిళలను బురిడీ కొట్టిస్తున్నారు. ఒక్కో కార్డుకు రూ.100 నుంచి 200 వరకూ వసూలు చేస్తున్నారు. ఈ కార్డు ఉంటేనే బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతి ఇస్తారంటూ నమ్మబలికి అందినకాడికి దోచుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికలలో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి శనివారం అసెంబ్లీ ఆవరణలో ప్రారంభించారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణానికి వీలు కల్పించే ఈ పథకంలో భాగంగా మహిళలకు స్థానికతను తెలిపే విధంగా కేవలం ఆధార్ కార్డు ఉంటే సరిపోతుందని ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. కానీ, ప్రభుత్వం ఇప్పటి వరకు దీనికి సంబంధించి ఎలాంటి ఐడీ కార్డులు జారీ చేయలేదు.

## జీవన్‌రెడ్డికి రూ.45 కోట్ల చెల్లింపుపై రాష్ట్ర ఆర్థిక సంస్థ నోటీసులు

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ఆర్మూర్‌లోని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి 45 కోట్ల రూపాయలు చెల్లించాలని రాష్ట్ర ఆర్థిక సంస్థ నోటీసులు జారీ చేసింది. 45 కోట్ల రూపాయలు, వడ్డీతో సహా ప్రారంభంలో తీసుకున్న 20 కోట్ల రూపాయలు కలిపి ఈ మొత్తాన్ని చెల్లించాలని మామిడిపల్లిలోని ఆయన నివాసానికి నోటీసులు అందచేసింది. ఈ బకాయిలకు సంబంధించి జీవన్‌రెడ్డితో పాటు, హామీ దారులుగా వ్యవహరించిన మరో నలుగురుకి నోటీసులు ఇచ్చింది. నిర్ణీత వ్యవధిలో రుణం చెల్లించకపోయినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆర్థిక సంస్థ అధికారులు హెచచరించారు. కాగా 2017లో జీవన్‌రెడ్డి, అతని భార్య పేరుతో 20 కోట్ల రూపాయలు అప్పు తీసుకున్నారు. ఆర్మూర్‌లోని బస్ డిపోకు ఆనుకుని ఉన్న ఆర్టీసీ భూమిని 2017లో ప్రైవేటు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పేరుతో కొనుగోలు చేశారు.

## ఎన్‌హెచ్‌ఎఐ చైర్మన్‌తో మంత్రి కోమటిరెడ్డి భేటీ

**రూ.1000 కోట్లతో నల్గొండ పట్టణానికి బైపాస్ రోడ్డు ప్రతిపాదన**

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్‌హెచ్‌ఏఐ చైర్మన్ సంతోష్‌కుమార్ యాదవ్‌తో భేటి అయ్యారు. ఈ సందర్భంగా రూ.1000కోట్లతో నల్గొండ పట్టణానికి బైపాస్ రోడ్డుతో పాటు తెలంగాణలో పలు హై ప్రాజెక్టుల మంజూరు కోసం వినతి పత్రం అందించారు. మంగళవారం నిర్వహించిన భేటిలో పలు అంశాలపై చర్చించారు. ఇప్పటికే మంజూరైన నాగపూర్-విజయవాడ హైవేకు సంబంధించి తెలంగాణలో 352 కిలోమీటర్ల రాష్ట్ర అటవీశాఖ అనుమతులు సత్వరమే ఇప్పించాలని, 1000కిలోమీటర్లతో 25కిలోమీటర్ల నల్గొండ బైపాస్ రోడ్డుకు డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు. ఇప్పటికే ప్రతిపాదనలో ఉన్న ఖమ్మం, మహబూబ్‌నగర్ పట్టణాలకు బైపాస్ రోడ్డు నిర్మాణాలను ప్రారంభించడం, ఆర్మూర్ నుంచి మంచిర్యాల హైవే ప్రాజెక్టు కోసం రూ.4000కోట్లు వచ్చే ఆర్థిక సంవత్సరంతో కేటాయింపులుపై చర్చించారు. హైదరాబాద్-విజయవాడ హైవేలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ నిర్మాణం కోసం టెండర్లు పిలవడం జరిగిందన్నారు. 2024 జనవరి 2వ తేది లోపల క్లియర్ చేయడం జరుగుతుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న హైదరాబాద్-విజయవాడ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే ప్రతిపాదనకు లైన్ క్లియర్ ఇచ్చినట్లు మంత్రి తెలిపారు.

## పురుగుమందుల సరఫరాలో కంపెనీల దందాను అరికట్టాలి

**మార్కెట్ యార్డులను ఆధునిక హంగులతో తీర్చిదిద్దాలి**

**వ్యవసాయ, మార్కెటింగ్‌లపై మంత్రి నాగేశ్వరావు సమీక్ష**

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** సాగులో సంస్కరణలు చేపట్టే దిశగా ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ఉన్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. రైతులకు దన్నుగా ఉండేలా వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సచివాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో అన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వ్యవసాయంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టిసారిస్తున్నారన్నారు. ఆరుగాలం కష్టపడి పండిన పంటను అమ్ముకునేందుకు మార్కెట్ యార్డులు రైతులకు దన్నుగా నిలబడాలని స్పష్టం చేశారు.

మార్కెటింగ్ సమస్యలు తలెత్తకుండ చూడాలన్నారు. రాష్ట్రంలోని మార్కెట్ యార్డులను ఆధునిక హంగులతో తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఉద్యాన శాఖకు సంబంధించి రాష్ట్రంలోని భూముల వివరాలను సమర్పించాలన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం ఇరిగేషన్, పంచాయితీరాజ్, రోడ్లు రహదారుల శాఖల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని మార్కెయార్డుల పనితీరుపై సమగ్ర వివరాలు సమర్పించాలన్నారు. సంబంధిత శాఖల్లో మంజూరైన పనులు, మొదలు కాని పనుల సమగ్ర వివరాలు అందించాలని చెప్పారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేలా బాధ్యతతో పనిచేసేలా చూడాలన్నారు. విత్తనాల, పురుగు మందుల సరఫరాలో ప్రైవేటు కంపెనీల దందాను అరికట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఎరువుల కొరత లేకుండా చూడాలని చెప్పారు.ఈ సమావేశంలో డిప్యూటీ సెక్రటరీ సత్యశారద, ఎండి లక్ష్మీబాయి, సుదాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**త్వరలో విధివిధానాల రూపకల్పన.. 3 లేదా 4 నమూనాలకు ప్లాన్**

**గృహ నిర్మాణ శాఖపై పొంగులేటి సమీక్ష**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 12:** రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.

ఇందిరమ్మ ఇండ్లను అందించే విషయంలో సంబంధించి విధివిధానాలు రూపొందిస్తామని, ఈ ఇండ్ల నిర్మాణానికి మూడు లేదా నాలుగు నమూనాలతో ప్లాన్లు సిద్ధం చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన సచివాలయంలో గృహ నిర్మాణ సెక్రటరీ శ్రీనివాస్‌రాజు, ఎండీ విజయేంద్ర బోయి, హౌజింగ్ బోర్డు, కార్పొరేషన్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. గృహ నిర్మాణ సంస్థను పునరుద్ధరణ చేస్తూ ఇందిరమ్మ ఇండ్లు నిర్మంచడానికి ఇంకను అవసరమైన సిబ్బందిని ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై కూడా తీసుకునే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

ఈ బృహత్ కార్యక్రమానికి అవసరమైన నిధుల సమీకరణ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, అందుకు తగిన ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. టెండర్లు ఖరారు చేసి నిర్మాణం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేయాలని, అవసరమైన నిధుల వివరాలను సమర్పించాలని సూచించారు. రాజీవ్ స్వగృహ ద్వారా అభివృద్ధి చేయబడిన ఆస్తుల గురించి మంత్రి ఆరా తీశారు. సెమీ ఫినిష్డ్ టౌన్‌షిప్‌లను సరైన ధరలకే విక్రయించేందుకు తగిన నిర్ణయం తీసుకోనున్నారు. ఈ అమ్మకం ద్వారా వచ్చిన నిధులను మొత్తం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం కేటాయించాలని సూచించారు. గృహ నిర్మాణ మండలి ఆస్తుల సమగ్ర వివరాలు సిద్ధం చేయాలని కోరారు.

## నేటి నుండి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు

**నేడు మత్స్యావతారంలో దర్శనమివ్వనున్న భద్రాద్రి రాముడు**

**రామభక్తులను కనువిందు చేయనున్న అధ్యయనోత్సవాలు**



**భద్రాచలం, ప్రభాతవార్త :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నేటి నుండి జనవరి 02,2024 వరకు జరగనున్నాయి. ఇట్టి మహోత్సవాల సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి వారు దశవతారాలలో భాగంగా ప్రతి రోజు ఒక అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ తరుణంలో నేడు మత్స్యవతారంలో దర్శనమిచ్చి భక్తులను ఆశీర్వదించనున్నారు. నేటి నుండి జనవరి 02,2024వ తారీఖు వరకు భద్రాద్రి దేవస్థానంలో శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు, విలాసోత్సవాలు, పగల్‌పత్తురాపోత్సవాలు, విశ్వరూపసేవ తదితర కార్యక్రమాలు జరగనున్నాయి. శ్రీస్వామి వారు నేడు మత్స్యావతారం, 14న కూర్మావతారం, 15న వరహావతారం, 16న నరసింహావతారం , 17న వామనావతారం, 18న పరుశురామవతారం, 19న శ్రీరామవతారం (నిజరూపఅవతారం), 20న బలరామవతారం, 21 శ్రీకృష్ణావతారాలలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. చివరి అవతారమైన కల్కి అవతారంలో ఈ నెల 30వ తేదీన దర్శనమివ్వనున్నారు.

## ఫిబ్రవరి 15 నుంచి సిబిఎస్ఇ 10వ, 12వ తరగతి పరీక్షలు

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ దేశ వ్యాప్తంగా ఉన్న సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐఈఎస్ఈ విద్యార్థులకు సంబంధించిన 10వ, 12 తరగతి పరీక్షల షెడ్యూల్‌ను సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) బోర్డు ప్రకటించింది.

ఫిబ్రవరి 15 నుంచి పరీక్షలను ప్రారంభించనున్నారు. 10వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి మార్చి 13వరకు.. అలాగే 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 2 వరకు కొనసాగనున్నాయి.

పరీక్షలు ఉదయం 10.30 గంటలకు ప్రారంభం అవుతాయని పేర్కొంది. రెండు సబ్జెక్టుల మధ్య తగినంత సమయం ఇవ్వడంతోపాటు.. జనవరిలో జరగనున్న జేఈఈ మొదటి విడత పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఈ తేదిలను ప్రకటించినట్టు సీబీఎస్ఈ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ డాక్టర్ సన్యం భరద్వాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మూసీ నది వెంట బ్రిడ్జిలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు

**మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌పై సిఎం రేవంత్ సమీక్ష**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 12:** హైదరాబాద్ మహానగరంలో మూసినది ప్రారంభమయ్యే ప్రాంతం నుంచి చివరి మూసినది పరివాహక ప్రాంతాన్ని మొత్తం ఉపాధి, ఆర్థికాభివృద్ధి ప్రాంతంగా రూపొందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారంనాడు అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మొత్తం మూసీ పరివాహక ప్రాంతాన్ని పర్యాటకులను ఆకర్శించే విధంగా స్వీయ ఆర్థిక చోదక ప్రాంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఇందుకుగాను మూసీ నది వెంట బ్రిడ్జిలు, కమర్షియల్, షాపింగ్ కాంప్లెక్స్‌లు, అమ్యూజ్‌మెంట్ పార్కులు, హాకర్ జోన్లు, పాత్‌వేలను ప్రభుత్వ, ప్రైవేటు పార్ట్నర్‌షిప్ విధానంలో నిర్మించే విధంగా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

మూసి నది కాలుష్యాన్ని తగ్గించి, మురుగు నీరు ప్రవహించకుండా అవసరమైన ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశానికి డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఐటి పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, ఎంఐఎం శాసనసభా పక్ష నేతల అక్బరుద్దీన్ ఓవైసితో పాటు పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

**ఇంటర్, పదోతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి: సిఎం**

త్వరలో జరగనున్న ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను అత్యంత పకడ్బందీగా , ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా నిర్వహించాలని అధికారులను ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడులు ఎదురుకాకుండా సాఫీగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్షల నిర్వహణపై మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సచివాలయంలో విద్యాశాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు.


**భారత్ డైనమిక్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ సంస్థ)
రక్షణ మంత్రిత్వ శాఖ)
గచ్చిబౌలి, హైదరాబాద్-500032

రిఫ : BDL/CC/OT/GT/005/2023-24 తేది: 13.12.2023

ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన

పోటీగా బిడ్డింగ్‌ను ఆహ్వానిస్తూ

| క్ర.సం. | టెండర్ ID | వివరణ | అంచనా రూ.లలో. |
|---|---|---|---|
| 1. | 65590 | EPC పద్ధతి ద్వారా నాలుగు యూజర్ స్థానాలలో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయుట | 647.39 కోట్లు |

తదుపరి వివరాల కొరకు https://bdltenders.abcprocure.com, వెబ్‌సైట్ దయచేసి దర్శించండి, డ్యాష్ బోర్డ్‌పై ఆఫ్ లైన్ టెండర్లు ఎంపిక చేసుకోండి, బిడ్స్‌ను ఆఫ్‌లైన్‌లో మాత్రమే దాఖలు చేయాలి. "ఏ సవరణ అయినా మా ఇ-పోర్టల్ ద్వారా మాత్రమే జారీ చేయబడుతుంది మరియు వార్తా పత్రికలలో కాదు."

* బిడ్డర్లు BDL వెబ్‌సైట్ http://172.25.1.64/bdldesign/login.php లో ఆన్‌లైన్ విక్రేత రిజిస్ట్రేషన్ కొరకు వ్యాపారాభివృద్ధికి దరఖాస్తు చేసుకోవలసినదిగా అర్థించడమైనది.

అడిషనల్ జనరల్ మేనేజర్ (Corp Comml)

# విరుష్క జోడీ వివాహ వార్షికోత్సవం

టీమిండియా స్టార్ విరాట్‌కోహ్లీ,బాలీవుడ్‌స్టార్ భామ అనుష్కశర్మ వివాహం జరిగి ఆరేళ్లు పూర్తవుతోంది. ఈ తరుణంలో తాజాగా ఈజంట తమ వివాహవార్షికోత్సవాన్ని స్నేహితులు ,బంధుమిత్రులసమక్షంలో జరుపుకున్నారు. దీనికిసంబంధించిన ఫొటోలు, వీడియోలు వైరల్





అవుతున్నాయి. డిసెంబర్ 11న ఈజంట వివాహ వార్షికోత్సవం నేపథ్యంలో వీరికి సోషల్ మీడియా లో శుభాకాంక్షలు తెలియ జేస్తూ పోస్టింగ్‌లు పెడతున్నారు. ఇదిలా ఉంటే బాలీవుడ్ ప్రముఖులతోపాటు, ప్రముఖ క్రీడాకారులు కూడ శుభా కాంక్షలు తెలియజేశారు. ఈజంట వామిక అనే పాపకు జన్మనిచ్చిన సంగతి విదితమే.

# గ్యారెంటీగా భయపడతారు...

ప్రముఖ హీరో శ్రీరామ్ , ఖుషీ రవిజంటగా నటించిన చిత్రం పిండం.. ఈసినిమాతో సాయి కిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి నిర్మించారు.. డిసెంబర్ 15న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో మంగళవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. శ్రీరామ్ మాట్లాడుతూ, పిండం సినిమా ఏంటి అనేది మీకు డిసెంబర్ 15న తెలుస్తుందన్నారు. ఈసినిమాను థియేటర్‌లో చూడటానికి నేను కూడ ఎంతగానో ఎదురుచూస్తున్నానని అన్నారు. ఈచిత్రంమీకు కచ్చితంగా నచ్చుతుందన్నారు. మీరం




దరూ మా సినిమాను చూసి ఆదరిస్తారని నమ్ముతున్నానని అన్నారు. ఖుషి రవి మాట్లా డుతూ, నేను ఎపుడూ మంచినటులు ,మంచి దర్శకులు, మంచి నిర్మాణ సంస్థ ,మంచి సాంకేతిక నిపు ణులతో కలిసి పనిచేయాలని కోరకుంటానని అన్నారు.ఈసినిమాతో ఆకోరిక నెరవేరిందన్నారు. నాపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చిన మేకర్స్‌కు థాంక్స్ అనిఅన్నారు.దర్శకుడు మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో యదార్ధ సంఘటనను తీసుకుని దానిచుట్టూకల్పితకథ అల్లుకుని తీసిన చిత్రమన్నారు. కార్యక్రమంలో నిర్మాత యశ్వంత్ దగ్గుమాటి ,సంగీత దర్శకుడు కృష్ణసౌరభ్, రచయిత కవి సిద్ధార్ధ, డిఒపిసతీష్ మనోహర్ తదితరులు మాట్లాడార.

# అడివి శేష్, శ్రుతిహాసన్ కాంబినేషన్‌లో..

ఈ సీజన్‌లో బిగ్గెస్ట్‌మూవీ అనౌన్స్‌మెంట్‌ఇపుడే రావటంతో క్రిస్మస్ ముందుగానే వచ్చింది.. ఈసూపర్‌స్టార్స్ అడివి శేష్, శ్రుతిహాసన్ మెగా పాన్‌ఇండియా యాక్షన్ డ్రామాలో నటించబోతు న్నారని మేకర్స్ మంగళవారం ప్రకటించారు. అడివిశేష్ 2022లో చేసిన మేజర్ సందీప్ ఉన్ని





కృష్ణన్ బయోపిక్ మేజర్ బ్లాక్‌బస్టర్ విజయంతో మంచి ప్రశంసలు అందుకున్నారు. ఇపుడు చేస్తున్న ఇంకా టైటిల్ రివీల్‌చేయని ఈ ప్రాజెక్టు ఆయనకు రెండో స్ట్రయిట్ హిందీ మూవీ కానుంది. ప్రేక్ష కులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈప్రాజెక్టు వివరాలు, క్యారెక్టర్‌పోస్టర్లు, టైటిల్‌తో సహా సినిమా కు సంబంధించిన కీలకమైన విషయాలను రాబోయే రోజుల్లో అందించటానికి మేకర్స్ ప్లాన్‌చేస్తున్నారు. ఈప్రాజెక్టును అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. యునైటెడ్ స్టేట్స్‌లో పుట్టి పెరిగిన షానెల్‌డియో దర్శకత్వం వహిస్తున్నారు.



# గూగుల్‌లో నెంబర్ 1 భామ

ఈ ఏడాది కూడ గూగుల్‌లో అత్యధికంగా వెతకబడ్డ విషయాలు, నటీనటులు, రాజకీయ నాయకులకు సంబంధించి జాబితాను తాజాగా ప్రకటించారు.. ఇండియన్స్ గూగుల్ ద్వారా కొత్త విషయాలను తెలుసుకునేందుకు ఎంతో ఆసక్తి చూపుతారన్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ హీరో యిన్ కియారా అద్వానా గురించి గూగుల్‌లో ఎక్కువగా సెర్చ్‌చేశారని సమాచారం. బాలీవుడ్‌లో ఎంతో మంది స్టార్‌భామలున్నటికీ ప్రత్యేకించి కియారా ఆద్వానీ గురించే ఎక్కువగా సెర్చ్ చేయటానికి ఇండియన్స్ ఎక్కువగా ఆసక్తిచూపారు.. కియారాకు పెళ్లి అయిన నేపథ్యంలో ఆమె పెళ్లిఫొటోలకోసం ఎక్కువ మంది సెర్చ్‌చేశారు. అందుకే కియారా అద్వానీఈ ఏడాది గూగుల్‌లో ఎక్కువగా సెర్చ్ చేయబడిన హీరోయిన్స్ జాబితాలో నెం1స్థానంలో నిలిచింది .ప్రస్తుతం ఈ భామ రామ్‌చరణ్‌కు జోడీగా 'గేమ్ ఛేంజర్' చిత్రంలో నటిస్తోంది. ఈచిత్రానికి ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది సమ్మర్ కానుకగా విడుదల కానున్న ఈచిత్రాన్ని దిల్‌రాజు భారీవ్యయంతో నిర్మిస్తు న్నారు.

**శ్రీరామ్, ఖుషీ రవి జోడీగా నటించిన తాజా చిత్రం పిండం... ఈచిత్రం డిసెంబర్ 15న విడుదల కానుంది.ఈనేపథ్యంలో హీరో శ్రీరామ్ మీడియాతో మాట్లాడారు.**

**'ఒకరికొకరు' సినిమావచ్చి 20 ఏళ్లు అయినా. ఇప్పటికీ అలాగే ఉన్నారు. ఆరోగ్య రహస్యం ఏంటి?**

ఆహారం విషయంలో శ్రద్ధ తీసుకుంటాను.. ఎక్కువగా ఇంటి భోజనం తింటుంటాను.. బయటకు వెళ్లినా ఎక్కువగాపళ్లు, సాంబారు వంటి ఆహారమే తీసుకుంటాను. అలాగే ఉన్నదాంతో సంతృప్తి చెంది ఆనందంగా ఉంటాను.

**పిండం సినిమా గురించి చెప్పండి?**

హారర్ సినిమాల విషయంలో నాకో భయం ఉంటుంది.. అందేంటంటే పేరుకి హారర్ సినిమా అంటారు.. కానీఅందులో అవసరమైన కామెడీ, రొమాన్స్, సాంగ్స్‌ను ఇరికిస్తుంటారు.. హారర్ జానర్ అంటే హారర్ ఉండాలి..



# అసలు సిసలైన హారర్ మూవీ

థియేటర్‌లో మనం చూసేటపుడు ఉలిక్కిపడేలా ఉండాలి... సాయికిరణ్ పిండం కథ చెప్పగానే నచ్చింది.. కొత్త దర్శకుడు అయినప్పటికీ ఆయనకు ఎంతో క్లారిటీ ఉంది.. సాయికిరణ్ తీసిన స్మోక్ అనే షార్ట్‌ఫిల్మ్ చూసి ఆయన ప్రతిభపై నమ్మకం కలిగింది. నిర్మాత యశ్వంత్ కథను నమ్మి సినిమా చేశారు. ఆ తర్వాత సినిమాను చూపించి బిజినెస్ చేసుకోగలిగారు.

**హారర్ సినిమా కదా..ప్రత్యేకమైన హోంవర్క్ చేశారా?**

ఏ సన్నివేశం చేసే ముందైనా మనం ముందుగా దాన్ని ఊహించుకోవాలి అని నమ్ముతాను.. సంభాషణలను బట్టీకొట్టినటించటం నాకు ఇష్టంఉండదు. సన్నివేశాన్ని అర్థం చేసుకుని అపుడు నటిస్తాను. దానివల్ల నటన సహజంగా ఉండి, సన్నివేశం పండుతుంది. నేను దర్శకుల నటుడిని..ఆ సన్నివేశంలో దర్శకుడు ఏంకోరుకుంటున్నారో అది ఇవ్వటానికి ప్రయత్నిస్తాను.

**గతంలోహారర్ సినిమాలు చేశారు..ఈసినిమా ప్రత్యేకత ఏంటి?**

పిండం వైవిధ్యంగా ఉంటుంది. ఇదికొన్ని కుటుంబాల ప్రయాణం. ఇదికేవలం హారర్ మాత్రమే కాదు..ఇదొక ఎమోషనల్ డ్రామా.. ప్రతి పాత్రకి ప్రాధాన్యత ఉంటుంది.

**తదుపరి చిత్రాలు?**

నేను జీవి ప్రకాష్ కలిసి తమిళ్‌లో బ్లాక్ మెయిల్ అనే మూవీ చేస్తున్నాం. అలాగే సంభవం అనే ఇంకో సినిమా చేస్తున్నాను. ప్రస్తుతం ఆరు ప్రాజెక్టులు చేతిలో ఉన్నాయి.

# నా మాట తీసుకోండి ..రాసుకోండి: నందమూరి కళ్యాణ్‌రామ్

టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ నటించిన తాజా పీరియాడిక్ స్పై థ్రిల్లర్ డెవిల్.. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక,నిర్మాతగా రూపొందించారు. ఈచిత్రం డిసెంబర్ 29న వరల్డ్‌వైడ్‌గా విడుదల చేస్తున్నారు. ఈనేపథ్యంలో మంగళవారంట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం నందమూరి కళ్యాణ్‌రామ్ మాట్లాడుతూ, డిఫనెట్‌గా డెవిల్‌మంచి కథ అన్నారు. విజువల్స్ ఎలా ఉంటాయనేదిట్రైలర్‌లో చూశారని, కథను తయారు చేసుకున్న శ్రీకాంత్ ,అద్భుతమైన విజువల్స్ అందించిన సౌందర్‌రాజన్, అలాగే వెంకట్‌మాస్టర్,రామకృష్ణమాస్టర్ అందరూ చాలాబాగాచేశారనిఅన్నారు. ఈసినిమా కోసం కొత్త ప్రపంచాన్ని తయారు చేసిన గాంధీగారికి



థాంక్స్ అన్నారు. ఖర్చుకు వెనుకాడకుండా అభిషేక్ నామా గారు రూపొందించారన్నారు. ఇలా అందరూ వెనుక ఉండి మమ్మల్ని నడిపించారన్నారు. డిసెంబర్ 29న డెవిల్ అందరి ముందుకు వస్తుందనానరు. బింబిసార 2 వచ్చే ఏడాది ఏప్రిల్‌లేదా మే నుంచిస్టార్ట్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రైటర్ శ్రీకాంత్ విస్సా, సినిమాటోగ్రాఫర్ సౌందర్ రాజన్, సంగీత దర్శకుడు హర్ష వర్ధన్ రామేశ్వర్, ఎడిటర్ తమ్మిరాజు, చిత్ర దర్శక,నిర్మాత అభిషేక్ నామా, మాళవిక మోహనన్, సంయుక్తా మీనన్ తదితరులు మాట్లాడారు.

# పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో చేగువేరా బయోపిక్

9వ తరగతిలో ప్రపంచ విప్లవానికి ఐకాన్‌గా నిలిచిన చేగువేరా గురించి తెలుసుకున్నాను. అప్పటి నుంచి ఆయన బయోపిక్ తీయాలని కల ఉండేదని రచయిత ,దర్శకుడు బిఆర్ సభావత్‌నాయక్ అన్నారు.20 ఏళ్ల కల ఫలించిందని, ఆయన గౌరవం ఏమాత్రం తగ్గకుండా బయోపిక్ 'చే' సినిమా తీశానని తెలిపారు. సినిమా ప్రచార చిత్రాలను చేగువేరా కూతురు డాక్టర్ అలైదా గువేరాస్వయంగా విడుదల చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. డిసెంబర్15న థియేటర్లలో చేగువేరా బయోపిక్ 'చే'ను విడుదల చేస్తున్నామని తెలిపారు. క్యూబా పోరాటయోధుడు చేగువేరా జీవిత చరిత్ర ఆధారం



గా తెరకెక్కిందన్నారు. ఈసందర్భంగా హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకురాలు రాయపాటి అరుణ, సీనియర్ జర్నలిస్టు ప్రభు, భరద్వాజ్, నటుడు ,ఈసి మెంబర్ మాణిక్, వివారెడ్డి,'ప్రత్యర్థి' మూవీ దర్శకుడు శంకర్ తదితరులు మాట్లాడారు. నవ ఉదయం సమర్పణలో నేచర్ ఆర్ట్స్ బ్యానర్‌పై బిఆర్ సభావత్ నాయక్ టైటిల్ పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహించారు. సూర్య, బాబు,దేవేంద్ర సంయుక్తంగా నిర్మించారు.. లావణ్య సమీరా, పూల సిద్ధేశ్వర్, కార్తీక్ నూనె, వినోద్, పసల ఉమామహేశ్వరి నటించారు.. రవి శంకర్ సంగీతం అందించారు. వీరాంజనేయ పిక్చర్స్‌ద్వారా 100కుపైగా థియేటర్లలో ఈచిత్రం విడుదలకానుంది.

# 'హను-మాన్' ట్రైలర్ రిలీజ్ డేట్



హను-మాన్ .. ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్‌హీరో మూవీ..అలాగే ఇది ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ ఫస్ట్ ఇన్స్టాల్‌మెంట్. అన్ని మాధ్యమాల్లో వైరల్‌గా మారిన టీజర్‌తో సినిమాకు నేషనల్ లెవల్ క్రేజ్ వచ్చింది.. మేకర్స్ ఇప్పటివరకు విడుదలచేసిన మూడు పాటలకు మంచి స్పందన వచ్చింది. ఆల్బమ్‌లో డిఫరెంట్‌స్టయిల్ పాటలు ఉన్నాయి. తేజ సజ్జ నటించిన ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీ ట్రైలర్‌కు సంబంధించిన అప్‌డేట్స్‌ను మేకర్స్ అందించారు.. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ కె.నిరంజన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీమతి చైతన్య సమర్పిస్తు న్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గాఅస్రిన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు.. లైన్‌ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. గౌరి హరి, అనుదీప్‌దేవ్, కృష్ణ సౌరభ్ త్రయం సంగీతం అందిం చారు. అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తోంది. వినయ్ రాయ్ విలన్‌గా కన్పించనున్నారు. వరలక్ష్మిశరత్‌కుమార్ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రం జనవరి 12న తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ, కన్నడ, మలయాళ, ఇంగ్లీషు, స్పానిష్,కొరియన్, చైనీస్, జపనీస్ సహా పలు భారతీయ భాషల్లో పాన్‌వరల్డ్ విడుదల కానుంది.

# 'జోరుగా హుషారుగా' ప్రీరిలీజ్ వేడుక

విరాజ్ అశ్విన్‌హీరోగా నటిస్తున్న చిత్రం జోరుగా హుషారుగా.. పూజిత పొన్నాడ హీరోయిన్.. అను ప్రసాద్ దర్శకుడు..శిఖర అండ్ అక్షర ఆర్ట్స్ ఎల్‌ఎల్‌పిపతాకంపై నిరీష్ తిరువీధుల నిర్మిస్తున్నారు.ఈచిత్రం డిసెంబర్ 15న విడుదల కానుంది.ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిఆ దర్శకుడు మల్లిడి వశిష్టమాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, బెక్కం వేణుగోపాల్, సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ , విరాజ్, సాయికుమార్, సోహైల్, తిరువీర్, సుడిగాలి సుధీర్, పూజిత పొన్నాడ, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్, చిత్రదర్శకుడు అను ప్రసాద్, నిర్మాత నిరీష్ తదితరులు మాట్లాడారు.



# ఉన్ని దుస్తులు ఇలా శుభ్రం చేద్దాం !

చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. కాబోర్డ్ నుంచి స్వెట్టర్లు, ఇతర ఉన్ని దుస్తులు బయటికి తీయాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ క్రమంలో ఉన్ని దుస్తులు ఉపయోగించేటప్పుడు వాటికి ఏ మాత్రం మరకలైనా లేదా మాసినట్లు కనిపించినా వెంటనే వాటిని ఉతికేస్తుంటాం... అయితే వాటిని అన్ని దుస్తులతో కలిపి కాకుండా విడిగా శుభ్రపరుచాల్సి ఉంటుంది. అలాగే ఉతికే విధానం కూడా వేరుగా ఉంటుంది. అదెలాగో తెలుసుకుందాం...



**ఎండలో వేయాలి...** మిగిలిన దుస్తులతో పోలిస్తే.. ఉన్ని దుస్తులను తరచూ శుభ్రం చేయాల్సిన అవసరం ఉండదు. కానీ ఎక్కువ రోజులు వాడకుండా పక్కన ఉంచడం వల్ల వాటి నుంచి అదో రకమైన వాసన వస్తుంటుంది. అయితే ఉన్ని దుస్తులను భద్రపరిచే ముందే ఉతుకుతాం కాబట్టి.. వాటిని ఒకసారి ఎండలో వేస్తే సరిపోతుంది. ఇలా చేయడం వల్ల వాటి నుంచి వచ్చే వాసన పోతుంది అలాగే వాటిలో ఏవైనా క్రిములు చేరినా అవి కూడా నశించే అవకాశం ఉంటుంది.

**విడిగా ఉతకాలి...** ఉన్ని దుస్తులను మిగిలిన వాటితో కలిపి ఉతకడం సరికాదు. ఎందుకంటే అవి ముడుచుకుపోయే అవకాశం ఉంటుంది. అందుకే వాటిని విడిగా శుభ్రం చేయాలి. దీనికోసం ఉన్ని దుస్తులను చన్నీళ్లలో పూర్తి మునిగేలా ఉంచాలి. కొంతమంది శుభ్రబడతాయనే ఉద్దేశంతో ఉన్ని దుస్తులను గంటల తరబడి డిటర్జెంట్ పౌడర్‌లో నానబెడుతూ ఉంటారు. కానీ ఇలా చేయడం వల్ల ఉన్ని త్వరగా పాడైపోతుంది. డిటర్జెంట్ పౌడర్ కలపని నీటిలో మాత్రమే వాటిని కొద్దిసేపు నాననివ్వాలి.



**ఎక్కువ రుద్దకూడదు...** ఉన్ని దుస్తులపై ఏవైనా మరకలు ఉన్నట్లైతే కొంతమంది వాటిని బలంగా రుద్దుతుంటారు. దీనివల్ల మరక పోవడం సంగతి పక్కన పెడితే దుస్తులు పాడైపోతాయి. ఇలా జరగకుండా ఉండాలంటే ఉన్ని దుస్తులు పూర్తిగా నానిన తర్వాత ఉప్పు, డిష్‌వాష్ లిక్విడ్, వెనిగర్.. మొదలైనవి. ఉపయోగించి రుద్దితే సరిపోతుంది. ఇలా రుద్దిన తర్వాత ఒకసారి నీటిలో ముంచి తీస్తే సరి.

**ఆ డిటర్జెంట్ వద్దు...** చాలామంది సాధారణ వస్త్రాలను ఉతకడానికి ఉపయోగించే డిటర్జెంట్‌నే ఉన్ని దుస్తులను ఉతకడానికి కూడ ఉపయోగిస్తారు. కానీ వాటిని శుభ్రం చేయడానికి ప్రత్యేకమైన ఉత్పత్తులు మార్కెట్లో లభిస్తున్నాయి. అవి ఉపయోగిస్తే.. ఉన్ని నాణ్యత తగ్గకుండా ఉంటుంది. ఒకవేళ అవి అందుబాటులో లేనట్లయితే బేబీ షాంపూని సైతం ఉపయోగించవచ్చు. చల్లటి నీటిలో కొద్దిగా బేబీ షాంపూ కలిపి వాటితో ఉన్ని దుస్తులు ఉతికితే అవి శుభ్రపడడంతో పాటు. వాటి నాణ్యతకూడా దెబ్బతినకుండా ఉంటుంది. ❑



# పోలి స్వర్గం

**కార్తీకమాసం చివరికి రాగానే గుర్తుకువచ్చే కథ 'పోలిస్వర్గం' ఇంతకీ ఎవరీ పోలి? ఆమె వెనుక ఉన్న కథ ఏంటి? దానిని తల్చు కుంటూ సాగే ఆచారం ఏమిటి? అంటే ఆసక్తికరమైన విషయాలు తెలుస్తాయి. పోలిస్వర్గం అచ్చం తెలుగింటి మహిళల కథ.**

కార్తీకంలో దీపం ప్రాధాన్యతనే కాదు, ఆ ఆచారాన్ని నిష్కల్మషంగా పాటించాల్సిన అవసరాన్నీ తెలియజేస్తుంది. పూర్వ కృష్ణా తీరంలోని ఓ గ్రామంలో ఒక ఉమ్మడి కుటుంబం ఉండేది. ఆ కుటుంబంలో ఐదుగురు కోడళ్లు ఉండేవారంట. వారిలోని చిన్న కోడలే పోలి. ఆమెకు చిన్నతనం నుంచే పూజలు, దేవుడు అంటే ఎనలేని భక్తి, కానీ అదే భక్తి ఆమె అత్తగారికి కంటగింపుగా మారింది. తనలాంటి మహాభక్తురాలు వేరొకరు లేరని, ఆచారాలను పాటించే హక్కు ఆమెకే ఉందన్న అహంభావం. అందుకే కార్తీక మాసం రాగానే చిన్న కోడలిని కాదని మిగతా కోడళ్లను వెంటబెట్టుకుని నదికి వెళ్లి స్నానం చేసి దీపాలను వెలిగించి తిరిగొచ్చేది. ఈలోగా కోడలు ఎక్కడ దీపం పెడుతుందోనన్న అనుమానంతో అవసరమైన సరంజామ ఇంట్లో అందుబాటులో లేకుండా జాగ్రత్తపడి వెళ్లేదు. అయితే, పోలిదీపం పెట్టకుండా అత్తగారు చేసిన ప్రయత్నాలు సాగలేదు. పెరట్లోని పత్తి చెట్టునుంచి కాసింత పత్తిని తీసుకుని దానితో వత్తి చేసి, కవ్వానికి ఉన్న వెన్నను దానికి రాసి దీపాన్ని వెలిగించేంది. ఆ దీపం కూడా ఎవరికంటా పడకుండా దానిపై మేదరబుట్టను బోర్లించేంది. ఇలా కార్తీక మాసమాంతా నిర్విఘ్నంగా దీపాలను వెలిగించింది పోలి. చివరికి మార్గశిర అమావాస్య రోజురానే వచ్చింది. కార్తీకం చివరి రోజు కాబట్టి ఆనాడు కూడా నదీస్నానం చేసి ఘనంగా దీపాలను వదదిలేందుకు అత్తగారు బయల్దేరింది. వెళుతూ వెళుతూ పోలికి ఆ రోజు కూడా దీపాలను వెలిగించే తీరిక లేకుండా పనులన్నీ అప్పగించింది. కానీ, పోలి ఎప్పటిలాగే ఇంటిపనులు చకచకా ముగించి, కార్తీక దీపాన్ని వెలిగించింది. ఎన్ని అవాంతరాలు ఎదురై, ఎంత కష్టమైనా కూడా ధర్మాచరణ చేసిన పోలిని చూసి దేవదూతలు ముచ్చట పడ్డారు. వెంటనే ఆమెను బొందితో స్వర్గానికి తీసుకు వెళ్లేందుకు పుష్ప విమనం దిగి వచ్చింది. అప్పుడే ఇంటికి చేరుకుంటున్న అత్తగారూ, ఆమె మిగతా కోడళ్లూ.. ఆ విమానాన్ని చూసి,



దీపం వెలిగించి నీటిలో వదిలితే.. ఆ మాసమంతా దీపారాధన చేసిన పుణ్యం వస్తుంది. వీలైతే ఈ రోజున బ్రహ్మణులకు దీపాన్ని లేదా స్వయం పాకాన్ని దానం చేస్తారు.



అది తమ కోసమే వచ్చిందని మురిసి పోయారు. కానీ అందులో పోలి ఉండే సరికి నిర్ఘాంత పోయ్యారు. ఎలాగైనా ఆమెతోపాటు తాము కూడా స్వర్గానికి వెళ్లాలనుకునే ఆత్రంలో పోలి కాళ్లు పట్టుకుని వేలాడేప్రయత్నం చేసినా ప్రయోజనం లేకపోయింది. విమానంలోని దేవ దూతలు, పోలికి మాత్రమే స్వర్గానికి చేరుకునేంతటి నిష్కల్మషమైన మనసుందని చెబుతూ వారిని కిందకి దింపారు. ఈ నేపథ్యంలో తెలుగునాట మహిళలంతా పోలిని తల్చుకుంటూ అమావాస్య రోజు ఉదయాన్నే అరటిదొప్పలలో వత్తులను వెలిగించి నీటిలో వదులుతారు. ఇలా వదిలిన అరటిదీపాలను చూస్తూ పోలిని తల్చుకుంటారు. కార్తీక మాసంలో ఏ రోజు దీపాన్ని వెలుగించలేక పోయినా ఈ రోజున 30వత్తులతో దీపం వెలిగించి నీటిలో వదిలితే.. ఆ మాసమంతా దీపారాధన చేసిన పుణ్యం వస్తుంది. వీలైతే ఈ రోజున బ్రహ్మణులకు దీపాన్ని లేదా స్వయం పాకాన్ని దానం చేస్తారు. తెలుగు వారు ఇటు పోలిని, అటు దీపాన్నీ కూడా శ్రీమహాలక్ష్మీ రూపంగా భావిస్తుంటారు. కాబట్టి చాలా మంది ఈ పోలి దీపాలను అమా వాస్య రోజున వెలిగిస్తే పోలి అమావాస్య కాకుండా, మర్నాడు పాడ్యమి రోజున వెలుగించుకుంటారు. అందుకే దీన్ని పోలి పాడ్యమి అంటారు. కార్తీకంలో దీపాలను వెలిగిస్తే బొందితో స్వర్గానికి చేరు కుంటామా లేదా అన్న మాట అటుంచితే, ఆచారాన్ని పాటించాలన్న మనసు ఉన్నప్పుడు, మార్గం దానంతట అదే కనిపిస్తుందని చెప్పడం ఈ కథలోని ఆంత్యం. భగవంతుని కొలవడానికి కావల్సిందే శ్రద్ధే కానీ ఆడంబరం కాదు. అన్నింటికీ మంచి ఆహంకారంతో సాగే పూజలు ఎందుకూ కొరగానివని ఈ కథ హెచ్చరిస్తుంది. అత్తాకోడళ్ల మధ్య సఖ్యత ఉండాలన్న నీతినీ బోధిస్తోంది. అందుకే కార్తీకమాసంలో ప్రతి తెలుగు ఇంట్లో పోలి స్వర్గం కథ వినిపిస్తూనే ఉంటుంది. ❑

## చెలి చిట్కా

లెదర్ బ్యాగు లను అరటి తొక్కలతో రుద్ది పొడివస్త్రంతో తుడిస్తే వాటిమీద చేరుకున్న దుమ్ము తొలగిపోయి కొత్తవాటిలా కనిపిస్తాయి.



# క్యాల్షియం అందించే ద్రాక్ష..

సీజన్‌తో సంబంధం లేకుండా దొరికే పండ్లలో ద్రాక్ష ఒకటి! పండైనా, ఎండినదైనా ఇది మనకు అందించే పోషకాలెన్నో! శారీరకంగానే కాదు.. మానసికంగానూ ఆరోగ్య ప్రయోజనాలు అందించే దీని గురించి తెలుసుకుందాం..

- 30 దాటాక కొందరు మహిళల్లో ఎముక బలం తగ్గుతుంది. ద్రాక్షను తరచూ తీసుకోండి. దీనిలో క్యాల్షియం పొటాషియం, మెగ్నీసియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉండి, ఎముకలను దృఢంగా చేయడంలో సాయపడతాయి. పాలిఫినాల్ రక్తంలోని చెడుకొవ్వులను కరిగించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.
- ద్రాక్షలోని మెలటోనిన్ ప్రశాంతమైన నిద్రను అందిస్తుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. దీనిలోని పోషకాలు అల్జీమర్స్‌నీ దరి చేరనీయవు.
- యాంటీఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్, ఎండవల్ల జరిగే నష్టం నుంచి కాపాడతాయి. విటమిన్ సి చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా తయారయ్యేలా చేయడమే కాదు. రోగనిరోధకతనూ అందిస్తుంది.
- కెలోరీలు తక్కువ, నీటి శాతం ఎక్కువ. అధికమోతాదులో ఉండే ఫైబర్ బరువు తగ్గించటంలో సాయపడుతుంది. లుటిన్ కళ్ల ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంది. ❑




# పిల్లలకూ సవాళ్లుంటాయ్ !

నిత్య జీవితంలో సవాళ్లు పెద్దవాళ్లకే కాదు.. పిల్లలకూ ఉంటాయి. వాటిని తల్లిదండ్రులుగా మనం గుర్తించకపోతే వాళ్లు అనేక శారీరక, మానసిక అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది. అవేంటంటే..

హేళనకు గురవుతున్నారా .. పిల్లల్లో కనిపించే భావోద్వేగాలకు.. కొన్నిసార్లు తోటి విద్యార్థుల ప్రవర్తన కూడా కారణమవొవ్వచ్చు. తమ రంగునో, ఎత్తునో.. మరే ఇతర లోపాన్నో ఎత్తి చూపించి హేళన చేస్తుంటే మీ బిడ్డ ఆత్మన్యూనతకు గురవ్వొచ్చు. ఈ ప్రభావం వారు పెద్దయ్యాక కూడా కనిపించొచ్చు. అందుకే ఇంటికొచ్చాక వారిని గమనించాలి. ముభావంగా ఉన్నా, ఏం చేయాలన్నా భయపడుతున్నా.. దగ్గరకు తీసుకుని మాట్లాడండి. కారణం తెలుసుకోండి. సమస్యలేమైనా ఉంటే నేనున్నాననే భరోసా ఇచ్చి పరిష్కరించండి.

**ఎక్కువసేపు చూస్తున్నారా? ...** కొంత సేపేచూస్తా అంటూ చేతికందించుకున్న ఫోనులూ, ట్యాబ్‌లను ఓ పట్టాన వదిలిపెట్టరు చిన్నారులు. వీడియోలు చూస్తూ, గేమ్‌లు ఆడేస్తూ, సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతూ గడిపేస్తుంటారు. వారినలా వదిలేయకండి. ఎందుకంటే ఈ అలవాటు నలుగురిలో కలిసే చొరవనూ, సమాజిక నైపుణ్యాలనూ అలవరుచుకోవడంలో వెనుకబడేలా చేస్తాయి. నిద్రలేమి సమస్యకు కారణమై చురుకుదనాన్ని తగ్గిస్తాయి. దాంతో అన్నింట్లో వెనుకబడి.. చిన్న విషయానికే చిర్రుబుర్రులాడతారు. మరి ఈ అలవాటుని తప్పించాలంటే.. మీరు కాస్త కఠినంగా వ్యవహరించాల్సి ఉందే. మనసు గ్యాడ్జెట్స్ మీదకు మళ్లకుండా వారు వివిధ రకాల అభిరుచుల్ని అలవరుచుకునేలా ప్రోత్సహించండి.

**పోషకాహార లోపం..** పిల్లలు ఒక్కోసారి చిరాకుగా, నీరసంగా ఉండి, చదువుపై దృష్టి నిలపలేరు. దీనికి పోషకాహారలోపం కారణం కావొచ్చు. సమతులాహారం తీసుకోకపోతే పిల్లలు శారీరకంగా బలహీనపడటమే కాదు కాగ్నిటివ్ నైపుణ్యాలు తగ్గుతాయి. పోషకాహారం అందితే పిల్లల్లో మానసిక సమస్యలూ రావు. జీర్ణ సమస్యలు పొట్టకు సంబంధించిన వ్యాధుల వల్ల కూడా శరీరం పోషకాలను శోషించుకోలేదు. ఇలాంటి సమస్యలుంటే గుర్తించి మంచి ఆహారాన్ని అందించండి.



**చదువుల్లో ఒత్తిడి..** పిల్లలు చదువుల్లో ముందుండాలని కోరుకోని తల్లిదండ్రులు ఉండరు. అంతమాత్రాన పిల్లలపై అదే పనిగా ఒత్తిడి తీసుకురాకూడదు. సరిగా చదువుపై శ్రద్ధ చూపించలేక మరింత వెనుకబడే అవకాశం ఉంది. కాబట్టి వారిలో సహజంగా ఉండే ప్రతిభ ఏంటో తెలుసుకుని ఆ దిశగా ప్రోత్సహించండి.

# థైరాయిడ్‌కు చెక్

చాలామంది మహిళలను వేధిస్తున్న సమస్యల్లో థైరాయిడ్ ఒకటి. ఈ గ్రంథిలో అపసమ్యతలు ఇతర అనారోగ్యాలకూ దారితీస్తున్నాయి. అందుకే నివారణోపాయంగా పూర్ణ భుజంగాసనం వేసి చూడండి.

బోర్లా పడుకుని రెండు కాళ్లూ దగ్గరగా ఉంచాలి. రెండు



చేతులూ ఛాతీ పక్కన ఉంచి అరచేతులను నేలమీద ఆనించాలి. చేతుల మీద బరువు వేస్తూ భుజాలను పైకి లేపాలి. తలను వీలైనంత వెనక్కి వంచాలి. రెండు కాళ్లనూ మడిచి పాదాలు తలను తాకేలా పైకి తీసుకు రావాలి. కాళ్లు వంచ లేకపోతే వచ్చినంత వరకే తీసుకెళ్లండి. మొదట్లో తలకూ, పాదాలకూ మధ్య దూరం ఎక్కువున్నా క్రమంగా తగ్గి అనించగలుగుతారు.

**ప్రయోజనాలు...**
- థైరాయిడ్ సమస్య నుంచి ఉపశమనం కలుగుతుంది. వెన్నెముక బలపడుతుంది. స్పాండిలైటిస్, ఆర్థరైటిస్‌లను తగ్గిస్తుంది.
- . మెడ, ఉదరభాగం, ఉపిరితిత్తులు, భుజాలు, పొత్తికడుపు వద్ద ఒత్తిడి తగిలి ఆ భాగాలు చురుగ్గా పనిచేస్తాయి. కండరాలు ఉత్తేజితమవుతాయి.
- బరువు తగ్గుతుంది. నెలసరి ఇబ్బందులు నుంచి ఉపశమనం పొందవచ్చు. విసుగు, కోపం ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి.
- రక్తసరఫరా సాఫీగా ఉంటుంది. జీర్ణ ప్రక్రియ బాగుంటుంది. గుండె, ఊపిరితిత్తుల పనితీరు మెరుగవుతుంది. నడుము, వెన్ను నొప్పులకు స్వస్తి చెప్పొచ్చు.
- ఉబ్బసానికి చికిత్సలాపని చేస్తుంది. ❑

# మలై లడ్డూ



**కావల సిన పదా ర్థాలు :** పనీరు-500 గ్రాములు, మిల్క్ మెయిడ్- 200 గ్రాములు, ఎల్లో ఫుడ్ కలర్-పది చుక్కలు, యాలకుల పొడి-పావు స్పూను.

**తయారుచేసే విధానం :** ముందుగా పనీరును మిక్సీలో తిప్పి ముద్దలా చేయాలి. పాన్‌లో పనీరు, మిల్క్ మెయిడ్‌ను కలిపి సన్నని సెగ మీద ఉడికిం చాలి. మధ్య మధ్య లో గరిటెతో తిప్పుతూ ఉం డాలి. మిశ్రమం అంతా దగ్గరగా వచ్చాక పొయ్యి కట్టేసి యాలకుల పొడి, రంగునూ చేర్చి కలపాలి. దీన్నంతా ఓ ప్లేట్‌లోకి వేయాలి. చల్లారాక లడ్డూ కడితే సరి.❑

# ముగ్గులకు ఆహ్వానం

ముగ్గుల సీజన్ వచ్చేసింది. న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ సందర్భంగా వార్త 'చెలి' కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది... **సూచనలు**

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.



**మా చిరునామా:**
**ఎడిటర్, వార్త (చెలిడెస్క్),**
**396, డిబిఆర్ మిల్స్‌రోడ్,**
**లోయర్‌ట్యాంక్‌బండ్,**
**హైదరాబాద్- 500080.**
**మెయిల్ : cheli@vaartha.com**

# వీటిని కలిపి కాకర తినకండి..



కాకరకాయలను తినడం వల్ల శరీరానికి బోలెడు లాభాలు కలుగుతాయి. ఇందులో ఉండే పోషకాలు శరీరంలోని అనారోగ్య సమస్యలకు ఉపశమనం కలిగిస్తాయి. ముఖ్యంగా మధుమేహులకు ఇవి దివ్యౌషధంలాంటివి. అయితే చాలామంది కాకరను తినకూడని వాటితో కలిపి తింటున్నారు. ఇలా తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఏయే ఆహార పదార్థాల్లో కాకరను కలిపి తీసుకోకూడదో తెలుసుకుందాం.

**పాలు....** కాకరకాయతో తయారు చేసిన ఆహార పదార్థాలు తిన్న వెంటనే పాలు తాగకూడదని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. ఇలా రెండింటిని కలిపి తీసుకోవడం వల్ల చాలా రకాల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలున్నాయి.

**పెరుగుతో....** కాకరకాయలను తిన్న తర్వాత పెరుగన్నం తినడం శరీరానికి హానకరమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మజ్జిగలో లాక్టిక్ యాసిడ్, కాకరలో ఉండే పోషకాలు కలవడం వల్ల చర్మ సమస్యల వచ్చే అవకాశాలు ఉన్నాయి.



**మామిడితో,...** వేసవి కాలంలో అందరూ మామిడిని ఎంతో ఇష్టపడి తింటూ ఉంటారు. అయితే కాకరతో తయారు చేసిన ఆహారాల్లో మామిడిని వినియోగించి తీసుకోవ ం తీవ్ర ఉదర సమస్యలకు దారి తీయవచ్చని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. దీనివల్లవాంతులు, మట, వికార, ఎసిడిటీ వంటి సమస్యలు వస్తాయి. కొందరిలో జీర్ణ సంబంధ సమస్యలు కూడా వచ్చే అవకాశాలున్నాయి.

**ముల్లంగితో...** కాకరకాయ, ముల్లంగిని కలిపి తీసుకోవడం వల్ల కూడా తీవ అనారోగ్య సమస్యల రావచ్చని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. దీని కారణంగా కొంతమందిలో ఎసిడిటీ, కఫం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి వీటిని కలిపి తీసుకోవడం మానుకోవాల్సి ఉంటుంది. ❑






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-195/6, Kanteshwar, Nizamabad-503001, RNI No. 64862/96, Editor : *Damerla Sai Baba, *responsible for selection of news under the PRB Act.